LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి

www.localguidenews.com

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,278 | పేజీలు -12 | సోమవారం - 02 - నవంబర్ - 2026 | వెల రూ.2/-

దూసుకొస్తున్న 'మురసు' - వచ్చే మూడ్రోజులు ఏపీలో భారీ నుంచి అతి భారీ వర్షాలు



బంగాళాఖాతంలో మురసు తుపాను వేగంగా కదులుతోంది.

ఈ ప్రభావంతో రాష్ట్రంలో వచ్చే మూడ్రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

ఏపీపై 'మురసు' తుపాను ముప్పు

ఢిల్లి :బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం 'మురసు' తుపానుగా బలపడింది. ఇది చురుగ్గా కదులుతోంది. గడచిన 6 గంటల్లో గంటకు 23 కిలోమీటర్ల వేగంతో పయనిస్తోంది. చెన్నైకి 560 కిలోమీటర్లు, విశాఖకు 660 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 640 కిలోమీటర్లు, నెల్లూరుకు 630 కిలోమీటర్లు, ఒంగోలుకు 680 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది. రేపు (సోమవారం) ఉదయానికి బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉంది. రేపు అర్ధరాత్రి దాటాక నెల్లూరు-నరసాపురం మధ్య తీరం దాటే అవకాశం ఉంది.

సూర్యాపేటలో 150 కిలోల గంజాయి పట్టివేత..



సూర్యాపేటలో భారీ మొత్తంలో గంజాయి తరలిస్తున్న యువకులను కోదాడ పోలీసులు అరెస్ట్ చేశారు.

వారి నుంచి 150 కిలోల గంజాయి, రెండు ఫోన్లు, ఓ కారు స్వాధీనం చేసుకున్నారు.

కాగా పరారీలో ఉన్న మరో ముగ్గురి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు తెలిపారు.

సూర్యాపేట, నవంబర్ 1: జిల్లాలో భారీ మొత్తంలో గంజాయి లభ్యమవడం కలకలం రేపింది. 150 కిలోల గంజాయిని తరలిస్తున్న యువకులను

రైతు కుటుంబాలకు అండగా ఉంటాం.. మరో ఏడాది ధైర్యంగా ఉండండి..


2

★ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.

★ తలమడుగు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించే వరకు పోరాటం కొనసాగించాలని స్థానిక నాయకులకు కేటీఆర్ సూచించారు.

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రైతులకు పెట్టుబడి సాయం అందక, యూరియా కొరత, విద్యుత్ సమస్యలు, పంటల కొనుగోళ్లలో ఇబ్బందులతో అప్పుల భారం పెరిగి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

ఓట్‌చోరీపై రాంలీలా మైదానంలో పోరాటం చేస్తాం

- ఓట్ల తొలగింపు వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.
- దేశవ్యాప్తంగా 13.5 కోట్ల ఓట్లు తొలగించారని, పేదల ఓట్లను సైతం తొలగిస్తున్నారని ఆరోపించారు.



ఢిల్లీ, నవంబర్ 1: దేశంలో ఓట్ల తొలగింపు వ్యవహారంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. ఓట్‌చోరీకి వ్యతిరేకంగా ఢిల్లీలోని రాంలీలా మైదాన్ వేదికగా యుద్ధం చేస్తామని ప్రకటించారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే 13.5 కోట్ల ఓట్లను తొలగించారని.. ముఖ్యంగా పేదల ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగిస్తున్నారని ఆరోపించారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో మొత్తం 20 కోట్ల ఓట్లు తొలగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని.. అలాంటి ఓటు హక్కును కాలరాసే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేశారు. ఓట్ల తొలగింపు ద్వారా మరోసారి అధికార పీఠాన్ని దక్కించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ కుట్రలు చేస్తున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. దేశంలోని పేదలు, సామాన్య ప్రజల ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. రాంలీలా మైదాన్‌లో నిర్వహించనున్న పోరాటానికి పెద్దఎత్తున ప్రజలు తరలిరావడంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. రైళ్లు ఇవ్వకపోయినా భారీ సంఖ్యలో జనం ఢిల్లీకి చేరుకున్నారని అన్నారు. ప్రజల్లో ఓటు హక్కు పరిరక్షణపై ఉన్న చైతన్యానికి ఇదే నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఓట్ల తొలగింపు వ్యవహారాన్ని దేశవ్యాప్త సమస్యగా అభివర్ణిస్తూ.. దీనిపై రాంలీలా మైదాన్ వేదికగా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజల ఓటు హక్కును కాపాడటం.. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఉండేలా చూడటం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మళ్లీ అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో ప్రజాస్వామ్య వ్యవస్థను మిగతా..2లో


పీటీ స్వామి సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలవాలి.. గోదావరిఖనిలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తాం


2 లో

- పీటీ స్వామి సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోవాలని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు.
- ఆయన జ్ఞాపకార్థం గోదావరిఖనిలో నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

విద్యావేత్త పీటీ స్వామి సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోవాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు అన్నారు. ఆయన జ్ఞాపకార్థం గోదావరిఖనిలో నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇందుకు ఎంత ఖర్చయినా పార్టీ భరిస్తుందని వెల్లడించారు. పీటీ స్వామి దశదిన కర్మ సందర్భంగా ఆదివారం గోదావరిఖని మార్కండేయ కాలనీలోని ఆర్‌కే గార్డెన్స్‌లో నిర్వహించిన సంస్మరణ సభకు హరీశ్‌రావు హాజరయ్యారు. పీటీ స్వామి చిత్రపటానికి పూలమాలలు మిగతా..2లో

రాబోయే 48 గంటలు కీలకం.. బెంగళూరులో రాప్తాడు బాలికను పరామర్శించిన మంత్రి లోకేశ్


2

★ రాప్తాడులో యువకుడి దాడిలో తీవ్రంగా గాయపడిన బాలిక

★ మెరుగైన చికిత్స కోసం బెంగళూరు తరలింపు

★ బెంగళూరు వెళ్లి బాలికను పరామర్శించి, కుటుంబానికి ధైర్యం చెప్పిన లోకేశ్


★ బాలికకు అత్యుత్తమ వైద్యం అందిస్తామని, కుటుంబానికి అండగా ఉంటామని హామీ

★ స్కూల్‌లో నిర్మాణ పనుల ముసుగులో దుండగుడు ప్రవేశించాడని వెల్లడి

★ నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూస్తామని, చట్టపరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టీకరణ

ఏపీకి మరో తుపాను ముప్పు.. ఢిల్లీ పర్యటన రద్దు చేసుకున్న సీఎం చంద్రబాబు

- బంగాళాఖాతంలో తుపానుగా మారిన వాయుగుండం
- రేపటికి తీవ్ర తుపానుగా మారుతుందంటున్న వాతావరణ నివేదికలు
- బాపట్ల వద్ద తీరం చేరే అవకాశం
- అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష
- ముందస్తు చర్యలపై కీలక ఆదేశాలు



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌ను మరో తుపాను గండం వెంటాడుతోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుపానుగా మారింది. ఇది తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ విపత్కర పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రేపటి ఢిల్లీ పర్యటనను రద్దు చేసుకున్నారు. ఆయన ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించి, తుపానును ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, నైరుతి బంగాళాఖాతంలో మిగతా..2లో

పులివెందులలో ఓటు వేయకుండానే వెనుదిరిగిన జగన్.. రీపోలింగ్ కు డిమాండ్


2లో

- పులివెందుల మున్సిపల్ ఎన్నికల్లో ఉద్రిక్తతలు
- ఓటు వేయనన్న జగన్
- తాను ఓటు వేస్తే అంతా సజావుగా సాగుతోందనుకుంటా రని వెల్లడి
- రీపోలింగ్ జరిపితేనే ఓటు వేస్తానని స్పష్టీకరణ
- ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని వ్యాఖ్యలు

అమరావతి : కడప జిల్లా పులివెందులలో ఆదివారం జరిగిన పట్టణ స్థానిక సంస్థల మిగతా..2లో

అమెరికా కోర్టులో ట్రంప్‌కు ఎదురుదెబ్బ


2

★ ఎప్ స్టీన్‌కు ట్రంప్ అశ్లీల లేఖ రాశారంటూ వాల్‌స్ట్రీట్ జర్నల్ ప్రముఖంగా కథనాన్ని ప్రచురించింది.

★ భవిష్యత్తులో తిరిగి దాఖలు చేయడానికి లేదా సవరించడానికి వీలులేకుండా తుది ఉత్తర్వులు జారీ చేశారు.

వివాదాస్పద లైంగిక నేరస్తుడు జెఫ్రీ ఎప్ స్టీన్‌కు పుట్టినరోజు లేఖ రాశారంటూ వచ్చిన కథనంపై

జ్ఞానేశ్ కచ్చితంగా జైలుకే- ఆయన లేకుంటే మోదీ, షాకు పదవులే లేవు!

- రైతులు, యువత, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు.
- వారి హక్కులను నిరాకరిస్తున్నారని, దేశ సంపద కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమై ఉందని ఆయన ఆరోపించారు.

ఢిల్లి : దేశంలో ఎన్నికల వ్యవస్థను నాశనం చేసినందుకు భవిష్యత్తులో సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి, దేశద్రోహం కింద జైలుకు పంపుతామని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ హెచ్చరించారు. ప్రధాని మోదీ, అమిత్ షాలు చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాల్సిందేనని స్పష్టం చేశారు. ఢిల్లీలోని రామ్ లీలా మైదాన్‌లో జరిగిన ఇండీ కూటమి భారీ ర్యాలీలో ఈ మేరకు ప్రసంగించారు. ఢిల్లీ సభకు వచ్చిన అశేష జనవాహినిని చూస్తుంటే, ప్రధాని, హోంమంత్రి, సీఈసీలకు స్పష్టమైన సందేశం వెళ్లినట్లేనని ఆయన అన్నారు. "మోదీ ఎక్కడికీ వెళ్లరు" అన్న అమిత్ షా వ్యాఖ్యలపై స్పందిస్తూ "మోదీ పారిపోవాలనుకున్నా తాము వదలబోము" అని కౌంటర్ ఇచ్చారు. దేశంలోని మిగతా..2లో

సిక్కు అల్లర్ల బాధితుల గాయాలపై కాంగ్రెస్ ఉప్పు జల్లుతోంది

- కాంగ్రెస్ పై, రాహుల్ గాంధీపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ధ్వజమెత్తారు.
- 1984 సిక్కు వ్యతిరేక అల్లర్లలో వేదాది మంది సజీవ దహనం అయ్యారని ఆరోపించారు.



దిల్లీ : దిల్లీ నిరసనల వేళ కాంగ్రెస్ పార్టీపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. 1984 నాటి సిక్కు వ్యతిరేక అల్లర్ల వార్షికోత్సవం నాడు దిల్లీలో రాజకీయ ర్యాలీని నిర్వహించడం ద్వారా హస్తం పార్టీ బాధితుల గాయాలపై ఉప్పు జల్లుతోందని ఆరోపించారు. 1984 నవంబర్ 1న కాంగ్రెస్ పార్టీ రెచ్చగొట్టడం ద్వారా జరిగిన అల్లర్లలో దిల్లీలో వేలాది మంది సిక్కులు దారుణంగా హత్యకు గురయ్యారని విమర్శించారు. 1984లో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హత్య అనంతరం చెలరేగిన హింసాకాండలోని భయానక పరిస్థితులను చండీగఢ్‌లోని ఓ సభలో ప్రసంగిస్తూ షా గుర్తుచేసుకున్నారు. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

రాబోయే 48 గంటలు కీలకం.. బెంగళూరులో రాప్తాడు బాలికను పరామర్శించిన మంత్రి లోకేశ్

అమరావతి : రాప్తాడు పాఠశాలలో దుండగుడి దాడిలో అత్యంత దారుణంగా గాయపడిన పదో తరగతి విద్యార్థినిని ఆంధ్రప్రదేశ్ విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పరామర్శించారు. మెరుగైన వైద్యం కోసం బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రికి తరలించిన బాలికను ఆయన ఆదివారం స్వయంగా వెళ్లి చూశారు. బాలిక ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలిక కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, బాలిక సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకునే వరకు అయ్యే పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. "రాప్తాడులో జరిగిన ఘటన అత్యంత దురదృష్టకరం, బాధాకరం. ఇలాంటివి జరగాల్సింది కాదు. విషయం తెలిసిన వెంటనే పోలీసు, ఆరోగ్య శాఖలను అప్రమత్తం చేశాను. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు దాదాపు 8 గంటల పాటు శ్రమించి బాలికను విషమ పరిస్థితి నుంచి గట్టెక్కించారు. ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రికి తరలించాం. ఇక్కడకు తీసుకువచ్చిన వెంటనే వైద్య బృందం స్పందించి దాదాపు 12 గంటల పాటు సుదీర్ఘమైన శస్త్రచికిత్స నిర్వహించింది. ప్రస్తుతం బాలికను ఐసీయూకి తరలించారు. రాబోయే 48 గంటలు చాలా కీలకం. మనందరి ప్రార్థనలు ఆ బిడ్డకు ఎంతో అవసరం. ఆమె మన బిడ్డ, మనందరి మద్దతుతో సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలి" అని లోకేశ్ ఆకాంక్షించారు. ఈ ఘటనపై ప్రభుత్వం చాలా తీవ్రంగా స్పందించిందని లోకేశ్ స్పష్టం చేశారు. "పాఠశాలలో 'భవిత' సెంటర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఆ నిర్మాణ పనులకు వచ్చే కార్మికుడి ముసుగులో దుండగుడు పాఠశాలలోకి ప్రవేశించి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. ఇది కచ్చితంగా భద్రతా లోపమే. నిందితుడిని పట్టుకునేందుకు పోలీసులు గాలిస్తున్నారు. ఘటనకు ముందు అతడు ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. అతడిని త్వరలోనే పట్టుకుంటాం. ఈ ఘటనకు బాధ్యులైన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టం. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూస్తాం" అని ఆయన గట్టిగా చెప్పారు. ఈ దాడిని ప్రత్యక్షంగా చూసిన తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఆందోళనకు గురయ్యారని, వారికి ఇప్పటికే కౌన్సెలింగ్ ప్రారంభించామని లోకేశ్ తెలిపారు. "పిల్లల మానసిక ఆరోగ్యం మాకు చాలా ముఖ్యం. ఈ గాయం నుంచి వారు కోలుకోవడానికి కనీసం ఏడాది పట్టొచ్చు. అందుకే వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, నిపుణులతో కౌన్సెలింగ్ ఇప్పిస్తున్నాం. తల్లిదండ్రుల్లో మళ్లీ ధైర్యం నింపి, పిల్లలను పాఠశాలలకు పంపేలా చూసే బాధ్యత మాది" అని అన్నారు. పాఠశాలల్లో భద్రతా వ్యవస్థను మరింత పటిష్ఠం చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు. "సాధారణంగా పాఠశాలల్లోకి బయటి వ్యక్తులను అనుమతించం. ప్రధానోపాధ్యాయుడి అనుమతి తప్పనిసరి. కానీ ఇక్కడ నిర్మాణ పనుల వల్ల ఈ లోపం జరిగింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటాం" అని వివరించారు. దాడిని అడ్డుకునే క్రమంలో గాయపడిన మరో బాలిక అనంతపురంలో చికిత్స పొందుతోందని, ఆమె క్షేమంగా ఉందని తెలిపారు. బాధితురాలి గుర్తింపును గోప్యంగా ఉంచాలని, ఆమె కోలుకునే క్రమంలో మీడియా కూడా సహకరించాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

అమెరికా కోర్టులో ట్రంప్‌కు ఎదురుదెబ్బ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాల్‌స్ట్రీట్ జర్నల్‌పై వేసిన పరువు నష్టం దావాను యూఎస్ కోర్టు కొట్టివేసింది.

కోర్టులో ట్రంప్‌నకు నిరాశ

ఎప్ స్టీన్‌కు ట్రంప్ అశ్లీల లేఖ రాశారంటూ వాల్‌స్ట్రీట్ జర్నల్ ప్రముఖంగా కథనాన్ని ప్రచురించింది. దీనిని కల్పితమని ఖండిస్తూ ట్రంప్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో ట్రంప్‌కు తన పిటిషన్‌ను సవరించుకునే అవకాశం లభించినప్పటికీ, దానిని ఆయన సవరించలేదు. దీంతో తాజాగా విచారణ జరిపిన న్యాయమూర్తి డారిన్ పి. గేల్స్.. ఈ పిటిషన్‌ను పూర్తిగా తోసిపుచ్చడమే కాకుండా, భవిష్యత్తులో తిరిగి దాఖలు చేయడానికి లేదా సవరించడానికి వీలులేకుండా తుది ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కేసుకు సంబంధించి వాల్‌స్ట్రీట్ జర్నల్ పాటించిన జర్నలిజం ప్రమాణాలతో కోర్టు ఏకీభవించింది. కథనం ప్రచురించే ముందే ట్రంప్ స్పందన కోరడం, ఆయన చేసిన ఖండన ప్రకటనలను కూడా పత్రిక ప్రచురించడాన్ని న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. ప్రముఖులు పరువు నష్టం దావాలు వేసేటప్పుడు నిరూపించాల్సిన 'వాస్తవ దురుద్దేశాన్ని' ట్రంప్ తరఫు న్యాయవాదులు నిరూపించలేకపోయారని కోర్టు స్పష్టం చేసింది. ప్రతివాది దురుద్దేశంతో పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేశారని విశ్వసనీయంగా ఆరోపించడంలో విఫలమైనందునే ఫిర్యాదును కొట్టివేస్తున్నట్లు న్యాయమూర్తి వెల్లడించారు.

ఓట్‌చోరీపై రాంలీలా మైదాన్‌లో పోరాటం చేస్తాం

ప్రభావితం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఓట్‌చోరీ అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, ఓటర్ల జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేదో ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని పిలుపునిచ్చారు.

సూర్యాపేటలో 150 కిలోల గంజాయి పట్టివేత..

కోదాడ పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా.. ఈ కేసుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. సూర్యాపేట జిల్లాలో భారీ మొత్తంలో గంజాయి తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు.. జిల్లావ్యాప్తంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో 150 కేజీల గంజాయిని తరలిస్తున్న ఐదుగురు యువకుల ముఠాపై పోలీసులు దాడి చేశారు. కాగా.. ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా.. మరో ముగ్గురు పరారయ్యారు. ఈ మేరకు నిందితుల నుంచి 150 కిలోల గంజాయి, రెండు ఫోన్లు, ఓ కారును స్వాధీనం చేసున్నారు. రాజమండ్రి నుంచి బెంగుళూరుకు గంజాయిను తరలిస్తున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. కాగా.. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలిస్తున్నట్లు వెల్లడించారు. ఈ దందాతో ఎవరెవరికి సంబంధం ఉంది. ఇంత పెద్ద మొత్తంలో గంజాయి వీరికి ఎలా లభించింది అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

పీటీ స్వామి సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలవాలి.. గోదావరిఖనిలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తాం

వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. పీటీ స్వామిని కోల్పోవడం ఆయన కుటుంబానికే కాకుండా బీఆర్ఎస్ పార్టీకి, సింగరేణి కార్మిక లోకానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన మరణవార్త విన్న వెంటనే పార్టీ అధినేత కేసీఆర్ ఎంతో బాధపడ్డారని చెప్పారు. సంస్మరణ సభకు పార్టీ ప్రతినిధులుగా తప్పకుండా హాజరుకావాలని కేసీఆర్ ఆదేశించడంతో ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. కేసీఆర్‌కు పీటీ స్వామి అంటే ఎంతో అభిమానం, గౌరవం ఉండేవని హరీశ్‌రావు గుర్తుచేశారు. సింగరేణిలో బొగ్గు గని కార్మిక సంఘం ఏర్పాటు చేయాలనే ఆలోచన తొలుత కేసీఆర్‌కు అంతగా నచ్చలేదన్నారు. అప్పటికే ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ సంఘాల్లో ఉన్న కార్మికులంతా తెలంగాణ బిడ్డలేనని, ప్రత్యేకంగా మరో సంఘం ఏర్పాటు చేస్తే తెలంగాణ ఉద్యమానికి వారు దూరమయ్యే ప్రమాదం ఉందని కేసీఆర్ భావించారని వివరించారు. అయితే పీటీ స్వామి, కొప్పుల ఈశ్వర్ తదితరులు కేసీఆర్‌ను ఒప్పించి టీబీజీకేఎస్ ఏర్పాటుకు కృషి చేశారని తెలిపారు. ప్రత్యేక కార్మిక సంఘం ఏర్పాటుతో ఉద్యమం, పార్టీ బలోపేతం కావడంతో పాటు కార్మికులకు మేలు జరుగుతుందని వివరించారని చెప్పారు. ఈ క్రమంలోనే టీబీజీకేఎస్ ఆవిర్భావానికి పీటీ స్వామి మూలకారకుడిగా నిలిచారని, సంఘం తొలి గౌరవ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారని వెల్లడించారు. 2001లో టీఆర్ఎస్ పార్టీ ఏర్పాటైన నెల రోజుల్లోపే కొప్పుల ఈశ్వర్, మురళీధర్‌తో పాటు పీటీ స్వామి పార్టీలో చేరారని హరీశ్‌రావు తెలిపారు. అప్పటి నుంచి మరణించే వరకు 26 ఏళ్ల పాటు కేసీఆర్ వెన్నంటి ఉన్నారని చెప్పారు. ఆయనతో కలిసి తాను 14 ఏళ్లు తెలంగాణ ఉద్యమంలో, పదేళ్లు ప్రభుత్వంలో, అనంతరం ప్రతిపక్షంలో పనిచేశానని గుర్తుచేసుకున్నారు. పీటీ స్వామి నిరంతరం ప్రజా జీవితంలోనే గడిపారని, విశ్రాంతి లేకుండా పనిచేసే నిత్య శ్రామికుడని కొనియాడారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసి పదవీ విరమణ పొందిన అనంతరం తెలంగాణ ఉద్యమంలోకి వచ్చారని తెలిపారు. మేధావుల్లో మేధావిగా, కార్మికుల్లో కార్మికుడిగా, విద్యావంతుల్లో విద్యావంతుడిగా అన్ని వర్గాల ప్రజల గౌరవాన్ని పొందారని పేర్కొన్నారు.


రైతు కుటుంబాలకు అండగా ఉంటాం.. మరో ఏడాది ధైర్యంగా ఉండండి..

బోథ్ నియోజకవర్గంలోని తలమడుగు మండలంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న నలుగురు రైతుల కుటుంబాలను ఆదివారం ఆయన పరామర్శించారు. బాధిత కుటుంబాలకు పార్టీ తరఫున రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఒక్క తలమడుగు మండలంలోనే నలుగురు రైతులు ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమన్నారు. లక్ష్మణ్ వ్యవసాయ పొలంలో ఉరేసుకుని చనిపోగా.. గుర్రాల ప్రతాప్‌రెడ్డి, పశుల హోసన్న, ధన్నూరు గ్రామానికి చెందిన రాజేశ్వర్‌రెడ్డి పురుగుల మందు తాగి ప్రాణాలు తీసుకున్నారని వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెయ్యికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించారు. వీరిలో అత్యధికంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే వందకు పైగా ఘటనలు జరగడం బాధాకరమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు రైతుబంధు, రైతుబీమా పథకాల ద్వారా భరోసా కల్పించామని కేటీఆర్ పేర్కొన్నారు. రైతు ఏ కారణంతో మరణించినా రూ.5 లక్షల రైతుబీమా సాయం 15 రోజుల్లోపు కుటుంబానికి అందేదని గుర్తుచేశారు. పంటల సాగు సమయంలో రైతుబంధు అందేదని, పంటలకు ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేసేదని అన్నారు. ప్రస్తుతం యూరియా కొరత, విద్యుత్ సరఫరా సమస్యలు, పత్తి కొనుగోళ్లలో ఇబ్బందులు రైతులను వేధిస్తున్నాయని విమర్శించారు. కిసాన్ యాప్ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. రైతు కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని.. అయినప్పటికీ.. బీఆర్ఎస్ పార్టీ తరఫున అండగా నిలవాలని కేసీఆర్ ఆదేశించారని కేటీఆర్ తెలిపారు. అందులో భాగంగానే బాధిత నాలుగు కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున చెక్కులు అందించినట్లు చెప్పారు. అయితే ఈ సాయం సరిపోదని, రైతు కుటుంబాలకు ప్రభుత్వం నుంచి న్యాయం జరిగేలా ఒత్తిడి తీసుకొస్తామని అన్నారు. రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వ వైఫల్యమే కారణమని ఆరోపిస్తూ, వీటిని ఆత్మహత్యలుగా కాకుండా ప్రభుత్వ వైఫల్యంతో జరిగిన మరణాలుగా అభివర్ణించారు. తలమడుగు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించే వరకు పోరాటం కొనసాగించాలని స్థానిక నాయకులకు కేటీఆర్ సూచించారు. పంట నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. మరో ఏడాది ధైర్యంగా ఉండాలని, ఆ తర్వాత కేసీఆర్ తిరిగి అధికారంలోకి వస్తారని,

ఏపీకి మరో తుపాను ముప్పు.. ఢిల్లీ పర్యటన రద్దు చేసుకున్న సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ఉన్న వాయుగుండం వేగంగా బలపడి తీవ్ర వాయుగుండంగా, అనంతరం తుపానుగా మారనుంది. రేపటికి (నవంబరు 2) ఇది పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా రూపాంతరం చెందుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ తుపాను నవంబరు 3న ఉదయం బాపట్ల సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని, ఆ సమయంలో గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో ప్రచండ గాలులు వీస్తాయని హెచ్చరించారు. ఈ తుపాను ప్రభావంతో నవంబరు 2 నుంచి దక్షిణ, మధ్య కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, అక్కడక్కడ అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. నవంబరు 3, 4 తేదీల్లో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు పడతాయని అంచనా వేశారు. ముఖ్యంగా 20 మండలాల్లో అత్యంత భారీ వర్షాలు కురవచ్చని అధికారులు



గుర్తించారు. వీటిలో ఏలూరు జిల్లాలో 9, కృష్ణాలో 5, ఎన్టీఆర్ జిల్లాలో 5, బాపట్లలో ఒక మండలం ఉన్నాయి. నవంబరు 3న ఏలూరు జిల్లాలో సగటున 179 మిల్లీమీటర్లు, కృష్ణాలో 163, ఎన్టీఆర్‌లో 161, పశ్చిమ గోదావరిలో 147, గుంటూరులో 119, బాపట్లలో 104 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వివరించారు.

భారీ వర్షాల కారణంగా బుడమేరు వద్ద నవంబరు 3న సుమారు 32,500 క్యూసెక్కుల వరద ప్రవాహం రావచ్చని, అలాగే ఎర్రకాల్వ, గోనెలవాగు, జల్లేరు, పంపా వంటి జలాశయాలకు భారీ వరద ముప్పు పొంచి ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. బలమైన గాలుల వల్ల 12 జిల్లాల్లో సుమారు 12,102 నుంచి 15,128 విద్యుత్ స్తంభాలు దెబ్బతినవచ్చని ప్రాథమికంగా అంచనా వేశారు. ఇదే సమావేశంలో, ఇటీవల రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన 'అర్నబ్' తుపాను నష్టం, సహాయక చర్యలపై కూడా అధికారులు సీఎంకు నివేదిక సమర్పించారు. ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనుల పురోగతిని చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పూర్తిగా పునరుద్ధరిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. రాబోయే తుపాను వల్ల ప్రాణ, ఆస్తి నష్టాన్ని వీలైనంత మేర తగ్గించేందుకు అధికార యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

పులివెందులలో ఓటు వేయకుండానే వెనుదిరిగిన జగన్.. రీపోలింగ్ కు డిమాండ్

మొదటి పేజి తరువాయి

ఎన్నికల్లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. వైసీపీ అధినేత జగన్ తన ఓటు హక్కును వినియోగించుకోకుండానే వెనుదిరిగారు. పులివెందులలో ఎన్నికల ప్రక్రియ అప్రజాస్వామికంగా మారిందని, అధికార టీడీపీ నేతలు యథేచ్ఛగా రిగ్గింగ్, దౌర్జన్యాలకు పాల్పడ్డారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. రీపోలింగ్ నిర్వహిస్తేనే తాను ఓటు వేస్తానని స్పష్టం చేశారు. పులివెందులలోని పోలింగ్ కేంద్రానికి వచ్చిన జగన్, అక్కడ నెలకొన్న పరిస్థితులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "నేను ఓటు వేయను. ఒకవేళ నేను ఓటు వేస్తే అంతా సజావుగా సాగుతోందని, అంతా సవ్యంగా ఉందని ప్రజలు అనుకుంటారు. కానీ ఇక్కడ ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోంది. పులివెందులలో ఎన్నికలు రద్దు చేసి, రీపోలింగ్ పెడితేనే వచ్చి ఓటేస్తాను. రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో ప్రజలకు తెలియాలి. ఇవాళ ఓటు పోతుంది.. రేపు మీ ఆస్తులే పోతాయి. ఎన్నికల సంఘం, ఎన్నికల అధికారులు చంద్రబాబు చేతిలో తోలుబొమ్మలు" అని ఆయన విమర్శించారు.

ప్రజాస్వామ్యంపై దాడి జరిగిందన్న జగన్

పులివెందుల నియోజకవర్గ పరిధిలోని దాదాపు 80 పోలింగ్ బూత్‌లకు గాను, 70కి పైగా బూత్‌లలోకి తమ పార్టీ ఏజెంట్లను టీడీపీ కార్యకర్తలు రానివ్వలేదని జగన్ ఆరోపించారు. తెల్లవారుజాము నుంచే టీడీపీ వర్గీయులు బూత్‌లను తమ ఆధీనంలోకి తీసుకున్నారని, ఓటర్లను అడ్డుకుని, ఓటరు స్లిప్పులు లాక్కున్నారని మండిపడ్డారు. కొన్నిచోట్ల ఓటర్లను వెనక్కి పంపి, వారి ఓటు ముందే పడిపోయిందని చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో తమ పార్టీ ఏజెంట్ సునందపై దాడి చేయడంతో ఆమె చేతికి గాయమైందని తెలిపారు. ఈ దౌర్జన్యాలపై పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని, ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించిన తమ పార్టీ నేతలు, అభ్యర్థులపై లాఠీఛార్జ్ చేశారని జగన్ ఆరోపించారు. ఘటనలను చిత్రీకరిస్తున్న మీడియా ప్రతినిధులపై కూడా దాడులు జరిగాయని విమర్శించారు.

ఆర్వో కార్యాలయం ఎదుట దీక్ష

పోలింగ్ కేంద్రం నుంచి నేరుగా రిటర్నింగ్ అధికారి (ఆర్వో) కార్యాలయానికి చేరుకున్న జగన్, తమ పార్టీకి చెందిన సుమారు 70 మంది పోలింగ్ ఏజెంట్లతో కలిసి అక్కడే బైఠాయించి నిరసన దీక్ష చేపట్టారు. జరిగిన అక్రమాలు, దౌర్జన్యాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బూత్ కబ్జా, రిగ్గింగ్‌కు సంబంధించిన



సీసీటీవీ ఫుటేజ్ ఆధారాలతో సహా ఆర్వోకు ఆయన లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం పనితీరుపై తీవ్ర విమర్శలు చేశారు. "ఈ ఎన్నికల నిర్వహణ తీరు చూస్తే వ్యవస్థలో సంస్కరణలు ఎంత అవసరమో అర్థమవుతోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎవరి చేతుల్లో ఉందో అందరికీ తెలుసు" అని వ్యాఖ్యానించారు. తాను ఒక్క పిలుపు ఇచ్చి ఉంటే ఎన్నికలు ఆగిపోయేవని, కానీ ప్రజాస్వామ్య నిబంధనలకు గౌరవం ఇచ్చి సంయమనం పాటించానని అన్నారు. ఈ అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్క అధికారి భవిష్యత్తులో విచారణ ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి అక్రమాలే జరిగాయని వైసీపీ నేతలు ఆరోపించారు.

దూసుకొస్తున్న 'మురసు' - వచ్చే మూడ్రోజులు ఏపీలో భారీ నుంచి అతి భారీ వర్షాలు

మొదటి పేజి తరువాయి



మత్స్యకారులు వేటకు వెళ్లరాదని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. వచ్చే మూడ్రోజులు దక్షిణకోస్తా, రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. మరోవైపు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు.. ఆదివారం కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు జిల్లాల్లో అక్కడక్కడా ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. సోమవారం ఏలూరు, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్నాయి. తూర్పుగోదావరి, డా. బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, నంద్యాల, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. మంగళవారం విశాఖ, అనకాపల్లి, విజయనగరం, కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప, అన్నమయ్య, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అప్రమత్తమైన ప్రభుత్వం : మురసు తుపాను వల్ల రాష్ట్రంలో భారీ వర్షాలు, బలమైన గాలుల హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తమైంది. నవంబర్ 3న బాపట్ల సమీపంలో గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులతో తీవ్ర తుపాను తీరం దాటే అవకాశం ఉండటంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తుపాను ప్రభావం, వర్షపాతం అంచనాలు, జలాశయాల పరిస్థితి, విద్యుత్ వ్యవస్థపై సమీక్షించారు. ఈ క్రమంలోనే రేపటి ఢిల్లీ పర్యటనను కూడా సీఎం రద్దు చేసుకున్నారు. నవంబర్ 2న దక్షిణ, మధ్య కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, అక్కడక్కడ అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు, ముఖ్యమంత్రికి తెలిపారు. 3, 4 తేదీల్లో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు. ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల జిల్లాల్లోని 20 మండలాలకు అత్యంత భారీ వర్షాల హెచ్చరికలు జారీ చేశారు. నవంబర్ 3న ఏలూరు జిల్లాలో సగటున 179 మిల్లీమీటర్లు, కృష్ణాలో 163, ఎన్టీఆర్‌లో 161, పశ్చిమ గోదావరిలో 147, గుంటూరులో 119, బాపట్లలో 104 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వివరించారు. బుడమేరు వద్ద 32 వేల 500 క్యూసెక్కుల ప్రవాహం రావచ్చని, ఎర్రకాల్వ, గోనెలవాగు, జల్లేరు, పంపా తదితర జలాశయాల్లో భారీ వరదకు అవకాశం ఉందని అంచనా వేశారు. బలమైన గాలుల కారణంగా 12 జిల్లాల్లో 12,102 నుంచి 15,128 వరకు విద్యుత్ స్తంభాలు దెబ్బతినే ప్రమాదం ఉందని ముందస్తు అంచనా వేశారు. మరోవైపు అర్నబ్ తుపాను నష్టం, సహాయక చర్యల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న సీఎం, ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణపై ఆరా తీశారు. ఈ రోజు రాత్రికి అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని అధికారులు సీఎంకు వివరించారు.

సిక్కు అల్లర్ల బాధితుల గాయాలపై కాంగ్రెస్ ఉప్పు జల్లుతోంది

మొదటి పేజి తరువాయి

'కాంగ్రెస్ నాయకులు మాత్రమే సిక్కు హింసాకాండను అలా వర్ణించగలరు'

"1984 నవంబర్ 1న కాంగ్రెస్ పార్టీ రెచ్చగొట్టడం వల్ల జరిగిన అల్లర్లలో ఢిల్లీలో వేలాది మంది సిక్కులు దారుణంగా హత్యకు గురయ్యారు. వేలాది మంది సజీవ దహనం అయ్యారు. చాలా మంది సిక్కులు తమ సర్వస్వాన్ని కోల్పోయి పరారయ్యారు. ఎంతో మంది పిల్లలు అనాథలయ్యారు. చాలా మంది మహిళలు వితంతువులయ్యారు. 1984లో జరిగిన సిక్కుల ఊచకోత అనంతరం అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ ఒక ప్రకటన చేశారు. దాన్ని నేను ఎప్పటికీ మర్చిపోలేను. 'ఒక పెద్ద చెట్టు కూలినప్పుడు భూమి కంపించడం సహజమే' అని రాజీవ్ వ్యాఖ్యానించారు. వేలాది మంది సిక్కుల దారుణ మారణకాండను కాంగ్రెస్ నాయకులు మాత్రమే ఆ విధంగా వర్ణించగలరు."

- అమిత్ షా, కేంద్ర హోం మంత్రి

సిక్కు అల్లర్ల బాధితులకు మేం న్యాయం చేశాం : అమిత్ షా

1984 నాటి సిక్కు వ్యతిరేక అల్లర్ల బాధితులకు న్యాయం చేయడానికి ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకున్న చర్యలను అమిత్ షా ప్రస్తావించారు. ఈ అల్లర్లకు కారకులైన కీలక దోషులను తమ సర్కార్ చట్టం ముందు నిలబెట్టిందని అన్నారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిక్కు వ్యతిరేక అల్లర్లకు పాల్పడిన వారిపై ఉన్న కేసులన్నింటినీ తిరిగి తెరిచిందని గుర్తు చేసుకున్నారు. అలాగే బాధితులకు ఒక్కొక్కరికీ రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించిందని వివరించారు. అంతేకాకుండా ఈ అల్లర్ల విషయంలో



కాంగ్రెస్ పార్టీకి చెందిన కీలక నాయకులను జైలుకు పంపేలా చర్యలు చేపట్టిందని తెలిపారు. ఒక రాజకీయ పార్టీ (కాంగ్రెస్‌నుద్దేశించి) ఇంతటి దారుణమైన అల్లర్లను ప్రేరేపించడం దేశ చరిత్రలో ఎప్పుడూ జరగలేదని మండిపడ్డారు. ఇక ముందు కూడా ఎప్పటికీ జరగకూడదని పేర్కొన్నారు. "1984 నవంబరు 1న సిక్కుల ఊచకోత జరిగిన తేదీలోనే ఢిల్లీలో ఈ ర్యాలీని కాంగ్రెస్ ఎందుకు నిర్వహించాల్సి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ తీరు చూడండి : ఒకప్పుడు రాజీవ్ గాంధీ 'ఒక పెద్ద చెట్టు కూలినప్పుడు భూమి కంపించడం సహజమే' అని వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఆయన కుమారుడు రాహుల్ గాంధీ 1984 నాటి సిక్కు వ్యతిరేక అల్లర్ల బాధితుల గాయాలపై ఉప్పు జల్లినట్లుగా, అదే రోజున ఢిల్లీలో భారీ ర్యాలీని ఏర్పాటు చేశారు. ఈ ర్యాలీ తేదీని మార్చుకోమని కాంగ్రెస్‌ను బీజేపీ కోరింది. అయినప్పటికీ మా అభ్యర్థనను కాంగ్రెస్ పట్టించుకోలేదు. వేలాది సిక్కులను సజీవ దహనం చేసిన అదే రోజున ఈ ర్యాలీని నిర్వహించాలంటూ విదేశాల నుంచి కాంగ్రెస్‌కు ఆదేశాలు వచ్చాయి. సిక్కు గురువుల పుణ్యభూమి అయిన ఇక్కడి నుంచే ఈ నీచమైన ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను" అని అమిత్ షా పేర్కొన్నారు.

సోనియా కల ఎప్పటికీ నెరవేరదు : అమిత్ షా సెటైర్లు

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు డిమాండ్ చేస్తూ విపక్షాలు ఢిల్లీలో చేపడుతున్న ర్యాలీపైనా షా తీవ్రంగా మండిపడ్డారు. విపక్షాల ప్రతికూల రాజకీయాలు వారిని శాశ్వతంగా అధికారానికి దూరం చేస్తాయని హెచ్చరించారు. అబద్ధాలు చెప్పడం, గందరగోళం సృష్టించడం, నెగిటివిటీని ప్రచారం చేయడం, పార్లమెంట్ కార్యకలాపాలకు ఆటంకం కలిగించడం, పార్లమెంటరీ సమస్యలపై వీధుల్లోకి వచ్చి గొడవ చేయడం ఇదే విపక్షం వైఖరి అయితే మరో ఐదేళ్లపాటు వారు ప్రతిపక్షంలో గడపడానికి సిద్ధంగా ఉండాలని ఎద్దేవా చేశారు. తన కుమారుడు రాహుల్ ప్రధాని కావాలన్న సోనియా గాంధీ కల నెరవేరదన్నారు. "ఢిల్లీలోని వ్యాపారులు పండగ సీజన్‌లో ర్యాలీ వద్దని రాహుల్ గాంధీని కోరారు. ఏడాదిలో కేవలం ఒక్క వారంలోనే తమకు అత్యధిక వ్యాపారం జరుగుతుందని విన్నవించుకున్నారు. ఈ సీజన్‌లో ర్యాలీ వల్ల తాము నష్టపోతామని వాపోయారు. వ్యాపారులు ఒకసారి కాదు, మూడుసార్లు విలేకరుల సమావేశాలు నిర్వహించారు. రాహుల్, సోనియాకు లేఖలు రాశారు. దీపావళి పండగ తర్వాత ఈ ర్యాలీని నిర్వహించమని కోరారు. కానీ కాంగ్రెస్ వినలేదు. సిక్కుల ఊచకోత జరిగిన రోజే ర్యాలీ నిర్వహించారు. ఢిల్లీలోని వ్యాపార వర్గాలు ఓట్ల రూపంలో కాంగ్రెస్‌కు గట్టి బుద్ధి చెబుతాయి. నరేంద్ర మోదీ దేశాన్ని అసాధారణ వేగంతో ముందుకు నడిపిస్తున్నారు. ఆర్టికల్ 370, త్రిపుల్ తలాక్‌ను రద్దు చేశారు. దేశంలో నక్సలిజాన్ని అంతం చేశారు. 2029 డిసెంబర్ 31 నాటికి పంజాబ్‌తో సహా యావత్ దేశాన్ని డ్రగ్స్ ముప్పు నుంచి విముక్తి చేస్తాం" అని అమిత్ షా ప్రకటించారు.

జ్ఞానేశ్ కచ్చితంగా జైలుకే- ఆయన లేకుంటే మోదీ, షాకు పదవులే లేవు!

మొదటి పేజి తరువాయి

యువత, రైతులు, కార్మికులు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ముక్తకంఠంతో చాటుతున్నారని రాహుల్ పేర్కొన్నారు. తన మతం గురించి అడిగితే, దేశ ప్రజల గొంతుకను వినిపించడమే తన మతమని చెప్పారు. ఎంత డబ్బు, పలుకుబడి ఉన్నా రాజ్యాంగం కంటే ఎవరూ గొప్పవారు కాదని రాహుల్ గాంధీ ఉద్ఘాటించారు. దేశంలో కొన్నేళ్లుగా ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపించారు. "నా మాట వినండి. నేను చెప్పింది ఎప్పుడూ నిజమవుతుంది, కాదా? నేను భారతదేశంలోని ప్రతి పౌరుడికి, ప్రతి యువకుడికి చెబుతున్నాను. జ్ఞానేశ్ కుమార్‌ను ప్రధాన ఎన్నికల కమిషనర్ పదవి నుంచి తొలగిస్తారు. జ్ఞానేశ్ కుమార్ జైలుకు వెళ్తారు. జ్ఞానేశ్ కుమార్ లేకుండా నరేంద్ర మోదీ ప్రధాని అయ్యేవారు కాదు, అమిత్ షా హోం మంత్రి అయ్యేవారు కాదు. మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్‌కుమార్ కలిసి భారీ కుట్రకు పాల్పడ్డారు. వీరు ముగ్గురు కలిసి భారతదేశ ఆత్మ, రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై దాడి చేశారు. జ్ఞానేశ్‌కుమార్ దిగిపోవాలని దేశమంతా పోరాడుతోంది. జ్ఞానేశ్‌కుమార్ చేసిన నేరం ఆయన్ని నిద్ర పోనివ్వట్లేదు. నా దృష్టిలో ప్రతి భారతీయుడి గళం మతం కంటే గొప్పది. మేము మోదీ, అమిత్



షాకు గానీ శత్రువులం కాదు. మోదీ, అమిత్ షా చేస్తున్న ఓటు చోరీపైనే మా పోరాటం. దేశం తిరిగి గాడిలో పడాలంటే జ్ఞానేశ్‌కుమార్ తొలగింపే తొలి అడుగు."

పన్నెండేళ్లుగా దేశంలో ఏ వర్గానికైనా మేలు జరిగిందా?: రాహుల్‌గాంధీ

రైతులు, యువత, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. వారి హక్కులను నిరాకరిస్తున్నారని, దేశ సంపద కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమై ఉందని ఆరోపించారు. "పన్నెండేళ్లుగా దేశంలో ఏ వర్గానికైనా మేలు జరిగిందా? యువతకు ఉద్యోగాలు లేవు, రైతులకు ఆదాయం లేదు. అదానీకి అమ్మనీ వస్తే చాలన్నట్లుగా మోదీ పాలన ఉంది. టెలికాం, పోర్టులు, బ్యాంకులు అన్నింటినీ అదానీ చేతిలో పెట్టారు. మోదీ, అమిత్ షా కలిసి దేశాన్ని అదానీకి అమ్ముతున్నారు. కేవలం ఇద్దరు ముగ్గురు వృద్ధి చెంది, మొత్తం వ్యవస్థను తమ ఆధీనంలోకి ఉంచుకునే దేశం మనకొద్దు." అని రాహుల్ గాంధీ అన్నారు.

హిందుస్థాన్‌లో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది: రాహుల్‌గాంధీ

ఈవీఎంలు ద్వారా, ఓటర్ల జాబితాలో మార్పుల ద్వారా ఓట్లను తారుమారు చేశారని రాహుల్ పేర్కొంటూ, అనేక అసెంబ్లీ ఎన్నికలు, 2024 లోక్‌సభ ఎన్నికలలో ఓట్ల దొంగతనం జరిగిందని ఆరోపించారు. "హిందుస్థాన్‌లో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. కొన్నేళ్లుగా దేశంలో ఓటుచోరీ జరుగుతోంది. ఓటుచోరీ, ఈవీఎంల చోరీతోనే బీజేపీ విజయం సాధించింది. బంగాల్, మధ్యప్రదేశ్, హరియాణాలో ఓటుచోరీతోనే బీజేపీ గెలిచింది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రలో ఓటు చోరీ చేసి గెలిచారు. సర్ పేరిట దేశంలో ఏకంగా 13.5 కోట్ల ఓట్లు తొలగించారు. 2024 ఎన్నికల ముందు ఏకంగా 15 శాతం మంది ఓట్లు తొలగించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ-యూపీఏ మధ్య ఓట్ల అంతరం 3 శాతం మాత్రమే. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను అడ్డుపెట్టుకుని ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ చేసిన నేరం చిన్నది కాదు. దేశ ప్రజలకు ఓటు హక్కు లేకుండా చేశారు. ఓటు ద్వారా ప్రజలు తమ అభిప్రాయం చెప్పే అవకాశం లేకుండా చేశారు." అని రాహుల్ గాంధీ అన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెండెడ్డి

నర్సంపేట మండలంలో పైపులైన్ లీకేజీతో మిషన్ భగీరథ వృథాగా పోతున్న నీరు




నర్సంపేట లోకల్ గైడ్ నవంబర్ 1: ప్రభుత్వం ఒకవైపు నీటి పొదుపుపై పెద్ద మాటలు చెబుతుండగా, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. నర్సంపేట మండలం దాసరిపల్లి ఎక్స్ రోడ్ – బంజీపేట వద్ద మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ పగిలి గత కొన్ని రోజులుగా నీరు వృథాగా పోతోంది. ఫౌంటెన్ లా ఎగిసిపడుతున్న నీరు: ఫోటోలో కనిపిస్తున్నట్లుగా పొలం మధ్యలో ఉన్న పైపు నుంచి నీరు సుమారు 5 అడుగుల ఎత్తులో ఫౌంటెన్ లా ఎగిసిపడుతోంది. పంట కోసిన పొలం మొత్తం జలమయమవుతోంది. రోజుకు వేల లీటర్ల మంచినీరు ఇలా వృథా అవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ ప్రచారానికి – వాస్తవానికి పొంతన లేదు:

ప్రస్తుత పరిస్థితి తాగునీటి ఎద్దడి, భూగర్భ జలాల పరిరక్షణపై ప్రభుత్వం అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది. కానీ ఇక్కడ మాత్రం శుద్ధి చేసిన మంచినీరు ఇలా రోడ్డున పడుతోంది. ఈ లీకేజీ వల్ల ఆ ప్రాంతంలో తక్కువ ప్రెజర్ తో నీరు రావడం, మట్టి కొట్టుకుపోయి పైపుకు మరింత నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. మిషన్ భగీరథ అధికారులు స్పందించి, లీకేజీని అరికట్టి నీటి వృథాను నివారించాలని రైతులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఇందిరా కాలనీలో మెగా హెల్త్ క్యాంప్

మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి రమేష్ నాయక్





లోకల్ గైడ్ నవంబర్ 01. : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని 24వ వార్డు ఇందిరా కాలనీ స్కూల్ ప్రాంగణంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్‌గా పాల్గొన్న మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ ఈ సందర్భంగా నిర్వహించిన ఆరోగ్య శిబిరం ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను అభినందించారు. ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.అదేవిధంగా ఈ 24 వార్డులో పేద ప్రజల కోసం ఆలోచించి మరి యొక్క మెగా మెడికల్ క్యాంపు నిర్వహించడం అనేది అభినందనీయం చాలా గొప్ప మనసుతో ఆలోచించి పేద ప్రజలకు మరి ఏదైతే అట్టడుగు పేదలు ఉంటారో వైద్యం కూడా చేపించుకోలేని వృద్ధులు ప్రజలు వారి కోసం ఆలోచించే మరి ఇలాంటి ఒక చక్కటి క్యాంపు నిర్వహించి వారిని మరి ఆదుకోవడానికి వారి యొక్క సాయి శక్తుల యొక్క ప్రయత్నాన్ని అభినందిస్తూ మరి ఇలాగే మరికొన్ని క్యాంపులను కూడా మరి మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో మన నిర్వహించాలని మరి వారికి ఎల్లప్పుడూ మా వంతు సహకారం ఉంటుందని వారిని అభినందించారుప్రజా సేవతో పాటు ఆరోగ్య అవగాహన, సామాజిక బాధ్యతకు ప్రాధాన్యతనిస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ వార్డు కౌన్సిలర్లు సాల్వాయి దిలీప్, పద్మం ప్రవీణ్, వైద్యులు, సంబంధిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహకులు మరియు పాత్రికేయ మిత్రులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు...

మేధావుల గళం.. కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా!


- ప్రజాస్వామ్య పరిరక్షణకు అందరూ భాగస్వాములు కావాలి
- మేధావుల అభ్రిపాయాలను నోట్ చేసుకున్న ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి.
- ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో విజయవంతంగా ముగిసిన మేధావుల సమీక్ష సమావేశం.




లోకల్ గైడ్/తాండూర్: తాండూర్ పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో బీజేపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు యు. రమేష్ కుమార్ అధ్యక్షతన మేధావుల సమావేశం శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పట్టణానికి చెందిన ప్రముఖులు, విద్యావంతులు, న్యాయవాదులు, మేధావులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు, లెక్చరర్లు, వివిధ రంగాలకు చెందిన వ్యాపారవేత్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, ఎస్ఐఆర్ ప్రక్రియ, ఓటరు హక్కులు, దేశ భద్రత తదితర అంశాలపై మేధావులు తమ అభిప్రాయాలను, సూచనలను ఎంపీ ముందు వెల్లడించారు. ఒక్కొక్కరి అభిప్రాయాలను శ్రద్ధగా విన్న ఎంపీ వాటన్నింటినీ నోట్ చేసుకున్నారు. సమావేశంలో వ్యక్తమైన అభిప్రాయాలు, సూచనలను తప్పకుండా కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు. అనంతరం ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..... ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకోవాలంటే అరాచక శక్తులను అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశంలోకి ఇతర దేశాలకు చెందిన దుష్టశక్తులు ప్రవేశించకుండా, ప్రతి అర్హుడైన పౌరుడికి పారదర్శకంగా ఓటు హక్కు కల్పించాలనే సంకల్పంతో ఎస్ఐఆర్ ప్రక్రియను చేపట్టినట్లు వివరించారు. గతంలో ఈ ప్రక్రియ ఏడుసార్లు నిర్వహించగా, ప్రస్తుతం చేపట్టినది ఎనిమిదోసారి అని తెలిపారు. దేశ ప్రజాస్వామ్యాన్ని, భారతదేశ సమగ్రతను, మన ధర్మాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మేధావులు, విద్యావంతులు సమాజంలో చైతన్యం తీసుకువచ్చేలా తమ వంతు కృషి చేయాలని కోరారు. ప్రజలు వ్యక్తపరిచిన అభిప్రాయాలకు ప్రాధాన్యతనిస్తూ వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు యు. రమేష్ కుమార్, తాండూర్ పట్టణానికి చెందిన ప్రముఖులు, మేధావులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, వ్యాపారవేత్తలు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ జన్మదిన వేడుకలు

బెండే రమేష్ ఆధ్వర్యంలో నిరుపేదలకు 500 దుప్పట్ల పంపిణీ





మెదక్ నవంబర్ 1 (లోకల్ గైడ్) : మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని నాయకులు ఆకాంక్షించారు. అనంతరం కాంగ్రెస్ నాయకుడు బెండే రమేష్ ఆధ్వర్యంలో నిరుపేదలకు 500 దుప్పట్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమంలో భాగంగా దుప్పట్లు అందించడం పట్ల పలువురు అభినందించారు. దుప్పట్లు అందుకున్న నిరుపేదలు రోహిత్ బాబు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మార్గం నాగరాజు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు యాదగిరి గౌడ్, మంభోజిపల్లి సర్పంచ్ మానస రాములు, ఉపసర్పంచ్ మహేష్ గౌడ్, వార్డు సభ్యుడు మేకల ఆంజనేయులు, జానకంపల్లి సర్పంచ్ నెల్లి నరసింహులు, ఉపసర్పంచ్ దివిటి వెంకటేశం, చిట్యాల సర్పంచ్ శైలజ రాజాగౌడ్, ఉపసర్పంచ్, మండల ఎస్సీ సెల్ చైర్మన్ బొమ్మర్ది ప్రభాకర్, గుట్టకిందపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మణ్, శివాయిపల్లి కాస వెంకటేష్, మక్త భూపతిపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్, ర్యాలమడుగు మాజీ సర్పంచ్ బోయిని ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కోటమైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్

ఉసిరికాయలపల్లిలో ప్రత్యేక పూజలు.. శాలువాతో ఘన సత్కారం



కారేపల్లి, నవంబర్ 1 (లోకల్ గైడ్ న్యూస్): వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే లావుడ్య రాములు నాయక్ ఉసిరికాయలపల్లి గ్రామంలోని శ్రీ కోటమైసమ్మ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో మొక్కులు సమర్పించుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

మాజీ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

ఉసిరికాయలపల్లి శ్రీ కోటమైసమ్మ అమ్మవారి ఆలయానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే లావుడ్య రాములు నాయక్‌కు ట్రైబల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంపీ నాయక్ మాలోత్ ప్రతాప్ సింగ్ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పర్సా పట్టాభి రామారావు మాజీ ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఆలయ ప్రధాన అర్చకులు కొత్తలంక కైలాష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రజలతో మమేకమైన రాములు నాయక్

వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేగా లావుడ్య రాములు నాయక్ స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో సత్సంబంధాలను కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ అమ్మవారి ఆలయాన్ని సందర్శించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆలయ దర్శనం సందర్భంగా స్థానిక నాయకులు, గ్రామ పెద్దలతో ఆయన ఆత్మీయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ప్రజల మధ్య ఐక్యతను బలోపేతం చేస్తాయని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లావుడ్య రాములు నాయక్ ప్రధాన అనుచరులు, కారేపల్లి మండల నాయకులు వీరన్న, రాంకిషోర్, భాగ్యనగర్ తండ గ్రామ పెద్దలు వాంకుడోత్ లక్ష్మణ్ పమార్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక, సమానత్వ హితులు-రాజకీయ దీనులు-యాదవులు



ఆహార పోషకులు యాదవులు

చిత్యాల్లాపూర్ నవంబర్ 01 (లోకల్ గైడ్ ప్రతినిధి) : భారతదేశంలో రాజ్యాలను పరిపాలించారు ప్రజలను శాంతి వైపు నడిపించారు. సామాజిక వర్గాలకు సమపాలన అందించారు పశు పోషణతో పచ్చదనం నింపారు. మందలో మరెన్నో రకాల జంతువులకు మంచి మార్గమేశారు. మరో జ్ఞానంతో ప్రతి ఆవును ప్రతి గొర్రెలను పెంపుడు జంతువులను గుర్తించారు చెట్లను కనుగొని చెట్ల చరిత్ర చెప్పారు. ఆహారం అలవాట్లు నేర్పారు బాటసారి గా భలే బాటలు తీశారు. దారి రహదారిగా మంచి మార్గంలో మార్గాలు కనుగొన్నారు. గొంగడి గొప్పతనం తెలిపారు. పశువులకు విద్య నేర్పారు. పాటలతో ప్రవచనాలు నేర్పారు. గొల్లసుద్దులతో కథలలో గొప్పతనం చెప్పారు. పశువులకు పద్ధతులు నేర్పారు. పాలను పలు విధాలుగా అమృతం వలె ఆహారం అందించారు. వెన్న .నెయ్యి. సల్ల. పెరుగు. పాలగా . పాల పద్ధతులు నేర్పారు. కాలాన్ని బట్టి కదిలించారు మందను. మందను కాపాడే క్రమంలో మరెన్నో మృగాలతో కొట్లాడి ప్రాణం అడ్డంపెట్టి కాపాడారు మందను . ఏ ఋతువులలో ఎక్కడ ఉండాలో ఎరుక చేశారు. కాలాన్ని బట్టి కదిలారు.

యాదవుల చరిత్ర

భారతదేశ చరిత్రలో యాదవులది అతి ప్రాచీనమైన ఘనమైన చరిత్ర కలిగి ఉన్న సామాజిక వర్గం సబ్బండ జనాలను పాలించి ప్రజలను చైతన్యం చేశారు. యదు మహారాజు. యాదవుల వంశ పురాతన రాజు అయిన యాదవ్ నుండి ఉద్భవించినది యాదవ కులం శ్రీకృష్ణుడు దేవునిగా భగవంతునిగా భగవద్గీత కు బంధువుగా చరిత్రలో నిలిచిన యాదవ వంశం చరిత్రలో చెదరని ముద్ర వేసింది. ఆహారం కోసం అద్భుతమైన చిన్న చిన్న చిరుధాన్యాలను చిగురింపజేసిన యాదవ్ వంశం. అన్ని రకాల ఆహారాలను అందించింది. రాజ్యాలను పరిపాలించి రాజుల వలె ప్రజలను కాపాడిన యాదవ వంశంకు ఎంతో చరిత్ర ఉంది.

దారి చూపే దారులు వేసిన దయగల హృదయులు యాదవులు

యాదవులు పశువుల మంద గొర్లమందలను ఆహారం కోసం అడవులకు పెంపుడు జంతువులతో వెళ్లే క్రమంలో తొవ్వమార్గాలే పిల్లబాటలుగా ఏర్పడి దారులు రహదారులుగా ఏర్పడ్డాయి వారు వేసిన బాటలే నేడు రాజబాటలుగా నిలిచాయి యాదవులు వేసిన బాటలలో నేడు మనం నడుస్తున్నాం.

చెట్ల యొక్క చరిత్రను విప్పి చెప్పిన యాదవులు

యాదవులు అడవిలోకి వెళ్లి మేకలు ఆవులు గొర్లు. అవి తీసుకునే ఆహారా న్ని అన్వేషణ చేసి శాస్త్రీయంగా వైద్యానికి. ఆహారానికి అవసరమైన చెట్లను గుర్తించి మనకు ఆహారాన్ని అందించారు. మన వైద్యానికి అవసరమయ్యే చెట్లను గుర్తించి చరిత్రలో నిలిపారు. అందులో కొన్ని చెట్లను మన అందించే క్రమంలో ప్రాణాలు కూడా అడ్డంపెట్టి ప్రాణత్యాగం చేసి మరి మనకు నేడు ప్రాణంగా నిలిచారు యాదవులు ప్రతి ఆహారం అందించిన ఆపద్బాంధవులు యాదవులు.

పశుపోషణలు ప్రమాణాలు నేర్పిన యాదవులు

జంతువులను మచ్చిక చేసుకుని వాటికి ఆహారం అందిస్తూ మానవులకు కావలసిన ఆహారాన్ని అందించి వాటి నుంచి మానవుడు ఉపయోగించుకునే ఆహార పదార్థాలను వాటి వలన కలిగే లాభాలను సమాజానికి అవసరమయ్యే విధంగా తోడ్పడిన యాదవులు గొర్ల గుంపులో. బర్ర గుంపులో. పశువుల గుంపులో .ఒంటెలను గాడిదలను. కుక్కలను. గుర్రాలను ఉపయోగించుకొని మరి కాలాన్ని బట్టి ప్రాంతాలు తిరుగుతూ ప్రతి మనిషికి ఆహార అందించిన అద్భుత పాలకు ప్రమాణం నేర్పిన యాదవులు

జంతువుల పెంపకాలలో పాలలో ప్రతి పదార్థాన్ని మానవ సమాజానికి ఆహారంగా అందించిన అద్భుత పోషకులు మన యాదవులు పాల నుండి పెరుగు పెరుగుల ో నుండి సల్ల . సల్ల నుండి వెన్న. వెన్న నుండి నెయ్యి తీసి మరి అద్భుతమైన ఆహారం అందించిన ఆపద్బాంధవుడు మన యాదవులు

పండుగల పద్ధతులు తెలిపిన యాదవులు

మనకు కష్టాలు నష్టాలు ఎదురైనప్పుడు మనల్ని కాపాడడానికి పండుగలకు ప్రమాణం నేర్పిన పండితులు యాదవ పండితులు కంకణం కట్టడానికి డమరుకం మోగడానికి. పటం వెయ్యడానికి. పాటలు పాడడానికి ప్రవచనాలు చెప్పడానికి పంతులుగా కీడు నుండి అపాయము నుండి అద్భుతంగా రక్షించే పండుగలు తలపెట్టిన పండిత పుత్రులు యాదవులు

పశువులకు విద్య నేర్పిన పండితుల మన యాదవులు

రాజుల మధ్య యుద్ధం జరుగుతున్నప్పుడు యాదవులను అంతం చేయాలని ఒక రాజు కుట్ర చేసినప్పుడు . ఓటమి నుండి విజయం సాధించడానికి యాదవులు ఆవులను గోవులను ఈయడానికి ఇష్టపడక ఆవులకే విద్య నేర్పి అద్భుతమైన పద్ధతిలలో ఆవులను ఆటలతో. ఆవులకు పాటతో . ఆవులకు ఆటలు పాటలు నేర్పించి ఆ రాజును పశువులతో ఓడించి అన్ని మందలను కాపాడి ఆవులను ఆడించిన అద్భుత నేర్పరులు యాదవులు

గొంగడి గొప్పదనం చెప్పిన యాదవులు

వాన కాలంలో కొప్పెరగా. కలికాలంలో వెచ్చదనంలా. ఎండాకాలంలో చల్లదనంలా అన్ని కాలాలకు అద్భుతంగా పనిచేసే గొంగడి తయారు చేసి ప్రజలకు గొంగడి అందించి గొంగడి గొప్పదనం చెప్పిన గొంగడి నేతన్నలు మన యాదవులు

కురుమ గొల్లలు ఒక్కటైతే శాసనాలు శాసిస్తారు

యాదవులలో విభిన్న వర్గాలున్నప్పటికీ అందరూ ఏకమైతే కుర్మా గొల్ల అన్ని ఒక్కటే ఒకే గొడుగు కిందికి వస్తే. యాదవ కుటుంబాలు చేరితే విజయాలు సొంతమవుతాయి యాదవ అన్న మేలుకో రాజ్యాన్ని ఏలుకో

శ్రీకృష్ణుని జాంబవంతుని యుద్ధం ఒక చరిత్ర

వినాయకుని కథలో శమంతక మణి కోసం కొన్ని రోజులుగా శ్రీకృష్ణుడు జాంబవంతుడు ఇద్దరు రాత్రి పగలు కొన్ని రోజులు యుద్ధం చేసినప్పుడు యుద్ధంలో అలసిపోయి జాంబవంతుడు తన కుమార్తెను శ్రీకృష్ణునికి ఇచ్చి వివాహం చేశాడు జాంబవంతుడు యాదవులకు జాంబవంతునికి మామ అల్లుని వరుస కొనసాగింది. కానీ చరిత్రను వక్రీకరించిన ఆధిపత్య కులాల వారు మాదిగలను యాదవులను వేరు చేశారు ఇద్దరు ఒక్కటైతే ఎప్పటికైనా కష్టమని ఇద్దరి మధ్య బంధాలను తెంచేసి కులం కుంపటి ముందలేశారు ఈ యాదవులు మాదిగలు ఒకటే అయితే రాజ్యాలు వారి సొంతమే అని కుట్ర పన్నారు చరిత్రను వక్రీకరించారు

మాది గొల్ల పిల్లలు

మాదిగోల్ల అనే పదంలో అర్థం అద్భుతంగా ఉంటుంది. మాదిగ. గొల్ల. అనే పదాల కలయిక రాజ్యం వైపు పరుగు పెడుతుంది అందుకే మాదిగోల్ల విడగొట్టి మాదిగోల్ల నుండి మాదిగను వేరుచేసి గొల్లను వేరుచేసి చరిత్రను విభజించి పరిపాలన చేస్తున్నారు నేటి పాలకులు

యాదవులు ప్రజా ప్రభుత్వాన్ని ఏలాలి

ప్రజాస్వామ్యంలో యాదవుల సంఖ్య ఎక్కువ ఉన్నప్పటికీ వారు యాదవ రాజులుగా రాజ్యాలను ఏలారని చరిత్ర చెబుతుంది. నేడు మాత్రం శాసనసభలో యాదవుల సంఖ్య కనిపించడం లేదు. పాలనకు వచ్చేవాడు ఎప్పుడైనా యాదవులతో ప్రమాదమని పసిగట్టిన పాలకులు వారికి గొర్లతో బర్లతో బంధం వేసి భలే గమ్మతి చేస్తున్నారు. అందుకే ఆలోచించి యాదవ అన్న మీలో శక్తి ఉంది. భూములు ఉన్నాయి సంపద ఉన్నది. పశువులను జంతువులనే ఆటలాడిపించినోళ్లు. పాటలతో పద్ధతులు నేర్పినోళ్లు.. జంతువులను గంగిరెద్దు వలె గౌరవం నేర్పినోళ్లు మీరు అనుకుంటే ప్రజాస్వామ్యం మీదే పరిపాలన మీదే బర్లని గొర్లనే మంచిగా చేసినోళ్లు మనుషులను చేయలేరా? ప్రజాస్వామ్యం ఎమ్మెల్యేలు కాలేరా? పార్లమెంటు సభ్యులు కాలేరా? పక్క రాష్ట్రాలలో పెద్ద రాష్ట్రాలలో ముఖ్యమంత్రులుగా ఏలినోళ్లు. తెలంగాణను ఏలాలి. అనుకుంటే పార్లమెంట్లకు పోలేరా? ప్రజా ప్రభుత్వాన్ని నడపలేరా? ఆలోచన చేస్తే అన్ని నియోజవర్గాలలో పాగా వేయగలరు పాగ వెయ్యగలరు అసెంబ్లీలో అద్భుతమైన ఫలితాలు తీసుకొస్తారు. ఓటుతో వందలాది మందిని కదిలిస్తారు యాదవుల తలుచుకుంటే యాదవ రాజ్యాలను నిర్మించిన యాదవులు ప్రజాస్వామ్యంలో ప్రజలతో నిలబడి కనబడే గెలువగలిగే మనసు గల ప్రజా ప్రతినిధులు యాదవులు. యాదవులందరినీ ఐక్యం చేసి కులాలను ఒక్కటి చేసి సబ్బండ కులాలను సంఘటితం చేసి సాధించవచ్చు హక్కులను ఆత్మ గౌరవాన్ని ప్రజాస్వామ్యంలో పాలనలో పరుగులు పెట్టించేది మీరే శాసనసభలో శాసనాలు చేసే అధికారం మీదే ఆలోచించండి యాదవ్ అన్న అడుగులు వేయండి యాదవ అన్న. పల్లె నుంచి పార్లమెంటు దాక ప్రయత్నాలు చేస్తే పరిపాలన అధ్యక్షులు మీరే యాదవన్న మేలుకో రాజ్యాన్ని ఏలుకో సమ సమాజ నిర్మాణానికి నిర్మాతలు యాదవులే. ప్రజాస్వామ్యాన్ని నిర్మిద్దాం తెలంగాణ రాజ్యం కొరకు ప్రయాణిద్దాం. యాదవులను చట్టసభలకు పంపిద్దాం అశోక అక్షరం ఒక ఆయుధం అనే కలం నుండి విశ్లేషణదాక్టర్ ఎన్ అశోక్ ఎంఏ, ఎమ్మెస్ డబ్యూ, బిఈడి, పిహెచ్డి, (ఎల్.ఎల్.బి) విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఉస్మానియా విశ్వవిద్యాలయం హైదరాబాద్

సెల్ 8499996667

చర్ల నుంచి కూకట్‌పల్లి, గుంటూరుకు ఆర్టీసీ బస్సులు నడపాలి

డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిలకా వెంకటరమణారెడ్డి



భద్రాచలం : లోకల్ గైడ్ న్యూస్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల, దుమ్ముగూడెం మండలాల ప్రజల రవాణా సౌకర్యార్థం చర్ల నుంచి హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి వరకు, అలాగే చర్ల నుంచి గుంటూరు వరకు ఆర్టీసీ బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిలకా వెంకటరమణారెడ్డి కోరారు. ఈ మేరకు భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చర్ల నుంచి కూకట్‌పల్లి వరకు ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఈ మార్గంలో రోజుకు ఐదు ప్రైవేట్ బస్సులు నడుస్తున్నప్పటికీ, వాటిలో అధిక చార్జీల కారణంగా సామాన్య ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గించి మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు చర్ల నుంచి కూకట్‌పల్లి వరకు ఒక సూపర్ లగ్జరీ లేదా డీలక్స్ బస్సును అప్ అండ్ డౌన్ సర్వీసుగా ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా చర్ల నుంచి గుంటూరు వరకు కూడా ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ రెండు మార్గాల్లో బస్సు సర్వీసులను మంజూరు చేసి, చర్ల, దుమ్ముగూడెం మండలాల ప్రజలకు ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్‌ను పిలకా వెంకటరమణారెడ్డి కోరారు.

నవంబర్ 6 చివరి తేదీ.. అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటు నమోదు చేసుకోవాలి : సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్



కరకగూడెం : లోకల్ గైడ్ న్యూస్ : అర్హులైన ప్రతి పట్టభద్రుడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ పిలుపునిచ్చారు. ఆదివారం పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఆయన పర్యటించి, అర్హులైన పట్టభద్రులను కలిసి ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ.. అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ ఫారం--18 ద్వారా తమ ఓటును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు చేసుకోవడానికి నవంబర్ 6 చివరి తేదీ కావడంతో చివరి రోజు వరకు వేచి చూడకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ గ్రామాల్లోని అర్హులైన పట్టభద్రులను గుర్తించి, వారికి ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకునేలా దగ్గరుండి సహకరించాలని, అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటు నమోదు అయ్యేలా సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం సర్పంచ్ పోలేబోయిన సుజాత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొగ్గలి రవి, గొగ్గలి కేశవరావు, కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకటప్ల రెండెన్న

ప్రతి గిరిజన తండాలో బీజేపీ జెండా ఎగరాలి.

- జాతీయ ఎస్టీ మోర్చా అధ్యక్షుడు మన్నాలాల్ రావత్



లోకల్ గైడ్ నవంబర్01. : కడల్ గ్రామంలో తెలంగాణ ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం -- ముఖ్య అతిథిగా జాతీయ ఎస్టీ మోర్చా అధ్యక్షుడు మనలాల్ రావత్ నాగర్‌కర్నూల్ జిల్లా కడల్ గ్రామంలో తెలంగాణ ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఉదయపూర్ ఎంపీ, జాతీయ ఎస్టీ మోర్చా అధ్యక్షుడు మనలాల్ రావత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మనలాల్ రావత్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ముఖ్యంగా గిరిజన తండాల నుంచి పార్టీని బలోపేతం చేస్తూ పార్టీ జెండాను ప్రతి తండాలో ఎగురవేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ఎస్టీ మోర్చా కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు. గిరిజన ప్రజల్లో పార్టీ సిద్ధాంతాలను, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా తీసుకెళ్లాలని పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడు గూగులోతు సురేష్ నాయక్ జాతీయ ఎస్టీ మోర్చా అధ్యక్షుడు మనలాల్ రావత్ పలు ముఖ్యమైన అంశాలపై చర్చించారు. అనంతరం జిల్లా ఎస్టీ మోర్చా బృందంతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. తెలంగాణలో బీజేపీ విజయమే లక్ష్యం -- గిరిజన తండాల్లో పార్టీ బలోపేతమే ఎస్టీ మోర్చా సంకల్పం!

ప్రతి పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోండి

బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య



నారాయణపేట నవంబర్ 1: ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి పట్టభద్రులు తమ ఓటు ను నమోదు చేసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు బి.కొండయ్య కోరారు. ఆదివారంమక్తల్ భారతీయ జనతా పార్టీ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని 4 వ వార్డు మారుతి నగర్,యాదవ నగర్ లో పట్టభద్రుల ఎమ్మె ల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ నమోదు కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బి కొండయ్య గారు పాల్గొని ఈ నెల 6 చివరి తేదీ కాబట్టి డిగ్రీ పూర్తి చేసి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వము గత బిఆర్ ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇస్తామని,జాబ్ క్యాలెండర్ వేస్తామని మోసం చేయడం జరిగింది అని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీ య జనతా పార్టీ అభ్యర్థిని గెలిపించడానికి పట్టభద్రు లు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో ,జిల్లా నాయకులు కల్లూరి నాగప్ప అర్బన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, సుకన్య శేఖర్, నరేందర్ సాగర్ కౌన్సిలర్లు పి కే. నరసింహ, పట్టణ ప్రధాన కార్యదర్శులు నరేందర్, కుర్వ లింగం, టప్ప అశోక్,విద్య సాగర్,బి జె వై ఎం జిల్లా నాయకులు మహేష్ సాగర్ ,బ్యాటరీ రాజు, రంకుల ఆంజనేయ లు, నాగరాజు గౌడ్,జావిద్ , ఆంజనేయులు,శివ కుమా ర్ బూత్ అధ్యక్షులు నవీన్, కట్ట రమేష్, రంకుల నవీన్, దొంగుల బాలరాజు, తిరు పతి అరుణ్ కుమార్, కల్లూరి అరుణ్ కుమార్, కుర్వ బసవరాజు, హౌసలి వెంకటేష్ , గుంతలి ప్రవీణ్ కుమార్,అరవింద్ తదిత రులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న లయన్స్ క్లబ్ నిత్య 'అన్న దానం'



నారాయణపేట నవంబర్ 1: మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణ పేట ఆధ్వ ర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదానము కార్యక్రమ ములో భాగంగా ఆదివారం నాటికి 123 వరోజు లకు చేరింది.లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ అన్నదానం స్పాన్సర్ చేశారు.ఈ అన్నదాన కార్యక్రమాన్ని వివేకానంద మున్సిపల్ పార్క్ వద్ద ఎన్ ఎచ్ ఎం ఉద్యోగులకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడు తూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో యులయన్స్ సరిత బట్టాడ్ , శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రీడాపోటీల్లో ప్రతిభ చాటిన వినయ్ కుమార్




నారాయణపేట నవంబర్ 1: నారాయణపేట జిల్లా స్థాయి దివ్యాంగ విద్యార్థుల క్రీడా పోటీలలో ఉద్మల్ గిద్ద గ్రామానికి చెందిన ఎన్. వినయ్ కుమార్ అద్భుత ప్రతిభ కనబరిచి విజయా లు సాధించడం విశేషం. విజయ్ గెలుపు పట్ల గ్రామ యువత హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక అభినందనలు తెలియజేశా రు.నారాయణపేట జిల్లా, దామరగిద్ద మండల కేంద్రం లోని ప్రభుత్వ హైస్కూల్ లో 9వ తరగతి చదువు తున్న ఉద్మల్ గిద్ద గ్రామాని కి చెందిన ఎన్.వినయ్ కుమార్ మండల స్థాయి ఫివ్యాంగుల క్రీడా పోటీలలో ద్వితీయ బహుమతి సాధిం చి, అనంతరం జిల్లా స్థాయి పోటీల లో ప్రథమ బహుమ తి సాధించడం ఎంతో గర్వ కారణమని గ్రామ యువత పేర్కొన్నారు.వినయ్ కుమా ర్ సాధించిన ఈ విజయం పట్టుదలకు, ఆత్మవిశ్వాసా నికి,కృషికి నిదర్శనమని కొనియాడారు. దివ్యాంగత విజయానికి అడ్డంకి కాదని, సంకల్పం ఉంటే ఏ రంగం లోనైనా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని విద్యా ర్థి వినయ్ కుమార్ నిరూ పించారని అన్నారు. భవి ష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించి గ్రామా నికి, తల్లిదండ్రులకు, జిల్లా కు మంచి పేరు తీసుకురా వాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ తాయప్ప, వార్డ్ మెంబర్ మహేష్ ,టీచర్ హుస్సేనప్ప,ఎస్. సాయికు మార్,ఆనంద్,రాజు, నరసింహ,డి.అనిల్, వెంకటప్ప,తాయప్ప తో పాటు యువకులు, కుటుం బ సభ్యులు పాల్గొన్నారు.

ఐ డి బి ఐ ప్రైవేటీకరణ ను వ్యతిరేకించింది

బండి. వేణుగోపాల్

నారాయణపేట ప్రతిష్టాత్మకమైన ప్రభుత్వ రంగ సంస్థ ఐ డి బి ఐ



బ్యాంకు ప్రైవేటీకరణ ప్రతిపాదనపై కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వ్యవ సాయ మార్కెట్ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్ తీవ్రంగా ఆక్షేపించారు. ప్రభుత్వ రంగ సంస్థలు బ్యాంకులు జాతి సంపదని వాటి విలువను ఉద్దేశ పూర్వకంగా ఎన్డీఏ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి తక్కువ చేసి చూపి అమ్మ చూపడం తీవ్ర ఏమేమైనా చర్యలుగా అభివర్ణించారు.ఒకవైపు ఐ డి బి ఐ ఉద్యోగులు లేవనెత్తుతున్న ఆందోళ నను పట్టించుకోకుండా రిజర్వు ధర కంటే తక్కువ బిడ్లు వచ్చినప్పుడు నిబం ధనలు మదింపు పద్ధతులు ఎందుకు మార్చాల్సి వచ్చిం దన్నారు. ఈ బ్యాంకుకు హైదరాబాదు తో పాటు ఇతర ప్రధాన నగరాల్లో బ్యాంకుకు అత్యంత విలు వైన భూములు స్థిరాస్తులు ఉన్నాయని వాటి విలువల ను సరిగ్గా లెక్కించకుండా ఐడిబిఐ బ్యాంకు విలువను తక్కువ అంచనా వేస్తున్నా రనే నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ప్రతిష్టాత్మకమైన ప్రభుత్వ రంగ బ్యాంకును ప్రవేట్ పరం చేసేందుకు కేంద్ర ప్రభు త్వం ఒకటికి రెండు సార్లు ఆలోచించి దేశ ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పకుండానే ఇంత తొందర ఎందుకు వచ్చిందో? ఎందుకు కల్పిస్తున్నారో? అర్థం కాని పరిస్థితులను మేధావి వర్గం ఎండకట్టాలని కోరారు.

అమరవీరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి

సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కేచ్చల రంగారెడ్డి



భద్రాచలం : లోకల్ గైడ్ న్యూస్ : కమ్యూనిస్టు విప్లవోద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరులందరికీ సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు విప్లవాంజలి ఘటించారు. భద్రాచలం పట్టణంలోని అశోక్‌నగర్ కాలనీలో ఉన్న పార్టీ కార్యాలయంలో ఆదివారం అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కేచ్చల రంగారెడ్డి మాట్లాడుతూ.. అమరవీరుల ఆశయ సాధన కోసం కార్యకర్తలు, ప్రజలు ముందుకు రావాలని, ప్రజా పోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఉద్యమాలు చేపట్టాలని, పాలకుల తప్పుడు విధానాలను ప్రజా పోరాటాల ద్వారా తిప్పికొట్టాలని కోరారు. ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక, నిరంకుశ, నియంతృత్వ విధానాలను వ్యతిరేకించాలని అన్నారు. దేశంలో ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నప్పటికీ ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. కరువు నివారణకు కేవలం అధికారులకు ఆదేశాలు జారీ చేయడం వల్ల ప్రయోజనం లేదని, అవసరమైన నిధులు కేటాయించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎండిపోతున్న పంటలను కాపాడాలని, పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని, ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రభుత్వం సహకరించాలని కోరారు. రైతుల అప్పులు రద్దు చేయడంతో పాటు పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించి, అక్రమ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కరువు కారణంగా ఉపాధి కోల్పోయిన గ్రామీణ, పట్టణ పేదలకు ఉపాధి కల్పించి రోజుకు రూ.800 కూలీ అందించాలని, పేద కుటుంబాలకు నెలకు 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేసి ఆదుకోవాలని కోరారు. గ్రామాలు, పట్టణాల్లో తాగునీరు, విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తే అమరవీరుల స్ఫూర్తితో పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు రామదాసు భాస్కర్ అధ్యక్షత వహించగా, కేచ్చల కల్పన, పీడీఎస్‌యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మునిగేలా శివప్రశాంత్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యూ డివిజన్ అధ్యక్షురాలు మునిగేలా మహేశ్వరి, కృష్ణవేణి, రమా, శాంతక్క, పిరిదోజ్, హాజరా, రాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సొంత కొడంగల్ లో తప్పని తిప్పలు.. అధికారుల తీరుపై ప్రజాగ్రహం!

కొడంగల్‌లో నిలిచిపోయిన 'సెక్ష పహాడి గుట్ట దర్గా' రోడ్డు పనులు.. తీవ్ర అవస్థల్లో రైతులు, భక్తులు పనుల్లో నిర్లక్ష్యమా రోడ్డుపై కంకర వేసి వదిలేస్తే రాకపోకలు సాగించేదెలా తక్షణమే పూర్తి చేయాలి ప్రజల స్థానికుల డిమాండ్





లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి : కొడంగల్ పట్టణ కేంద్రంలోని సెక్ష పహాడి గుట్ట దర్గా రహదారి నిర్మాణ పనుల పట్ల స్థానిక ప్రజలు, రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సొంత నియోజకవర్గంలోనే అధికారులు ఈ విధంగా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడంపై గ్రామస్థులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు: సగం లోనే నిలిచిన పనులు: రోడ్డు నిర్మాణంలో భాగంగా కంకర (గ్రావెల్/జల్లీ) వేసి, తారు పనులు పూర్తి చేయకుండా అధికారులు మధ్యలోనే వదిలేశారు. దీంతో వాహనదారులు, కాలినడకన వెళ్లే బాటసారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రైతులకు, వ్యవసాయ పనులకు అంతరాయం రోజూ పొలాలకు వెళ్లే రైతులు, వ్యవసాయ కూలీలు ఈ దారిలో నడవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కంకర రాళ్ల కారణంగా ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాల టైర్లు దెబ్బతింటుండటంతో పాటు వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి. భక్తులకు ప్రమాదాల భయం : దర్గా సందర్శనకు వచ్చే భక్తులతో పాటు చుట్టుపక్కల నివాసితులకు ఈ కంకర రోడ్డు పెద్ద అడ్డంకిగా మారింది. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ మార్గంలో రాకపోకలు సాగించడం అత్యంత ప్రమాదకరంగా తయారైంది. అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం: ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో కూడా అధికారుల పర్యవేక్షణ లోపించడం విచారకరమని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి, నాణ్యతా ప్రమాణాలతో రోడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి రాకపోకలను సుగమం చేయాలని స్థానిక ప్రజలు, రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రశాంతంగా;జరిగిన నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష

డి ఈ ఓ గోవిందరాజ్



నారాయణపేట నవంబర్ 1: నారాయణపేట జిల్లాలో ఆదివారం జరిగిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాల ర్షిప్ పరీక్ష ప్రశాంతంగా జరి గిందని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవింద్ రాజ్ తెలిపారు.జిల్లాలో మొత్తం నాలుగు సెంటర్లలో పరీక్షలు నిర్వహించడం జరిగిందని చీఫ్ సూపర్డెంట్ 4గురు, డిపార్ట్మెంటల్ ఆఫీ సర్స్ 4గురు మొత్తం ఇన్వి జిలేటర్ 40 మంది స్పెషల్ స్క్వాడ్ ఒకరు పాల్గొన్నార ని తెలిపారు.ఈ పరీక్ష నారాయణపేట గురుకుల పాఠశాలలో మొత్తం విద్యా ర్థుల సంఖ్య 220కు గానూ పరీక్షకు210 మంది హాజ రయ్యారు.గురుకుల పాఠ శాల బిలో మొత్తం విద్యా ర్థుల సంఖ్య 219కు గానూ పరీక్షకు హాజరైన విద్యార్థు లు 211మంది హాజర య్యారు.ప్రభుత్వా బాలికల పాఠశాలలోమొత్తం విద్యా ర్థుల సంఖ్య 209కు గానూ ఎపరీక్షకు హాజరైన విద్యా ర్థులు200 మంది హాజరై న్నారని అలాగే ప్రభుత్వ గ్రౌండ్ స్కూల్ లోమొత్తం విద్యార్థుల సంఖ్య 211గానూ పరీక్షకు హాజ రైన విద్యార్థులు199 మంది పరీక్షలు రాశారని వివరిం చారు.నాలుగు సెంటర్లలో మొత్తం విద్యార్థుల సంఖ్య 859గానుపరీక్షకుహాజరైనవిద్యార్థుల సంఖ్య. 820 మంది పరిక్ష రాయగా 39మంది గైర్హాజరు అయ్యా రని తెలిపారు.పరీక్షలను నిర్వాణ అధికారి శశి కుమార్ పర్యవేక్షించారు.

ఎన్ ఎచ్ ఎం ల పై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఎంపి అరుణ మండిపాటు



నారాయణపేట నవంబర్ 1: నారాయణపేట జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న ఎన్ ఎచ్ ఎం కాంట్రాక్ట్ ఉద్యోగుల నిరవధిక సమ్మె లో ఆదివారం పాల్గొని పాలమూరు ఎంపీ డీకే అరుణ మద్దతు ప్రకటించా రు.ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా 20 రోజులుగా కాంట్రాక్ట్ ఉద్యోగులు నిరవ ధిక సమ్మె కొనసాగిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల మండిపడ్డారు.కాంగ్రెస్ మేనిఫెస్టో లో ఎన్ ఎచ్ ఎం కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇప్పటికీ నిలబెట్టుకోలేదనీ విమర్శించారు.ఇప్పటికైన సీఎం సానుకూలంగా స్పందించి, ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలనీ డిమాండ్ చేశారు.7 రాష్ట్రాల్లో కాంట్రాక్ట్ ఉద్యోగులను, రెగ్యులరైజ్ చేశారనీ తెలిపారు.కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన అన్ని డిమాండ్లను ప్రభు త్వం అమలు చేయాలన్నారు.ఉద్యోగులు ప్రజారోగ్యం కాపాడేందుకు అనేక సేవలు అందిస్తున్నా రనీ అన్నారు.ప్రసూతి మరణాల రేటు 25 శాతం నుంచి 19శాతానికి తగ్గించారనీ,నవజాత శిశు వుల మరణాల రేటు 15 శాతం నుంచి 5 శాతానికి గణనీయంగా తగ్గించారనీ కొనియాడారు. ఉద్యోగులు కృషితో 70 శాతం కాన్పులు హాస్పిటల్ లోజరుగుతున్నాయన్నారు.టీబీ ముక్త్ భారత్ లో ప్రజలకు అవగాహన కల్పిం చి, టీబీ నివారణ కోసం పని చేస్తున్నారనీ,అయినా ఉద్యోగులకు ప్రసూతి సెలవుల ఇవ్వడం లేదన్నా రు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు జీతాలు సమయానికి ఇవ్వ డం లేదనీ విమర్శించారు. వారికి బిజెపి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్ పాండు రెడ్డి, పగడాకుల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ నినో కష్టాలపై ప్రభుత్వ ఉపాధ్యాయిని ఆవేదన

నారాయణపేట నవంబర్ 1:

ఎండిన పత్తి చేను... తడిసిన
రైతు కన్నీళ్లు!
తెల్లవారకముందే పొలం బాట
పట్టి...
చేతిలో విత్తనాలు, గుండెల్లో
ఆశలు నింపి,
చెమట చుక్కలతో నేలను తడిపి...
ప్రతి మొక్కలో తన పిల్లల
భవిష్యత్తును చూశాడు!
పత్తి పూస్తే... పండుగ
చేస్తానన్నాడు,
కాయలు కాస్తే... అప్పులు
తీరతాయన్నాడు,
తెల్ల బంగారం ఇంటికి వస్తే...
తన బిడ్డల కోరికలు
తీరుస్తానుకున్నాడు!
కానీ... ప్రకృతి కనికరించలేదు!
మబ్బులు వచ్చాయి... చినుకులు
రాలేదు,
ఎండలు మండాయి... మొక్కలు
వాడాయి!
కాయలు కాయాల్సిన కొమ్మలు
ఎండిపోయాయి...
కలలు పండాల్సిన కళ్లలో కన్నీళ్లు
నిండిపోయాయి!
విత్తనానికి తెచ్చిన అప్పు ఒకటి,
ఎరువులకు చేసిన అప్పు మరొకటి,
పురుగుల మందుకు పోసిన అప్పు
ఇంకొకటి...
పంట చేతికొస్తే అన్నీ
తీరతాయనుకున్నాడు,
కళ్లముందే ఎండిపోతుంటే...
శిలలా నిలిచిపోయాడు!
పొలంలో పత్తి ఎండిపోతుంటే...
ఇంట్లో పిల్లల ఆశలు
ఎండిపోతున్నాయి!
చేలో కాయలు రాలిపోతుంటే...
రైతన్న గుండెలో ధైర్యం
రాలిపోతోంది!
"బడికి ఫీజు ఎప్పుడు
కడతావ్?" అని అమ్మ...
"కొత్త బట్టలు ఎప్పుడు కొంటావ్
నాన్నా?" అని బిడ్డ...
"ఈసారి అప్పులన్నీ
తీరుతాయా?" అని భార్య...
ఏం సమాధానం చెప్పాలి ఆ
రైతు?
ఆకాశం వైపు చూస్తూ మౌనంగా
ఉండిపోయాడు!
అతని చేతులకు మట్టి
అంటుకుంది...
అతని మనసుకు అప్పులు
అంటుకున్నాయి!
అతని కళ్లలో కలలు ఉన్నాయి...
కానీ, ఆ కలలకు వాన చినుకులు
కరువయ్యాయి!
ఓ సమాజమా... ఒక్కసారి
ఆలోచించు!
మన పళ్లెంలో అన్నం మిగిలితే
పారేస్తాం...
కానీ, ఆ అన్నం పండించిన
రైతు...
ఒక్క పూట భోజనానికీ లెక్కలు
వేసుకుంటున్నాడేమో!
రైతు అడిగేది ఆకాశమంత సంపద
కాదు...
తన కష్టానికి తగిన ప్రతిఫలం
మాత్రమే!
తన పిల్లల ముఖంలో నవ్వు
చూడాలని...
తన అప్పుల పుస్తకంలో ముగింపు
చూడాలని!
వాన రాకపోతే పంట
ఎండుతుంది...
ధర రాకపోతే రైతు
కుంగిపోతాడు...
అండ లేకపోతే ఆ కుటుంబమే
కూలిపోతుంది...
ఇది ఒక్క రైతు కథ కాదు... మన
వ్యవసాయం వేదన!
??? మబ్బులారా... ఒక్కసారి
కురవండి!
నేలను మాత్రమే కాదు...
ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న
రైతన్న గుండెను కూడా తడపండి!

నరేందర్. పి
మగనూరు



RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకటపల్లి రెండెళ్లి

కొనుడు లేదు కొబ్బరికాయల కే పరిమితమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలు: కృష్ణారెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ అక్టోబర్ 31 (లోకల్ గైడ్) : చౌటుప్పల మండలం మందోల్ల గూడెం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యం లో వడ్ల మార్కెట్ యార్డ్ ను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురవడం తో వడ్ల కుప్పల్లో కి నీరు చేరడం తో వడ్లు పూర్తిగా తడిసినాయని దాని వలన రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వము నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారని కొబ్బరికాయలు కొట్టడం తప్ప కొనుగోలు చేయడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండే శ్రీశైలం, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి ఇట్టబోయిన శేఖర్, లక్ష్మారెడ్డి, చప్పిడి సరిత శ్రీనివాస్ రెడ్డి, గ్రామ నాయకులు బుర్రి లింగారెడ్డి ,వల్లూరి ఐలయ్య, యాట కొండల్, బోరెం నర్సిరెడ్డి, గంగాదేవి పద్మ, గంగాదేవి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జాతీయ ఐక్యతా దినోత్సవం (ఏక్తా దివస్)



ఖమ్మం: లోకల్ గైడ్:సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 31న ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయం, పోలీస్ హెడ్ క్వాటర్స్ లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ సమైక్యత, సమగ్రత, భద్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. లిఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు రామానుజం, కుమారస్వామి, ఏసీపీలు సాంబరాజు నర్సింహారావు, ఏవో కళావతి, ఆర్ఐ కామరాజు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు హేమనాథ్, మినిస్టీయల్ స్టాఫ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

25 శాతం అడ్వాన్స్‌తో నచ్చిన బంగారు ఆభరణాల బుకింగ్

బంగారం కొనుగోలుపై ఉచిత వెండి.. ధర తగ్గితే తక్కువ ధరకే బంగారం అందించే శుభం స్వర్ణ సురక్ష





శేరిలింగంపల్లి, అక్టోబర్ 31 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): బంగారు ఆభరణాల కొనుగోలుదారులకు మరిన్ని ప్రయోజనాలు అందించేందుకు శుభం స్వర్ణ సురక్ష ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. ఈ ఆఫర్‌లో భాగంగా వినియోగదారులు తమకు నచ్చిన బంగారు ఆభరణాలను కేవలం 25 శాతం అడ్వాన్స్ చెల్లించి బుక్ చేసుకోవచ్చు. బుకింగ్ సమయంలో ఉన్న బంగారం ధర లేదా ఆభరణాలు డెలివరీ తీసుకునే సమయంలో ఉన్న ధర.. ఈ రెండింటిలో ఏది తక్కువగా ఉంటే ఆ ధరనే వర్తింపజేస్తారు. అంతేకాకుండా కొనుగోలు చేసిన బంగారం బరువుకు సమానమైన ఉచిత వెండిని అందిస్తున్నారు. వెండి ఆభరణాల కొనుగోలుపై ప్రతి రూ.10 వేల విలువైన కొనుగోలుకు రెండు వెండి నాణేలను ఉచితంగా అందించనున్నట్లు సంస్థ వెల్లడించింది. “నేటి బంగారం, వెండి ధరలు” 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం గ్రాము ధర రూ.13,749, 22 క్యారెట్ల బంగారం గ్రాము ధర రూ.12,659, వెండి గ్రాము ధర రూ.184.40గా ప్రకటించారు. మరిన్ని వివరాలకు 040-23033820, 7569304604, 9390100584, 9100600600 నంబర్లలో సంప్రదించవచ్చు. వినియోగదారులు సంస్థను సందర్శించి ఈ ప్రత్యేక ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు. నిబంధనలు వర్తిస్తాయి.

వంగూరి వాచకం- నవరత్నాలు

1. అన్నిటికీ అప్పిచ్చునది
క్రెడిట్ కార్డు
ఎన్నిటినో ఇప్పిచ్చునది
ఆధార్ కార్డు.

2.పట్టణాల ముందు
పల్లెసీమ
గండు చీమ ముందు
ఎర్ర చీమ.


3.వాట్సాప్ లో
శుభోదయాల ప్రబోధాలు
సెల్ ఫోన్ లో
చార్జింగ్ కు ప్రమాదాలు.

4.యుద్ధంలో రంకెలేశారు
ఆపై కొట్టారెన్నో పొంకాలు
అన్నెం పున్నెం ఎరుగని
మనపై పడుతున్నాయి
సుంకాలు.

5.పిల్లల కోసం
తల్లిదండ్రులు
పిల్లలకు దోషం
తల్లిదండ్రులు.

6. నడకకు
డుమ్మా
పడకకు
పోమ్మా.

వంగూరి గంగిరెడ్డి
షాద్ నగర్
9652286270



విద్వేషాలకు వ్యతిరేకంగా ‘బియాండ్ ది డివైడ్’

హైదరాబాద్‌లో మూడు రోజుల సామరస్య ప్రదర్శన ప్రారంభం

ప్రారంభోత్సవంలో మత, సామాజిక, రాజకీయ రంగాల ప్రముఖులు.. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో సందర్శకుల సందడి



హైదరాబాద్ అక్టోబర్ 31 (లోకల్ గైడ్ ప్రతినిధి) : మత సామరస్యం, సామాజిక ఐక్యత, పరస్పర అవగాహనను పెంపొందించడమే లక్ష్యంగా జమాతె ఇస్లామీ హింద్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ‘బియాండ్ ది డివైడ్ -- కౌంటరింగ్ హేట్, బిల్డింగ్ హార్మనీ’ ప్రదర్శన శుక్రవారం సాయంత్రం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ప్రారంభమైంది. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, మత పెద్దలు, సామాజిక కార్యకర్తల సమక్షంలో రిబ్బన్ కట్ చేసి ప్రదర్శనను ప్రారంభించారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, అటవీ శాఖ ప్రధాన సంరక్షణాధికారి డాక్టర్ ప్రియాంక వర్గీస్, అమూమత్ సొసైటీ ప్రధాన కార్యదర్శి ఖలేదా పర్వీన్, భారతీయ సర్వధర్మ సంసద్ జాతీయ కన్వీనర్ గోస్వామి సుశీల్ జీ మహారాజ్, జమాతె ఇస్లామీ హింద్ తెలంగాణ అధ్యక్షుడు మహమ్మద్ అజరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవానికి పెద్ద సంఖ్యలో ప్రజలు, మహిళలు, యువత హాజరయ్యారు.

అపోహల తొలగింపునకు వేదిక


సమాజంలో మతం, కులం, భాష ఆధారంగా పెరుగుతున్న అపోహలు, అపార్థాలు, విద్వేష భావాలకు అడ్డుకట్ట వేసి పరస్పర అవగాహన పెంపొందించాలన్న ఉద్దేశంతో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశారు. వివిధ మతాల బోధనలు, మానవీయ విలువలు, మహిళల హక్కులు, ఇస్లామిక్ కుటుంబ వ్యవస్థ, సామాజిక బాధ్యతలు తదితర అంశాలను ప్రత్యేక విభాగాల ద్వారా వివరించే ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా ముస్లిం సమాజం, ఇస్లాం, మహిళల హక్కులపై సమాజంలో నెలకొన్న అపోహలను వాస్తవాలు, చారిత్రక ఆధారాలు, మత బోధనలతో విశ్లేషించేలా ప్రత్యేక గ్యాలరీలను రూపొందించారు. భిన్న మతాలు, సంస్కృతులకు చెందిన ప్రజలు ఒకరినొకరు అర్థం చేసుకోవడం, అభిప్రాయాలను గౌరవించడం, సంభాషణ ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడం వంటి అంశాలకు ప్రాధాన్యమిచ్చారు.

మూడు రోజులపాటు నిర్వహణ

‘విద్వేషాలను ఎదుర్కొందాం.. సామరస్యాన్ని నిర్మిద్దాం’ అనే నినాదంతో అక్టోబరు 30 నుంచి నవంబరు 1 వరకు మూడు రోజులపాటు ఈ ఎక్స్‌పో కొనసాగనుంది. ప్రదర్శనతోపాటు సమకాలీన సామాజిక అంశాలపై ప్రత్యేక సెమినార్లు, చర్చా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. వివిధ రంగాల ప్రముఖులు, మత పెద్దలు, మేధావులు ఈ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.విద్వేష ప్రచారాలకు బదులుగా వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, అపోహల స్థానంలో అవగాహనను పెంపొందించడం, భిన్నత్వంలో ఏకత్వాన్ని బలోపేతం చేయడం ఈ ప్రదర్శన ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు

హెచ్‌సీయూలో ఘనంగా ‘బియాండ్ ఫ్రాంటియర్స్’ పుస్తకావిష్కరణ

భారతీయ ప్రాంతీయ సాహిత్యాల మధ్య అంతరాలను చెరిపివేసే పరిశోధనాత్మక గ్రంథం: వక్తలు




శేరిలింగంపల్లి, అక్టోబర్ 31(లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ)లోని తులనాత్మక సాహిత్య అధ్యయన కేంద్రంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న జె.భీమయ్య సంపాదకత్వంలో వెలువడిన ‘బియాండ్ ఫ్రాంటియర్స్: ఇంటర్‌డిసిప్లినరీ రీడింగ్స్ ఇన్ ఇండియన్ రీజినల్ లిటరేచర్’ (సరిహద్దులకు ఆవల: భారతీయ ప్రాంతీయ సాహిత్యంపై అంతరశాస్త్రీయ అధ్యయనాలు) పుస్తకావిష్కరణ కార్యక్రమం శుక్రవారం (అక్టోబర్ 30) మధ్యాహ్నం ఆన్‌లైన్ వేదికగా ఘనంగా నిర్వహించారు. గతంలో హెచ్‌సీయూ తులనాత్మక సాహిత్య అధ్యయన కేంద్రం నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో సమర్పించిన పరిశోధనా పత్రాలను ప్రొఫెసర్ జె.భీమయ్య సంపాదకత్వంలో సంకలనంగా రూపొందించి ఈ గ్రంథాన్ని ప్రచురించారు. ఈ కార్యక్రమానికి విద్యావేత్తలు, పరిశోధకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మైసూరు విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం మాజీ అధిపతి ప్రొఫెసర్ ఎ.ఎస్.దాసన్ ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ గ్రంథంలోని పరిశోధనా పత్రాలు ఎంతో విశిష్టమైనవని కొనియాడారు. ఇవి కేవలం అంతరశాస్త్రీయ అధ్యయనాలకే పరిమితం కాకుండా, మానవ అనుభవాల సాధారణ పరిధిని దాటి విస్తృతమైన అంశాలను ఆవిష్కరిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న పశ్చిమ బెంగాల్‌లోని బుర్ద్వాన్ విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం ప్రొఫెసర్ నందిని భట్టాచార్య మాట్లాడుతూ.. ప్రాంతీయ, జాతీయ సరిహద్దులను అధిగమించి వివిధ మాతృభాషల్లో వెలువడిన గొప్ప సాహిత్య సంపదను ఈ గ్రంథం పరిచయం చేస్తోందని అభిప్రాయపడ్డారు. ఇతర వక్తలు మాట్లాడుతూ.. భారతీయ ప్రాంతీయ సాహిత్యాల మధ్య ఉన్న అంతరాలను తొలగించి, విభిన్న అధ్యయన రంగాలను అనుసంధానించడంలో ఇటువంటి గ్రంథాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రాంతీయ సాహిత్యాల ప్రత్యేకతలను సమకాలీన దృక్పథంతో అర్థం చేసుకోవడానికి ఈ పుస్తకం మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం ప్రొఫెసర్ టి. విజయ్ కుమార్, బుర్ద్వాన్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ నందిని భట్టాచార్య ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. హెచ్‌సీయూ తెలుగు విభాగం మాజీ అధిపతి ప్రొఫెసర్ దార్ల వెంకటేశ్వరరావు, తులనాత్మక సాహిత్య అధ్యయన కేంద్రం అధిపతి ప్రొఫెసర్ వంశీకృష్ణ రెడ్డి గౌరవ అతిథులుగా హాజరై అభినందనలు తెలిపారు. బంగ్లాదేశ్‌లోని జాషోర్ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయం సహాయ ఆచార్యులు, పరిశోధక విద్యార్థి తన్మయ్ మజుందార్ కార్యక్రమ సమన్వయకర్తగా వ్యవహరించగా, పరిశోధక విద్యార్థి ఆర్. లాల్‌ఫ్రియాట్పుయి వందన సమర్పణ చేసి కార్యక్రమానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

చర్ల కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

ఇందిరా గాంధీ ఆశయాల సాధనకు కృషి చేస్తాం

పీసీసీ జనరల్ సెక్రటరీ నల్లపు దుర్గాప్రసాద్



చర్ల, లోకల్ గైడ్ న్యూస్ : చర్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీసీసీ జనరల్ సెక్రటరీ నల్లపు దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళి మాట్లాడుతూ దేశ సమగ్రత, సమైక్యత, అభివృద్ధి కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రధానిగా ఆమె తీసుకున్న కీలక నిర్ణయాలు భారతదేశ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయని అన్నారు. దేశ ఐక్యత, ప్రజల సంక్షేమం కోసం ఆమె చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు విజయ్ నాయుడు మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలు, ఆమె చూపిన నాయకత్వ పటిమ ఎప్పటికీ మరువలేనివని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మడకం పద్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండేపూడి భాస్కర్ రావు, పుగాకు సతీబాబు, నూపా కృష్ణ, సీనిగిరి సుధాకర్, ముప్పిడి రమేష్, మేడి రమేష్, కారం సుధాకర్, ఎనూటి గిరిబాబు, భాస్కర్, స్వరూప, మహిళా కాంగ్రెస్, ఎస్సీ సెల్ నాయకురాళ్లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై బీజేపీ మండల అధ్యక్షుడు నూప రమేష్ పిలుపు



చర్ల, లోకల్ న్యూస్ : రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజాస్వామ్య ప్రక్రియపై అవగాహన పెంపొందించడంతో పాటు, అర్హులైన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని చర్ల మండల బీజేపీ అధ్యక్షుడు నూప రమేష్ పిలుపునిచ్చారు. డిగ్రీ పూర్తి చేసిన ప్రతి విద్యార్థి, ఉద్యోగి ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రజాస్వామ్యంలో కీలకమైన బాధ్యతని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థ అభివృద్ధి, నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం, పట్టభద్రుల హక్కుల పరిరక్షణలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రాధాన్యత కలిగి ఉంటాయని తెలిపారు. చర్ల మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు ముందుకు రావాలని, డిగ్రీ పూర్తి చేసిన యువత తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు. ఓటు నమోదు కేవలం ఒక ప్రక్రియ మాత్రమే కాదని, ప్రజాస్వామ్య వ్యవస్థలో బాధ్యతాయుత పౌరులుగా భాగస్వాములు కావడానికి లభించిన అవకాశమని నూప రమేష్ పేర్కొన్నారు.

మత్తు పదార్థాలకు బానిసైతే బంగారు భవిష్యత్తు బలి!

యువతకు ఎక్సైజ్ సీఐ పి.లింగా గౌడ్ హెచ్చరిక.. మంచి మార్గంలో నడవాలని పిలుపు





కారేపల్లి, అక్టోబర్ 31 (లోకల్ గైడ్ న్యూస్): క్షణిక ఆనందం కోసం మత్తు పదార్థాలకు అలవాటుపడి బంగారు భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకోవద్దని కారేపల్లి ఎక్సైజ్ సీఐ పి.లింగా గౌడ్ యువతకు హితవు పలికారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణతో జీవితంలో ఎదగాలని పిలుపునిచ్చారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గంలో పయనించినప్పుడే వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ శ్రేయస్సు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం సింగరేణి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ పి.లింగా గౌడ్ విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్పరిణామాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ జీవితంలో అత్యంత కీలకమైందని, ఈ సమయంలో అలవర్చుకునే మంచి లక్షణాలే భవిష్యత్తుకు పునాది వేస్తాయని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా చదువు, కుటుంబ జీవితం, వ్యక్తిగత ఎదుగుదలపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. చెడు స్నేహాలకు, వ్యసనాలకు దూరంగా ఉంటూ తమ లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. యువతే దేశ భవిష్యత్తు.. వారి బంగారు జీవితాలను మత్తు పదార్థాలకు బలి కానివ్వకూడదు అని సీఐ పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా విద్యార్థులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని కోరారు. ఇతరుల ప్రలోభాలకు లోనుకాకుండా సరైన నిర్ణయాలు తీసుకోవాలని, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై తమ స్నేహితులు, తోటి యువతకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. విద్య, క్రమశిక్షణ, సత్ప్రవర్తన విజయానికి బలమైన పునాదులని, యువత చెడు మార్గాలను విడిచిపెట్టి మంచి మార్గంలో నడిచినప్పుడే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని లింగా గౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎన్.విజయకుమారి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.సురేష్, అధ్యాపకులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట నవంబర్ 1: నారాయణపేట జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా నవంబర్ 30వ తేదీ వరకు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్న నేపథ్యంలో పోలీసు అధికారుల నుంచి ముంద స్తు అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమా వేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. అలాగే ప్రజలు పెద్ద సంఖ్యలో గుమిగూడే విధంగా ఎలాంటి కార్యక్ర మాలు నిర్వహించేందుకు అనుమతి లేదని తెలిపా రు.ప్రజా జీవనానికి, రాక పోకలకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా సమావేశాలు నిర్వహించ డం, జన సమూహాలను ఏర్పాటు చేయడం నిషే ధమని పేర్కొన్నారు. నిబం ధనలను ఉల్లంఘించి అనుమతులు లేకుండా కార్యక్రమాలు నిర్వహించే నిర్వాహకులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. అదేవిధంగా సోషల్ మీడియా వేదికగా మతాల మధ్య విద్వేషాలు రెచ్చ గొట్టేలా, ప్రజల మధ్య చిచ్చు పెట్టేలా, శాంతిభద్రత లకు విఘాతం కలిగించే తప్పుడు వార్తలు, అభ్యం తరకరమైన పోస్టులు ప్రచా రం చేసే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.30 పోలీస్ యాక్ట్ ప్రకారం జారీ చేసిన ఆదేశాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగాపాటించాలని, ఏదైనా కార్యక్రమం నిర్వ హించాలనుకునే నిర్వాహ కులు ముందుగానే పోలీసు శాఖకు దరఖాస్తు చేసుకుని అనుమతులు పొందాలని ఎస్పీ సూచించారు. జిల్లా లో శాంతియుత వాతావర ణం కొనసాగేందుకు ప్రజలు పోలీసు శాఖకు సహకరిం చాలని కోరారు.

ఆదివాసీల ఆశాజ్యోతి కొమరం భీమ్ కు ఘన నివాళి - తుడుం దెబ్బ ఆధ్వర్యంలో వర్ధంతి



లోకల్ గైడ్ నవంబర్ 01.మహబూబాబాద్ : ఆదివాసీల ఆశాజ్యోతి కొమరం భీమ్ 86 వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది మానుకోట జిల్లా కేంద్రంగా ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని కొమరం భీమ్ కు నివాళులర్పించడం జరిగింది ఆదివాసుల ఆశాజ్యోతి కొమరం భీం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి అసలు బాసిన వీరుడి పోరాట ఫలితమే ఆదివాసులకు భారత రాజ్యాంగంలో ఐదో షెడ్యూల్ ఆరో షెడ్యూల్ పొందుపరచడం జరిగింది జల్ జంగల్ జమీన్ పై ఆదివాసులకు పూర్తి హక్కు కావాలని పోరాడిన వీరుడై కొమరం భీమ్ కొమరం భీం వర్ధంతి కార్యక్రమంలో తుడుం దెబ్బ జాతీయ అధ్యక్షులు వట్టం ఉపేందర్ జాతీయ ప్రధాన కార్యదర్శి రమణా లక్ష్మయ్య బిజెపి రాష్ట్ర నాయకులు యాప సీతయ్య అడ్వకేట్ సీనియర్ నాయకులు వాసం ఆనంద్ మానుకోట దూర పటేల్ కోసం భద్రయ్య పొడుగు నర్సయ్య ఆదివాసి ఉద్యోగ సంఘ నాయకులు బుగ్గ రామనాథం వాసం నాగేశ్వరరావు పట్టణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మూతి బద్రి గలిగి దస్తగిరి గ్రాడ్యుయేట్ యూనియన్ అధ్యక్షులు వట్టం శంకర్ ఆదివాసి మహిళా సంఘం నాయకులు వట్టం భాగ్యమ్మ కనక సుశీల మరియు తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల రాము తుడుం దెబ్బ సీనియర్ ఉద్యమ నాయకులు సర్పంచ్ మరియు ఆదివాసి ఉద్యోగులు ఆదివాసి మహిళలు పాల్గొని కొమరం భీం వర్ధంతి కార్యక్రమాన్ని విజయంతో చేయడం జరిగింది.

జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ఇంటి స్థలాలు ఇవ్వాలి - డిమాండ్



లోకల్ గైడ్ నవంబర్01.చిన్నగూడూరు : మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సభ్యత్వ కార్యక్రమంలో. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వార్తల రూపంలో ప్రజలకు చేరవేస్తున్న జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు అందించాలని ిఖఔజీ (×జీఖ) జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, ఉపాధ్యక్షులు ఉమ్మగాని మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ిఖఔజీ (×జీఖ) సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై వారు మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, హక్కుల పరిరక్షణకు నూతన కమిటీ కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నుకున్న నూతన మండల కమిటీని అభినందించారు.

నూతనంగా ఎన్నికైన చిన్నగూడూరు మండల కమిటీ:

- అధ్యక్షులు: బోయిని నరేంద్ర (ఆంధ్రప్రభ)
- ప్రధాన కార్యదర్శి: గండి ప్రవీణ్ (ఆంధ్రజ్యోతి)
- ఉపాధ్యక్షులు: గాడిపెల్లి సందీప్ (మన సాక్షి)
- కోశాధికారి: దుంపల శ్రీనివాస్ (తొలి వెలుగు)
- సహాయ కార్యదర్శి: మాచర్ల ఉపేందర్
- సభ్యులు: శ్రీరాం సాంబయ్య (వార్త), గునిగంటి మహేష్ (తొలి వార్త)

ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గాడిపెల్లి శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు అనంతగిరి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

తంగడపల్లి ఎక్స్ రోడ్డును తెరవాలి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ నవంబర్ 1 (లోకల్ గైడ్) : : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను మాజీ మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. పనుల జాప్యంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు తంగడపల్లి ఎక్స్ రోడ్డు వద్ద మూసివేసిన రహదారిని తెరిచి వాహనాల రాకపోకలకు అనుమతించాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు రోడ్డు మూసివేతతో కొండూరు వైపు వెళ్లాలంటే ప్రజలు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రోడ్డు గుత్తేదారి తో సమావేశం పెట్టి ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ సివిల్ పోలీస్ అధికారుల ను కోరారు. లేని పక్షంలో ప్రజలతో కలిసి ఇక్కడే ధర్నా నిర్వహిస్తానని అన్నారు.

వికసిత భారత్--2047.. వికసిత తెలంగాణే కీలకం!

సమగ్ర అభివృద్ధితోనే లక్ష్య సాధన

జాతీయ ఆర్థిక ప్రగతికి తెలంగాణ భాగస్వామ్యం..

2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలన్న సంకల్పం

సంపాదకీయ విశ్లేషణ । వనం రామకృష్ణ



1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం సాధించిన భారతదేశం 2047 నాటికి వందేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకోబోతోంది. ఈ చారిత్రక సందర్భంలో భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 'వికసిత భారత్--2047' దార్శనికతను ముందుకు తీసుకెళ్తోంది. ఆర్థికంగా బలమైన దేశంగా ఎదగడంతోపాటు సామాజిక న్యాయం, నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం, ఉపాధి అవకాశాలు, సాంకేతిక పురోగతి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లోనూ సమగ్ర మార్పు తీసుకురావడం ఈ లక్ష్యానికి అసలైన అర్థం. ఈ జాతీయ లక్ష్యానికి అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం కూడా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ప్రపంచస్థాయికి తీసుకెళ్లేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను అభివృద్ధి చేయాలనే లక్ష్యాలను ప్రకటించింది. ఇందులో భాగంగా డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026' నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆకర్షించడం, కొత్త పరిశ్రమలకు అవకాశాలు కల్పించడం, రాష్ట్రాన్ని పెట్టుబడులకు అనుకూల గమ్యస్థానంగా తీర్చిదిద్దడం ఈ సదస్సు ప్రధాన ఉద్దేశం. అయితే, దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలన్నా, తెలంగాణ మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్నా ప్రకటనలు, లక్ష్యాల ప్రకటనలతోనే సాధ్యం కాదు. ఆర్థిక వృద్ధి సాధారణ ప్రజల జీవితాల్లో ఎంతటి మార్పు తీసుకొస్తుందన్నదే అసలైన గీటురాయి.

ఆర్థిక లక్ష్యాలు.. ఆచరణలో సవాళ్లు

2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక శక్తుల్లో అగ్రస్థానానికి తీసుకెళ్లాలన్న సంకల్పం గొప్పదే. తెలంగాణను కూడా దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక భాగస్వామిగా నిలపాలన్న ఆలోచన స్వాగతించదగినదే. కానీ ఆర్థిక వ్యవస్థ పరిమాణం పెరగడం ఒక్కటే అభివృద్ధికి కొలమానం కాదు. తలసరి ఆదాయం, ప్రజల కొనుగోలు శక్తి, ఉపాధి నాణ్యత, పేదరిక నిర్మూలన, సంపద పంపిణీ వంటి అంశాలూ సమాంతరంగా మెరుగుపడాలి. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగం సమతుల్యంగా అభివృద్ధి చెందాలి. హైదరాబాద్ కేంద్రంగా ఐటీ, ఫార్మా, రియల్ ఎస్టేట్ రంగాలు విస్తరిస్తున్నప్పటికీ, జిల్లాలవారీగా పారిశ్రామిక అవకాశాలు సమానంగా అందుబాటులోకి రావడం లేదు. పెట్టుబడులు కొద్దిపాటి ప్రాంతాల్లోనే కేంద్రీకృతమైతే ప్రాంతీయ అసమానతలు మరింత పెరిగే ప్రమాదం ఉంది.

అందువల్ల మూడు ట్రిలియన్ డాలర్ల లక్ష్యాన్ని కేవలం ఆర్థిక అంచనాగా కాకుండా రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికి అభివృద్ధి అవకాశాలు కల్పించే దీర్ఘకాలిక కార్యాచరణగా చూడాలి. గ్లోబల్ సమ్మిట్.. పెట్టుబడుల నుంచి పరిశ్రమల వరకు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్ రాష్ట్ర పారిశ్రామిక భవిష్యత్తుకు ఒక ముఖ్యమైన వేదికగా నిలిచే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి పెట్టుబడిదారులకు ప్రభుత్వ సహకారంపై భరోసా ఇస్తూ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానిస్తున్నారు. పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కూడా ఆధునిక సాంకేతికత, సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఐటీ, లైఫ్ సైన్సెస్, ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ, ఏరోస్పేస్, డిఫెన్స్, ఆటోమొబైల్, వస్త్ర పరిశ్రమలు, ఎలక్ట్రానిక్స్, కృత్రిమ మేధ (ఏఐ), వ్యవసాయ ఆధారిత పరిశ్రమల్లో తెలంగాణకు అవకాశాలున్నాయి. హైదరాబాద్ ఇప్పటికే ఐటీ, ఔషధ తయారీ, జీవసాంకేతిక పరిశోధనలకు అంతర్జాతీయ గుర్తింపు పొందింది. ఈ బలాన్ని ఉపయోగించుకుని కొత్త పరిశ్రమలు, పరిశోధనా కేంద్రాలు, ఆధునిక తయారీ యూనిట్లను ఆకర్షించాల్సిన అవసరం ఉంది.

అయితే గ్లోబల్ సమ్మిట్‌లో కుదిరే అవగాహన ఒప్పందాల సంఖ్యను మాత్రమే విజయంగా పరిగణించకూడదు. వాటిలో ఎన్ని వాస్తవ పెట్టుబడులుగా మారాయి? ఎన్ని పరిశ్రమలు నిర్మాణం ప్రారంభించాయి? ఎన్ని ఉత్పత్తి కార్యకలాపాలు చేపట్టాయి? ఎంతమంది స్థానిక యువతకు ఉద్యోగాలు లభించాయి? అనే వివరాలే పెట్టుబడుల విజయాన్ని నిర్ణయిస్తాయి.

తయారీ రంగం.. మేక్ ఇన్ ఇండియా నుంచి మేక్ ఇన్ తెలంగాణ వరకు

వికసిత భారత్ సాధనలో తయారీ రంగానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. విదేశాల నుంచి సాంకేతికత, యంత్రాలు, కీలక భాగాలను దిగుమతి చేసుకోవడంపై ఆధారపడకుండా స్వదేశీ పరిశోధన, రూపకల్పన, తయారీ సామర్థ్యాలను పెంచుకోవాలి. సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్, అధునాతన యంత్ర పరికరాలు భవిష్యత్తు పారిశ్రామిక అభివృద్ధికి కీలకం. ఈ రంగాల్లో తెలంగాణ పెట్టుబడులను ఆకర్షించగలిగితే రాష్ట్రానికి కొత్త పారిశ్రామిక గుర్తింపు లభిస్తుంది. అయితే పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూమి, విద్యుత్, నీరు, రవాణా, నైపుణ్యం కలిగిన మానవ వనరులు అందుబాటులో ఉండాలి. పరిశ్రమల అనుమతుల్లో జాప్యం, భూసేకరణ సమస్యలు, మౌలిక సదుపాయాల కొరత వంటి అడ్డంకులను తొలగించాలి. చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలి. పెద్ద కంపెనీలతోపాటు స్థానిక పారిశ్రామికవేత్తలు ఎదిగే వాతావరణం ఏర్పడినప్పుడే పెట్టుబడుల ప్రయోజనాలు విస్తృత ప్రజానీకానికి చేరుతాయి.

ఆర్‌ఆర్‌ఆర్.. ప్రాంతీయ అభివృద్ధికి కొత్త దారి

హైదరాబాద్ చుట్టూ ప్రతిపాదిత ప్రాంతీయ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) తెలంగాణ భవిష్యత్తు పారిశ్రామిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. రవాణా అనుసంధానం మెరుగుపడితే పారిశ్రామిక కేంద్రాలు, గోదాములు, లాజిస్టిక్స్ హబ్‌లు, వాణిజ్య సంస్థలు విస్తరించేందుకు అనుకూలత ఏర్పడుతుంది. కానీ రహదారి నిర్మాణం ఒక్కటే ప్రాంతీయ అభివృద్ధికి హామీ కాదు. దానికి అనుసంధానంగా పారిశ్రామిక పార్కులు, నైపుణ్య శిక్షణ కేంద్రాలు, విద్యాసంస్థలు, ఆరోగ్య సదుపాయాలు, తాగునీరు, రవాణా సౌకర్యాలు కూడా అభివృద్ధి చేయాలి. ముఖ్యంగా హైదరాబాద్ వెలుపల ఉన్న జిల్లాలకు పెట్టుబడులు విస్తరించేలా స్పష్టమైన విధానం అవసరం.

వ్యవసాయం.. అన్నదాతకు ఆర్థిక భరోసా

వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించాలంటే వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడానికి వీల్లేదు. దేశ జనాభాలో గణనీయమైన వర్గానికి వ్యవసాయమే జీవనాధారం. వాతావరణ మార్పులు, సాగునీటి సమస్యలు, పెట్టుబడి వ్యయం పెరుగుదల, మార్కెట్ ధరల్లో హెచ్చుతగ్గులు రైతులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. తెలంగాణలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు పెద్దపీట వేయాలి. పంటల నిల్వకు కోల్డ్ స్టోరేజీలు, ఆహార శుద్ధి పరిశ్రమలు, మార్కెటింగ్ సదుపాయాలు, రవాణా వ్యవస్థలను విస్తరించాలి. పసుపు, కందిపప్పు, పత్తి, వరి తదితర ఉత్పత్తులకు విలువ జోడించే పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లలో అవకాశాలను ప్రస్తావించడం ఈ నేపథ్యంలో ప్రాధాన్యం సంతరించుకుంది. తాండూరు కందిపప్పు జీఐ గుర్తింపు, నిజామాబాద్ పసుపు వంటి ఉత్పత్తుల మార్కెట్ సామర్థ్యాన్ని సమర్థంగా వినియోగించుకోవాలి. రైతుకు కేవలం పంట దిగుబడి మాత్రమే కాకుండా, దానికి తగిన ధర, మార్కెట్ భద్రత కూడా కల్పించాలి.

యువతకు నైపుణ్యాలు.. పెట్టుబడులకు మానవ వనరులు

భారతదేశానికి ఉన్న అతిపెద్ద బలం యువ జనాభా. కానీ విద్యార్హతలు ఉన్నంత మాత్రాన ఉపాధి లభించదు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు యువతలో ఉండాలి. ప్రస్తుతం విద్యాసంస్థల్లో బోధించే అంశాలకు, పారిశ్రామిక రంగం కోరుకునే నైపుణ్యాలకు మధ్య అంతరం కనిపిస్తోంది. తెలంగాణలో కొత్త పరిశ్రమలు ఏర్పడే సమయంలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలి. ఐటీ, ఏఐ, డేటా సైన్స్, ఎలక్ట్రానిక్స్, యంత్రాల నిర్వహణ, ఫార్మా, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో శిక్షణ అందించాలి. జాతీయ విద్యా విధానం--2020 లక్ష్యాలకు అనుగుణంగా విద్యలో పరిశోధన, సృజనాత్మకత, వృత్తి విద్యకు ప్రాధాన్యం పెంచాలి. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలి. పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య ప్రత్యక్ష అనుసంధానం ఏర్పడాలి.

పెట్టుబడులు రావడం ఎంత ముఖ్యమో, వాటి ద్వారా స్థానిక యువతకు గౌరవప్రదమైన ఉపాధి లభించడం కూడా అంతే ముఖ్యం.

డిజిటల్ విప్లవం.. సాంకేతికత అందరికీ చేరాలి

ఆధార్, యూపీఐ, డిజిలాకర్ వంటి డిజిటల్ వ్యవస్థలు భారతదేశానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చాయి. ఇప్పుడు కృత్రిమ మేధ, డేటా సైన్స్, ఆటోమేషన్ వంటి సాంకేతికతలు ఆర్థిక వ్యవస్థలో కీలకంగా మారుతున్నాయి. తెలంగాణలో హైదరాబాద్‌ను ఏఐ, డేటా సైన్స్, సాంకేతిక పరిశోధనలకు కేంద్రంగా అభివృద్ధి చేయడం మంచి ఆలోచనే. అయితే డిజిటల్ అభివృద్ధి నగరాలకే పరిమితం కాకూడదు. గ్రామీణ ప్రాంతాలకు నాణ్యమైన ఇంటర్నెట్, డిజిటల్ అక్షరాస్యత, సైబర్ భద్రతపై అవగాహన అందించాలి. సాంకేతికత వల్ల కొత్త ఉద్యోగాలు ఏర్పడటంతోపాటు కొన్ని సంప్రదాయ ఉద్యోగాలు తగ్గే అవకాశముంది. అందుకే యువతకు నిరంతర నైపుణ్యాభివృద్ధి అవసరం. వైద్యం, పర్యావరణం.. అభివృద్ధికి మానవీయ కోణం ఆర్థిక వృద్ధి పెరిగినా సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో లేకపోతే అభివృద్ధి అసంపూర్ణమే. గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, మందులు, పరీక్షా సదుపాయాలు అందుబాటులో ఉండాలి. ఆరోగ్య బీమా పథకాలతోపాటు ప్రభుత్వ వైద్య మౌలిక వసతులను బలోపేతం చేయాలి.మరోవైపు పరిశ్రమల విస్తరణ పేరుతో పర్యావరణాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. నీటి వనరుల పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, వ్యర్థాల నిర్వహణ, పునరుత్పాదక ఇంధన వినియోగం, పచ్చదనం పెంపు వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఫ్యూచర్ సిటీ సహా కొత్త పారిశ్రామిక ప్రాంతాల అభివృద్ధిలో పర్యావరణ ప్రమాణాలను కచ్చితంగా పాటించాలి. ప్రకృతిని దెబ్బతీసి సాధించే ఆర్థిక వృద్ధి భవిష్యత్తు తరాలకు సమస్యలను మిగులుస్తుంది. అందువల్ల హరిత వృద్ధి (గ్రీన్ గ్రోత్) అభివృద్ధి ప్రణాళికలో అంతర్భాగం కావాలి.

కేంద్రం--రాష్ట్రం సమన్వయం.. రాజకీయాలకు అతీతంగా

తెలంగాణ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం కీలకం. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కూడా పెట్టుబడులు, అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక కారిడార్లు, రవాణా అనుసంధానం, సాంకేతిక పరిశోధన, ఎగుమతుల ప్రోత్సాహానికి కేంద్ర సహకారం అవసరం. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర పథకాలు, పారిశ్రామిక విధానాలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను సమర్థంగా వినియోగించుకోవాలి. పరస్పర విమర్శలకంటే అభివృద్ధి ఫలితాలకే ప్రాధాన్యం ఇవ్వాలి.

ప్రకటనలకు లెక్కలు.. అమలుకు జవాబుదారీతనం


వికసిత భారత్--2047, తెలంగాణ మూడు ట్రిలియన్ డాలర్ల లక్ష్యాలు ఆశావహమైనవే. కానీ వాటి సాధనకు ప్రభుత్వాలు ప్రజల ముందు స్పష్టమైన కార్యాచరణను ఉంచాలి.గ్లోబల్ సమ్మిట్‌లో ప్రకటించే పెట్టుబడుల విలువ, కుదిరే అవగాహన ఒప్పందాలు, వాస్తవంగా వచ్చిన పెట్టుబడులు, ప్రారంభమైన పరిశ్రమలు, సృష్టించిన ఉద్యోగాల వివరాలను ప్రభుత్వం క్రమం తప్పకుండా వెల్లడించాలి. జిల్లాలవారీగా పెట్టుబడుల పంపిణీ, మహిళలకు ఉపాధి, స్థానిక యువతకు ఉద్యోగాలు, చిన్న పరిశ్రమలకు లభించిన అవకాశాలపై కూడా నివేదికలు విడుదల చేయాలి. అవినీతి రహిత పాలన, పారదర్శక అనుమతుల వ్యవస్థ, భూసేకరణలో న్యాయం, కార్మికుల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి. సంపద కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతం కాకుండా అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరాలి.

ముగింపు: అగ్రస్థానం కంటే ప్రజల జీవితాల్లో మార్పే ముఖ్యం

2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా, తెలంగాణ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక శక్తిగా ఎదగడం సాధ్యమే. మనకు యువశక్తి ఉంది, సాంకేతిక సామర్థ్యం ఉంది, వ్యవసాయ వనరులు ఉన్నాయి, పారిశ్రామిక అవకాశాలు ఉన్నాయి. వాటిని సమర్థంగా వినియోగించుకోవడమే ఇప్పుడు ప్రభుత్వాల ముందున్న ప్రధాన బాధ్యత.దేశం, రాష్ట్రం సాధించే ఆర్థిక వృద్ధి ప్రతి కుటుంబానికి మెరుగైన జీవన ప్రమాణాలను అందించాలి. ప్రతి రైతుకు ఆర్థిక భద్రత, ప్రతి యువకుడికి నైపుణ్యంతో కూడిన ఉపాధి, ప్రతి మహిళకు సమాన అవకాశాలు, ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు, ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, వైద్యం అందాలి. గ్లోబల్ సమ్మిట్‌లు పెట్టుబడులకు వేదికలు మాత్రమే.. అవి అభివృద్ధికి ముగింపు కాదు, ఆరంభం. పెట్టుబడులు పరిశ్రమలుగా మారాలి. పరిశ్రమలు ఉపాధిని సృష్టించాలి. ఉపాధి ప్రజల ఆదాయాన్ని పెంచాలి. ఆదాయం జీవన ప్రమాణాలను మెరుగుపరచాలి. ఈ క్రమం నిరంతరంగా కొనసాగినప్పుడే ఆర్థిక లక్ష్యాలకు నిజమైన అర్థం ఉంటుంది. 2047లో భారత్ అభివృద్ధి చెందిన దేశంగా నిలవాలంటే తెలంగాణ వంటి రాష్ట్రాలు బలమైన ఆర్థిక శక్తులుగా ఎదగాలి. తెలంగాణ మూడు ట్రిలియన్ డాలర్ల లక్ష్యాన్ని చేరుకోవాలంటే హైదరాబాద్ ఒక్కటే కాదు.. ప్రతి జిల్లా అభివృద్ధి చెందాలి. చివరకు కొలవాల్సింది పెట్టుబడుల సంఖ్య కాదు.. ప్రజల జీవితాల్లో వచ్చిన మార్పు. అదే వికసిత భారత్--వికసిత తెలంగాణకు నిజమైన విజయ సూచిక!

వనం రామకృష్ణ,
9440724576
మేడ్చల్ జిల్లా లోకల్ గైడ్ ప్రతినిధి.

జోగిని సుధాకర్ ను హత్య చేసిన దుండగులు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ నవంబర్ 1 (లోకల్ గైడ్) : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బీసీ కాలనీలో నివాసముంటున్న జోగినీ గా పేరుపొందిన రాళ్ల బండ సుధాకర్(50) ను గుర్తు తెలియని దుండగులు అర్ధరాత్రి హత్య చేసినట్టు స్థానికులు తెలిపారు. అనంతరం అతని వద్ద ఉన్న70 తులాల బంగారూ ఆభరణాలతో పాటు నగదును దోచుకెళ్లరూ. అనంతరం మృతుడికి చెందిన స్కార్పియో వాహనం లోనే నిందితులు పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు క్లూస్ టీమ్ ను రప్పించి ఆధారాలు సేకరించారు ప్రాథమిక సమాచారం ప్రకారం నిందితులు అస్సాం రాష్ట్రానికి చెందిన వారీగా గుర్తించినట్టు తెలుస్తుంది గత కొంతకాలంగా వారు సుధాకర్ స్వామి వద్ద శిష్యులుగా ఉంటూ తిరుగుతున్నారని మృతుడి బంధువులు పోలీసులకు తెలిపారు మరోవైపు నిందితులు పరారైన స్కార్పియో వాహనానికి సంబంధించిన జీపీఎస్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు ఈ క్రమంలో నిజామాబాద్ జిల్లా బోధన పరిధిలో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నట్టు పోలీసులు వెల్లడించారు పట్టుబడిన నిందితుల నుంచి మరికొన్ని వివరాలు సేకరించాలని పోలీసులు తెలిపారు.

విద్యార్థినీ లకు పెట్టె అన్నంలో పురుగులు... ఆగ్రహం వ్యక్తం చేసిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ నవంబర్ 1 (లోకల్ గైడ్) : చౌటుప్పల పట్టణ కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదివారం సందర్శించారు. అనంతరం విద్యార్థినీలతో మాట్లాడ మాట్లాడుతూ తమ సమస్యలను అడిగారు విద్యార్థులు తమ సమస్యలను చెబుతూ అన్నంలో పురుగులు వస్తున్నాయని, నీటి సమస్య ఎక్కువగా ఉందని గదులు సరిపోవడం లేదని దానివల్ల క్లాస్ రూమ్ లోనే బెంచ్ లపై నిద్రిస్తున్నామని తెలిపారు. అన్నం లో పురుగులు రావడం పై కూసుకుంట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు విద్యార్థినిలకు తక్షణమే నాణ్యమైన పౌష్టికాహారం పరిశుభ్రమైన తాగునీరు స్నానానికి సరిపడా నీటి సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు విద్యార్థినిల వసతి సమస్య వెంటనే పరిష్కరించి నిర్మాణంలో ఉన్న గదులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, కౌన్సిలర్లు కొయ్యటి శేఖ,ర్ ఊదరి యాదయ్య మల్కాపురం సర్పంచ్ నిరంజన్ గౌడ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: కాలకమల్ల రెండెడ్డి

ఢిల్లీలో 'ఓటు బచావో.. దేశ్ బచావో' ధర్నాలో పాల్గొన్న వి. జగదీశ్వర్ గౌడ్

-ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఐక్య పోరాటం

-శేరిలింగంపల్లి మండల అధ్యక్షురాలు.. కొండవీటి సునీత ప్రభాకర్ రెడ్డి




హైదరాబాద్, నవంబర్ 01 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): దేశంలో ప్రజాస్వామ్య విలువలను, ఓటు హక్కును పరిరక్షించాలనే లక్ష్యంతో ఆదివారం 2026 నవంబర్ 01 ఢిల్లీలో నిర్వహించిన 'ఓటు బచావో-దేశ్ బచావో' ధర్నా కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఆయనతో పాటు శేరిలింగంపల్లి నియోజకవర్గ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, చందానగర్ మాజీ కౌన్సిలర్ కొండవీటి సునీత ప్రభాకర్ రెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, ఓటు హక్కు పవిత్రతను కాపాడటం, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించడం వంటి అంశాలపై కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అనే సందేశాన్ని ఈ ధర్నా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా వి.జగదీశ్వర్ గౌడ్‌తో పాటు కొండవీటి సునీత ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్యక్రమంలో పాల్గొని పార్టీ చేపట్టిన పోరాటానికి తమ మద్దతు ప్రకటించారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న ఉద్యమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పార్టీ శ్రేణులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన వివిధ స్థాయిల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఢిల్లీలో జరిగిన ఈ ధర్నాలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకుల భాగస్వామ్యం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది.

నానక్‌రాంగూడలో ఘనంగా దర్గా నియాజ్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్.. కొమిరిశెట్టి సాయిబాబా

మత సామరస్యానికి, హిందూ..ముస్లిం భాయిచారాకు ప్రతీకగా ప్రత్యేక ప్రార్థనలు




శేరిలింగంపల్లి, నవంబర్ 01(లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని నానక్‌రాంగూడలో నిర్వహించిన దర్గా నియాజ్ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్, గచ్చిబౌలి డివిజన్‌కు చెందిన కొమిరిశెట్టి సాయిబాబా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గాలో చాదర్, గంధం సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, సమాజంలో శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని, గచ్చిబౌలి డివిజన్ మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ.. మత సామరస్యానికి, హిందూ-ముస్లిం భాయిచారాకు దర్గా నియాజ్ కార్యక్రమాలు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. అన్ని మతాలను గౌరవిస్తూ, ప్రజలందరినీ కలుపుకొని ముందుకు సాగడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ ఖాన్, మక్బుల్, తాహెర్, బురాన్, జావేద్, మునావర్ పాషా, అల్తాఫ్, అన్వర్, నరేష్ సింగ్, రమేష్ గౌడ్, అనిల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

మెదక్ మండలంలో ఘనంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు జన్మదిన వేడుకలు




మెదక్ నవంబర్ 1 (లోకల్ గైడ్) : మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని మెదక్ మండలంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మార్గం నాగరాజు ఆధ్వర్యంలో కోన్‌టూర్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే రోహిత్ రావు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఎంసీహెచ్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు యాదగౌడ్, మంబోజిపల్లి సర్పంచ్ మానస రాములు, జానకంపల్లి సర్పంచ్ నెల్లి నర్సింలు, చిట్యాల సర్పంచ్ శైలజరాజాగౌడ్, గుట్టకిందిపల్లి సర్పంచ్ వెంకట్, భూపతిపూర్ సర్పంచ్ పవన్, ర్యాలమడుగు మాజీ సర్పంచ్ బోయిని ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు రాజబాబుతో పాటు పలువురు మండల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పండి :లక్ష్మి శ్యామ్



నారాయణపేట నవంబర్ 1: ఉద్యోగులు,నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బిజెపి నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్ పిలుపునిచ్చారు.నారాయణపేట పట్టణంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఎన్రోల్ మెంట్ సందర్భంగా పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్క పట్టభద్రులని ఆన్లైన్ ద్వారా ఓటుహక్కు ఎన్రోల్మెంట్ చేసే విదంగా ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త కృషి చేయాలనీ పిలుపుని చ్చారు. హామీలను గాలికొ దిలేసి, ప్రజాపాలన అంటూ కలబొల్లి మాటలు మాట్లా డుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పైన మండిపడ్డారు. ఈవీఎంల ద్వారా కాకుండ బ్యాలట్ పేపర్ ద్వారా ఎన్ని కలు నిర్వహిస్తే విజయం మాదేనని విర్రవీగిన కాంగ్రెస్ పార్టీ మొన్న జరిగిన ఎమ్మె ల్సీ ఎన్నికల్లో బొక్క బోర్లా పడిందని ఎద్దేవా చేసారు. కాంగ్రెస్ పార్టీ దుందుడుకు తనానికి విద్యావంతులు, ఉపాధ్యాయులు గట్టి బుద్ధి చెప్పారని, ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీల ను, పథకాలను అమలు చేయలేకపోతే త్వరలో తెలంగాణలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి ఖాయమని అన్నారు .యావత్ ప్రపం చం ప్రదానమంత్రి నరేంద్ర మోదీని ఆదర్శంగా తీసుకుంటుంటే,ఈ ప్రాంత కాంగ్రెస్ బడా ఓటు చోరీ అని ఈవియం ద్వారా ఎన్ని కలు వద్దు అని చెప్ప దం ,అట రాక గజ్జలు బరు వు అన్నట్లు ఉందని అన్నా రు, కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతన్నల ఉసురు తగిలి రాబోయే ఎన్నికల లో కొట్టు కు పోవడం కాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లక్ష్మీకాంత్,రామనారాయణ ,శ్యాంసుందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ ఐ ఆర్ పై విపక్షాల కుట్రలను మేధావులే తిప్పి కొట్టాలి

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని

మేధావులకు ఎంపీ డీకే అరుణ విజ్ఞప్తి.



నారాయణపేట నవంబర్ 1: ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియపై ప్రతిపక్షాలు ప్రజల్లో అనవసరమైన అనుమానాలు, అపోహలు సృష్టిస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఎంపీ డీకే అరుణవిమర్శించారు.ప్రజాస్వామ్యాన్ని,దేశాన్ని అస్థిర పరిచే విపక్షాల కుట్రలను మేధావులే తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎస్ ఐ ఆర్ పై నిర్వహించిన మేధావుల సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై మేధావులతో సుదీర్ఘంగా చర్చించి, వాస్త వాలను ప్రజలకు వివరించి ప్రతిపక్షాలు సృష్టిస్తున్న అపోహలు, అనుమానాలు తొలగించాలని కోరారు.సర్ ప్రక్రియ దేశంలో తొలిసారి జరుగుతున్నదేమీ కాదని, 1952 నుంచి ఇప్పటివరకు ఎనిమిది సార్లు ఓటరు జాబితాల సవరణ జరిగిం దని తెలిపారు. ఇందులో అత్యధికంగా కాంగ్రెస్ పాల నలోనే సవరణలు చేపట్టా రని గుర్తుచేశారు. కేరళలో సర్ వల్లే అధికారంలోకి వచ్చామని కేరళ హోం మంత్రి రమేష్ చెన్నితల వ్యాఖ్యానించారాని గుర్తు చేశారు.గతంలో ఎన్నికల సంఘం కమిషనర్లకు రాజ కీయ పదవులు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని విమర్శించా రు. ఎన్నికల్లో ఓటమి ఎదు రైన ప్రతిసారీ కాంగ్రెస్ పార్టీ ఈ వి ఎంలను తప్పుబడు తోందని, కర్ణాటకలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ల్లో బ్యాలెట్ విధానం జరిగి నప్పటికీ కాంగ్రెస్ ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకో లేకపోయిందని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజాస్వామ్య వ్యవ స్థలను తప్పుబట్టడం సరైం ది కాదన్నారు.ఓటరు జాబి తాల్లో ఉన్న డూప్లికేట్, డబుల్ ఓట్లతో పాటు మరణించిన వారి పేర్లను తొలగించకూడదా? అని ప్రశ్నించారు. గతంలో నమో దైన నకిలీ, డూప్లికేట్ ఓట్ల ను అధికారులు తొలగిస్తు న్నందునే కాంగ్రెస్ పార్టీ ఆందోళన చెందుతోందని, ఆ డూప్లికేట్ ఓట్లన్నీ కాంగ్రె స్ పార్టీ నమోదు చేయిం చిందా అని విమర్శించారు. ప్రపంచంలోని అనేక దేశా లు యుద్ధాలు, వివిధ సమస్యలతో సతమతమ వుతుంటే, భారతదేశంలో ప్రజలు ప్రశాంత వాతావర ణంలో జీవిస్తున్నారని డీకే అరుణ అన్నారు. అన్ని రంగాల్లో దేశం అభివృద్ధి చెందుతుండటం, ప్రధాని నరేంద్ర మోదీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలే కపోతోందని విమర్శించా రు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేం దుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని, దేశాన్ని విచ్ఛిన్నం చేసి,కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావా లని కలలు కంటోందని వ్యాఖ్యానించా రు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు నాగురావు నామాజీ, రతంగ్ పాండు రెడ్డి, పగడాకుల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్, ఆర్ఎస్ఎస్ పెద్దలు ఎల్లప్ప, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు రఘురామయ్య, మున్సిప ల్ చైర్మన్ శ్వేత, వైస్ చైర్మన్ మంజుల, పట్టణ బీజేపీ అధ్యక్షుడు పోషల్ వినోద్, నారాయణపేట జిల్లా ప్రముఖులు, పార్టీ ముఖ్య నాయకులు, వివిధ వర్గాలకు చెందిన మేధావులు పాల్గొన్నారు.

నీటి బొట్టే జీవన మెట్టు.. జల సంరక్షణే మన ధర్మం

ప్రతి నీటి బొట్టును పొదుపు చేయాలి- కాంగ్రెస్ యువ నాయకుడు.. మిరియాల ప్రీతమ్



శేరిలింగంపల్లి, నవంబర్ 01 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): నీరు ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన సంపదని, దానిని సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మిరియాల ప్రీతమ్ అన్నారు. భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా ఉండాలంటే నేటి నుంచే ప్రతి ఒక్కరూ నీటి పొదుపును అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. నీటి బొట్టే జీవనానికి ఆధారమని, జల సంరక్షణను ప్రతి ఒక్కరూ తమ ధర్మంగా భావించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజువారీ జీవితంలో చిన్న చిన్న జాగ్రత్తలు పాటించడం ద్వారా పెద్ద మొత్తంలో నీటిని ఆదా చేయవచ్చని తెలిపారు. ఇళ్లలో వృథాగా వెళ్లే నీటిని ఇంకుడు గుంతల్లోకి మళ్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షపు నీటితో పాటు వాడిన నీటిని కూడా సాధ్యమైనంత వరకు భూగర్భ జలాల పెంపునకు ఉపయోగపడే విధంగా నిర్వహించాలన్నారు. అలాగే కుళాయిలు, నీటి పైపుల నుంచి లీకేజీలు ఏర్పడితే వెంటనే మరమ్మతులు చేయించాలని కోరారు. నీటి వినియోగం తగ్గించే ఫ్లష్ పద్ధతులను ఉపయోగించాలని సూచించారు. గిన్నెలు కడిగేటప్పుడు అవసరం లేని సమయంలో కుళాయిలను తెరిచి ఉంచకుండా మూసివేయాలని తెలిపారు. ప్రతి ఇంట్లో ప్రతి కాలనీలో నీటి సంరక్షణపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించవచ్చని పేర్కొన్నారు. నీటి సంరక్షణ ఒకరి బాధ్యత మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని మిరియాల ప్రీతమ్ స్పష్టం చేశారు.

నవంబర్ 11న కవయిత్రి మొల్ల మాంబ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ.

మొల్ల విగ్రహ భూమి పూజకు కుమ్మరులంతా ఐక్యంగా తరలి రావాలి.


సమావేశంలో సర్పంచు బాలనాగయ్య, ఏదుల మండల అధ్యక్షులు రాములు, కౌన్సిలర్ పరుశురాం .



వనపర్తి లోకల్ గైడ్ నవంబర్ 1: నవంబర్ 11న వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగే కుమ్మరుల చిరకాల వాంఛ అయిన కవయిత్రి మొల్ల మాంబ విగ్రహ భూమి పూజకు కుమ్మరులంతా ఐక్యంగా పెద్ద ఎత్తున తరలిరావాలని కొంకలపల్లి సర్పంచు రేణుక -బాల నాగయ్య, ఏదుల కుమ్మర సంఘం మండల అధ్యక్షులు రాములు, 13వ వార్డు కౌన్సిలర్ పరుశురాంలు పిలుపునిచ్చారు. ఆదివారం రేవల్లి, ఏదుల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... నవంబర్ 11న వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగే కుమ్మరుల ఆరాధ్య దైవం, రామాయణాన్ని తెలుగులోకి అనువదించిన మన ఆదపడుచు కవయిత్రి మొల్ల మాంబ విగ్రహ భూమి పూజకు రేవల్లి, ఏదుల మండలాల్లోని ఆయా గ్రామాల నుంచి కుమ్మరులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రేవల్లి మండల కుమ్మరులు చంద్ర శేఖర్, రాములు, నాగయ్య, బాల కృష్ణ, వనపర్తి కుమ్మరులు రవి కుమార్, లక్ష్మణ్, నర్సింహా, సతీష్ కుమార్, శ్రీ రాజ్ తదితరులు పాల్గొన్నారు.బి

సింగరేణి మండల గౌడ సంఘం అధ్యక్షుడిగా ఆరెళ్ల రవి గౌడ్

బండి నాగేశ్వరరావు, డాక్టర్ మారుతి బాబు గౌడ్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక



కారేపల్లి, నవంబర్ 1 (లోకల్ గైడ్ న్యూస్) : సింగరేణి మండల గౌడ సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. మండల మోకు దెబ్బ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ఖమ్మం జిల్లా మోకు దెబ్బ అధ్యక్షుడు బండి నాగేశ్వరరావు, రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ మారుతి బాబు గౌడ్ నాయకత్వం వహించారు. గౌడ సంఘం అభివృద్ధి, ఐక్యత, సంక్షేమమే లక్ష్యంగా నూతన కమిటీని ఏర్పాటు చేశారు. నూతన కమిటీ మండల అధ్యక్షుడిగా ఆరెళ్ల రవి గౌడ్, ఉపాధ్యక్షుడిగా గౌని అర్జున్ గౌడ్, కార్యదర్శిగా గడ్డం వెంకట్ గౌడ్, కోశాధికారిగా తోడేటి రమేష్ గౌడ్, జనరల్ సెక్రటరీగా బండి వెంకట్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గౌడ సంఘం సభ్యులందరినీ సమన్వయం చేసుకుంటూ సంఘ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. గౌడ కులస్తుల ఐక్యతను పెంపొందించడం, వారి హక్కుల పరిరక్షణకు కృషి చేయడం, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధించేలా ముందుకు సాగడం నూతన కమిటీ బాధ్యత అని పేర్కొన్నారు. నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా గౌడ సంఘం సభ్యుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, గౌడ సంఘం సభ్యులు, సీనియర్ నాయకులు, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

పిల్లలకు స్వర్ణప్రాశనతో ఆరోగ్య పోషణ

ఆయుర్వేద విధానంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించిన డాక్టర్లు

పాల్గొన్న..ముఖ్య అతిథిగా జంగం గౌడ్



శేరిలింగంపల్లి, నవంబర్ 01 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పిల్లల ఆరోగ్య పరిరక్షణ, శారీరక, మానసిక ఎదుగుదల లక్ష్యంగా డాక్టర్ హెడ్గేవార్ శతజయంతి సేవా సమితి ఆధ్వర్యంలో స్వర్ణప్రాశన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణప్రాశన ప్రాముఖ్యతను వివరిస్తూ, ఇది శుద్ధి చేసిన బంగారం (స్వర్ణం), ఆయుర్వేద మూలికలతో సంప్రదాయ పద్ధతిలో తయారుచేసే ఔషధ తయారీ అని నిర్వాహకులు తెలిపారు. ఆయుర్వేద సంప్రదాయం ప్రకారం పిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంపొందించడం, జ్ఞాపకశక్తి, అభ్యాస సామర్థ్యానికి తోడ్పడటం, శారీరక, మానసిక, మేధో వికాసానికి సహకరించడం, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడం దీని ఉద్దేశమని వివరించారు. సాధారణంగా ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున స్వర్ణప్రాశనను అందిస్తారని, ఒక సంవత్సరం నుంచి 16 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు సంప్రదాయబద్ధంగా ఇస్తారని తెలిపారు. అయితే పిల్లలకు అందించే ముందు అర్హత, మోతాదు, భద్రత వంటి అంశాలపై అర్హత కలిగిన వైద్యుల సలహా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ వార్డు మెంబర్ రక్తం జంగం గౌడ్ హాజరయ్యారు. ఆయనతో పాటు బస్తీవాసులు, స్థానికులు, తదితరులు పాల్గొనీ. పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించే ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని పలువురు అభిప్రాయపడ్డారు.

పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం లో చురుగ్గా31 వ డివిజన్ కాంగ్రెస్ శ్రేణులు..

మామిండ్ల సురేష్

31వ డివిజన్ ఎమ్మెల్సీ ఇన్చార్జి,డిసిసి సభ్యులు హన్మకొండలి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,(లోకల్ గైడ్ న్యూస్) : పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రాం రెడ్డి ఆదేశాల మేరకు పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు 31 డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మామిండ్ల రాజు డివిజన్ అధ్యక్షులు సత్తు రమేష్ డివిజన్ ఎమ్మెల్సీ ఇంచార్జ్ మామిండ్ల సురేష్ , అర్హులైన ప్రతి ఎమ్మెల్సీ ఇంటికి వెళ్లి ఓటు నమోదు చేసుకోవాలని కోరడం జరిగింది. .. ఈ కార్యక్రమంలో కనుకుంట్ల కృష్ణ, మంద సునీల్, శీలం శ్రీనివాస్, బొల్లం పున్నం చందర్, కాయిత అనిల్, పిండి మహేష్, పిన్నింటి మధు, కోరిగొప్పల సంజయ్, వస్కుల వినయ్, రాసమల్ల సతీష్, ఆరెళ్ళ అభిలాష్ , పిండి హరీష్ ,వెల్దండి శంకర్, సంతోష్ , మాచర్ల అనిల్ ,సీనియర్ నాయకులు బూత్ ఇన్చార్జులు కాంగ్రెస్ శ్రేణులు పాలుగొన్నారు.

పోగుట్టుకున్న మూడు మొబైల్ ఫోన్ లు రికవరీ...

ఎస్ ఐ మహేందర్ రెడ్డి...



నారాయణ పేట నవంబర్ 1: మగనూరు మండలం లోని వివిధ గ్రామాలలో పోగొట్టుకున్న మూడు మొబైల్ ఫోన్ లను సి ఇ ఐ ఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసినట్లు మగనూరు ఎస్ ఐ మహేందర్ రెడ్డి తెలిపా రు, రికవరీ చేసినటువంటి మొబైల్ ను ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో బాధితుడు కొత్తపల్లి గ్రామా నికి చెందిన గుడి గుడి అనిల్ కుమార్ కు అందజే శారు, పోగుట్టుకపోయినా ఫోన్ తిరిగి దక్కినందుకు బాధితుడు అనిల్ సంతోషం వ్యక్తం చేశారు, పోలీస్ లకు కృతజ్ఞతలు తెలిపారు,

అన్నప్రాసనలో ఆశీస్సులు.. గృహప్రవేశంలో అభినందనలు.. ఇమ్మడి తిరుపతిరావు

చిన్నారి ఆర్యకు ఆశీస్సులు.. నరేష్ దంపతులకు శుభాకాంక్షలు



కారేపల్లి, నవంబర్ 1 (లోకల్ గైడ్ న్యూస్): కారేపల్లి మండలంలో నిర్వహించిన అన్నప్రాసన, నూతన గృహప్రవేశ వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. శుభకార్యాలకు హాజరై చిన్నారిని ఆశీర్వదించడంతో పాటు నూతన గృహ యజమానులను అభినందించి తన ఆత్మీయతను చాటుకున్నారు. కారేపల్లి యూత్ లీడర్ గడ్డం దిలీప్ కుమారుడు ఆర్య అన్నప్రాసన వేడుకలో ఇమ్మడి తిరుపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారి ఆర్యను ఆశీర్వదించి, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. చిన్నారి ఉజ్వల భవిష్యత్తును కోరుకుంటూ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఉపాధ్యాయుడు కేలోతు నరేష్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన ఇమ్మడి తిరుపతిరావు, నరేష్ దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన గృహంలో వారు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి ఆనందంలో పాలుపంచుకున్నారు.

శుభకార్యాల్లో పాల్గొంటూ ఆత్మీయతను చాటుకున్న ఇమ్మడి

ప్రజలతో సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తూ, వారి కుటుంబాల్లో జరిగే శుభకార్యాలకు హాజరై సంతోషాన్ని పంచుకోవడం ద్వారా ఇమ్మడి తిరుపతిరావు తన ఆత్మీయతను చాటుకున్నారు. చిన్నారులను ఆశీర్వదించడం, నూతన జీవితానికి అడుగులు వేస్తున్న కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేయడం వంటి కార్యక్రమాల ద్వారా స్థానిక నాయకులు, ప్రజలతో సత్సంబంధాలను కొనసాగించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు, ఆవుల సాగర్, బండారి నాగేశ్వరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకపల్లి రెండెప్ప

రాంచంద్రాపూర్ బస్టాండ్ ముందు భారీ గుంత ఆదమరిస్తే అంతే సంగతి..

ప్రజా వానిలో పిర్యాదు చేసిన పలితం శూన్యం..

టీఆర్పీ పి కొండుర్గ్ మండల అధ్యక్షులు దర్గా వెంకటేష్..



లోకల్ గైడ్ న్యూస్ 01 కొండుర్గ్ : కొండుర్గ్ మండల లోని పులుసు మామిడి గ్రామ పంచాయతీ పరిధిలో గల రాంచంద్రాపూర్ లో షాద్ నగర్ నుండి పరిగి వైపు వెళ్ళేరోడ్డు లో బస్టాండ్ ముందు వర్షాలకు రోడ్ కోసుకొనిపోయి పెద్ద గుంత ఏర్పడి నెలలు గడుస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకునే వారే లేరు వాహనదారులు అదుపు తప్పితే ప్రాణాలకు ప్రమాదం ఉన్నది. మరొక్క ప్రమాదం హనుమాన్ దేవాలయం ముందు రెండూ వైపులా గుంతలు పడడం వలన ప్రమాదం పొంచి ఉన్నందున ఇట్టి గుంతలు పూడ్చ గలరని గతంలో ప్రజావాణి లో పిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరం కొండుర్గ్ లో తరచూ రోడ్ ప్రమాదాలు జరిగి నిండు ప్రాణాన్ని కోల్పోయిన ఘటన ప్రతి నిత్యం చేస్తున్నాం.ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గుంతలు పూడ్చి ప్రజల ప్రాణాలు కాపాడాలని మీడియా ద్వారా కోరారు.

ఆలయ అభివృద్ధికి రూ.2 లక్షల విరాళం..

మహా యాగంలో పాల్గొన్న సుంకిరెడ్డి

ముద్విన్ ఆలయానికి ఆర్థిక సహాయం.. చల్లంపల్లిలో శ్రీ లక్ష్మీ సుదర్శన మహా యాగానికి హాజరు





లోకల్ గైడ్ ఆమనగల్లు : కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామంలో కొలువైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో రేకుల షెడ్ నిర్మాణానికి ఈ విరాళాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సందర్శించిన ఆయనకు కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధి పనుల గురించి వివరించి, రేకుల షెడ్ నిర్మాణానికి సహకరించాలని కోరారు. వెంటనే స్పందించిన సుంకిరెడ్డి రూ.2 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాలు ప్రజల విశ్వాసానికి, ఆధ్యాత్మిక జీవనానికి ప్రతీకలని, ఆలయాల అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు తన వంతు సహకారం అందించడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ఆయన అందించిన సహకారంపై ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కడ్తాల్ మండలం చల్లంపల్లి గ్రామంలో మంతపురం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ లక్ష్మీ సుదర్శన మహా యాగానికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. శ్రీ లక్ష్మీ సుదర్శన మహా యాగం వంటి పవిత్ర కార్యక్రమాలు లోకకల్యాణం, ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను ఆకాంక్షిస్తూ నిర్వహించడం విశేషమన్నారు. ఆధ్యాత్మిక చింతన మానసిక ప్రశాంతతను అందించడంతో పాటు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ముద్విన్ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొగాకు సంధ్య వెంకటేష్, వార్డు సభ్యులు ఈర్లపల్లి మల్లేష్, రాశిక శ్రీను, మంకాల శ్రీను, సంధూరి కృష్ణ, సీనియర్ నాయకులు కావటి జంగయ్య యాదవ్, జంగం శ్రీను, పొగాకు వినోద్, నక్కపోతు మధు, ఏదుల వెంకటేష్, సురేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు. చల్లంపల్లి కార్యక్రమంలో ఆధ్యాత్మిక గురువు బ్రహ్మశ్రీ డాక్టర్ బమ్మిడిపాటి రవికృష్ణ శర్మ, వేద పండితులు, గ్రామ పెద్దలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా తిరుపతి రెడ్డి, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, తల్లోజు రఘు, గుర్క శివ తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు లో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో ఓటరు నమోదుకు హాజరైన పట్టభద్రులు





లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 1: కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్ పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ ఆమనగల్లు మండల ఇన్‌చార్జి ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పట్టభద్రులు పెద్ద సంఖ్యలో హాజరై తమ ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్సీ ఇన్‌చార్జి రజిని సాయిచంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పట్టభద్రులు ఓటరు నమోదుపై ఆసక్తి చూపడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, పుల్లారెడ్డి అనూష, శ్రీశైలం, ఏనమల్ల రమేష్, సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు శ్రీను నాయక్, సైదులు గౌడ్, కంబాలపల్లి రమేష్, జంతుక కిరణ్, గుజ్జరి గోపి, ప్రశాంత్ నాయక్, పంతు నాయక్, సాలెయ్య, బండగల చందు, అశ్విన్, కొమ్ము కిరణ్, కొప్ప మహేష్, శ్రీకాంత్, సురిగి మల్ల శేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు మండలంలో ఎండిన పంటల పరిశీలనకు వ్యవసాయ శాఖ షెడ్యూల్ విడుదల

కరువు మండలంగా ప్రకటించిన నేపథ్యంలో

నవంబర్ 2 నుంచి 7 వరకు పంటల పరిశీలన

రైతులు తమ గ్రామాల్లో అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలి --

మండల వ్యవసాయ అధికారి పి. శ్రీనివాస్ గౌడ్



లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 1: ఆమనగల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించిన నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ అధికారులు ఎండిపోయిన పంటల వివరాల సేకరణకు షెడ్యూల్ విడుదల చేశారు. నవంబర్ 2 నుంచి 7 వరకు ఆయా గ్రామాల్లో పంట పొలాలను పరిశీలించి, ఎండిపోయిన పంటలు, రైతుల వివరాలను సేకరించనున్నారు. ఈ మేరకు మండల వ్యవసాయ అధికారి పి. శ్రీనివాస్ గౌడ్ రైతులకు, గ్రామ సర్పంచులకు విజ్ఞప్తి చేశారు. నిర్ణయించిన తేదీల్లో రైతులు తమ గ్రామాల్లో అందుబాటులో ఉండి వ్యవసాయ శాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు. గ్రామ సర్పంచులు పరిశీలనకు ఒక రోజు ముందుగా గ్రామంలో చాటింపు వేయించి రైతులకు సమాచారం అందించాలని సూచించారు. గ్రామాల వారీగా పంటల పరిశీలన షెడ్యూల్ గ్రామంపరిశీలన తేదీలు కోనాపూర్నవంబర్ 2, 3 షెట్టిపల్లినవంబర్ 2, 3 పోలేపల్లి, కొత్తకుంట తండా నవంబర్ 2, 3 జంగారెడ్డిపల్లి, సంకనిపల్లినవంబర్ 3 వితాయిపల్లినవంబర్ 4, 5 ఆకుతోటపల్లినవంబర్ 4, 5 సింగంపల్లినవంబర్ 4, 5 మంగళపల్లినవంబర్ 4చింతలపలినవంబర్ 5 రాంనుంతలనవంబర్ 6, 7 సీతారాంనగర్ తండా నవంబర్ 6, 7 చెన్నంపల్లినవంబర్ 6, 7మేడిగడ్డ, ఆమనగల్ నవంబర్ 6 శంకర్‌కొండ, మూర్తుజాపల్లి నవంబర్ 7 వివరాలకు సంప్రదించాల్సిన వ్యవసాయ విస్తరణ అధికారులు నికిత, ఆమనగల్లు క్లస్టర్: 6305920207 మీనాక్షి, రాంనుంతల క్లస్టర్: 6305920210 భూదేవి, ఆకుతోటపల్లి క్లస్టర్: 6305920208 ప్రభావతి, పోలేపల్లి క్లస్టర్: 6305920209 రైతులు పంటల పరిశీలనకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం తమ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి పి. శ్రీనివాస్ గౌడ్ సూచించారు.

షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యంతో తల్లీబిడ్డ మృతి చాలా బాధాకరం.

సీసీ టీవీ పుట్టేజి ఆధారంగా నిజాలను నిగ్గుతెల్చాలి

ఆసమయంలో ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్, స్టాఫ్ నర్స్ అటెండర్లు ,ఉన్నారు..,



లోకల్ గైడ్ న్యూస్ 01 కొండుర్గ్ : అమ్మో సర్కారు దవాఖాన ఆ పేర్లు వింటుంటే ,ప్రాణాలు పక్క పోతాయని జనాలు భయ బ్రాంతులకు లోనవుతున్నారు రంగారెడి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గం లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో డాక్టర్ల వైఫల్యం వల్ల పేద రోగులు వరుస మరణాలు సమాజ్యమలో ఒకరకమైన ఆలోచనకు ఆజ్యం పోస్తోంది,దళిత ప్రజా సంఘం నాయకు మీరపురం వెంకయ్య మీడియాతో మాట్లాడుతూ షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి, ఘటనపైపూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేస్తున్నారు కొందుర్గ్ మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన గర్భిణీ రాధ (భర్త రమేష్) ప్రసవం కోసం 30 వ ఉదయం 11 గంటలకు ఆసుపత్రికి వచ్చారు.బాధిత కుటుంబ సభ్యుల ఆరోపణ ప్రకారం:ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆసుపత్రిలో ఒక్క గైనకాలజిస్ట్ వైద్యుడు కూడా డ్యూటీలో లేరు. నలుగురు గైనకాలజిస్టులు, నలుగురు అనస్థీషియా వైద్యులు ఉన్నారని చెబుతున్నా,సమయానికి అందుబాటులో లేరని ఆరోపణ డెలివరీ సమయంలో డ్యూటీ డాక్టర్,స్టాఫ్ నర్స్ తో పాటు అటెండర్లు,ఆయాలు మాత్రమే ఉన్నారని,వారే డెలివరీ చేసినట్లుగా కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. సాయంత్రం 5 గంటల సమయంలో వెంటనే వేరే ఆసుపత్రికి తీసుకెళ్లాలని చెప్పేసరికి తల్లితో పాటు కడుపులోని శిశువు కూడా ఆసుపత్రిలోనే మృతి చెందారని భర్త రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు...

మా డిమాండ్లు... :

ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, జిలా వైద్య ఉన్నతాధికారులువిచారణకు ఆదేశించాలి.సీసీటీవీ ఫుటేజీని,డ్యూటీ చార్టును పరిశీలించి,ఆ రోజు డ్యూటీలో ఎవరు ఉన్నారో బయటపెట్టాలి.బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి, ప్రభుత్వ పరంగా ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి.షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు గైనకాలజిస్టులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి.వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోతే, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిస్తునామనీ మీడియాకు తెలిపారు ...

ఢిల్లీ లోని రాంలీలా మైదానంలో షాద్ నగర్ కాంగ్రెస్ శ్రేణుల నిరసన..

సర్' పేరిట ప్రజాస్వామ్య హత్య --

కేంద్రం కుట్రలను తిప్పికొడతాం

13 కోట్ల ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ ఆగ్రహజ్వాల..

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి

షాద్‌నగర్ నుండి ఎమ్మెల్యే శంకరన్న ఆధ్వర్యంలో

పెద్దఎత్తున కాంగ్రెస్ నాయకులు

ఢిల్లీలో ధర్నాలో పాల్గొన్నారు!

ప్రజాస్వామ్యం అమ్మకానికి లేదు --

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ గద్దె దిగాల్సిందే..

ఢిల్లీ లోఎమ్మెల్యే శంకరన్న తోలిలి

కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ నాయకులు

బొట్టు శ్రీను..



లోకల్ గైడ్ న్యూస్ 01 కొండుర్గ్ : జాతీయ కాంగ్రెస్ అధిష్టానం ముందుగానే పిలుపునిచ్చిన విధంగా దేశంలోని అన్ని మిత్ర పక్షాలతో కలిసి పార్లమెంటరీ ప్రతిపక్షనేత , రాహుల్ గాంధీ,జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,లతో కలిసి 01 నవంబర్ నా రాంలీలా మైదానంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం సర్ పేరుతో చేస్తోన్న ఓట్ల తొలగింపు ప్రక్రియలను వెంటనే అప్పాలని బారి నిరసన కార్యక్రమం నిర్వహించారు..ఈకార్యక్రమానికి రంగారెడి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యే శంకరన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనారు భారత అత్యున్నత రాజ్యాంగం దేశ పౌరులకు కల్పించిన ప్రాథమిక ఓటు హక్కును తీవ్రంగా హరించేలా కేంద్ర ప్రభుత్వం,ఎన్నికల కమిషన్ కుట్రపూరితంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో విఫలమై, కోట్ల మంది ఓట్లను హరిస్తున్న ముఖ్య ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకులు పట్టుబట్టారు కొందుర్గ్.మండల పార్టీ పెద్దల ఆదేశాల మేరకు డిల్లీ లోని రాంలీలా మైదానంలో పెద్ద సంఖ్యలో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. 140 కోట్ల జనాభాలో 13 కోట్లు ఓట్లు తొలగిస్తారా?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... "దేశంలోని 140 కోట్ల జనాభాలో ఏకంగా 13 కోట్ల మంది ఓటు హక్కును అన్యాయంగా రద్దు చేయడం ప్రజాస్వామ్యాన్ని తీవ్రంగా తుంగలో తొక్కడమే. కేంద్ర ప్రభుత్వం,ఎన్నికల కమిషన్ కుమ్మక్కై పేదలు, దళితులు, గిరిజనులు, మైనార్టీల ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగించడం దారుణం. ఓటు హక్కు రాజ్యాంగం ఇచ్చిన హక్కు, దానిని కాలరాసే అధికారం ఎవరికీ లేదు. ప్రజాస్వామ్యం అమ్మకానికి లేదు కేంద్రం వెంటనే సర్ ప్రక్రియను రద్దు చేయకపోతే దేశవ్యాప్తంగా పోరాటాలను ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకరన్న రంగారెడ్డి జిల్లా ఎస్సెసెల్ నాయకులు బొట్టు శ్రీను ఇంకా పార్టీ శ్రేణులు వివిధ గ్రామాల సర్పంచ్ లు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు..

ముల్లకత్వ ఎస్టీపీ వద్ద గ్రీన్ ట్యాంకర్ సేవలు ప్రారంభం

మంచినీటి వినియోగాన్ని తగ్గించి, శుద్ధి చేసిన మురుగునీటిని సద్వినియోగం

చేసుకోవాలి: సిఎంసి కమిషనర్ సృజన



సైబరాబాద్, నవంబర్ 01 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ: నీటి సంరక్షణను ప్రోత్సహించడం, శుద్ధి చేసిన మురుగునీటిని తిరిగి వినియోగంలోకి తీసుకురావడమే లక్ష్యంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ ముల్లకత్వ మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్ టిపి) వద్ద గ్రీన్ ట్యాంకర్ సేవలను ప్రారంభించారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు, అర్బన్ బయోడైవర్సిటీ విభాగాల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. సైబరాబాద్ పరిధిలోని పార్కులు, తోటలు, ల్యాండ్‌స్కేపింగ్, పచ్చదనం పెంపకం తదితర తాగునీరు అవసరం లేని పనులకు శుద్ధి చేసిన మురుగునీటిని వినియోగించడాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. యుప్రజలు, నివాస సంక్షేమ సంఘాలు (ఆర్ డబ్ల్యూఎస్), విద్యాసంస్థలు, వాణిజ్య సంస్థలు తమ అవసరాలకు అనుగుణంగా శుద్ధి చేసిన ఎస్టీపీ నీటిని పొందేందుకు ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్ "155313" కు ఫోన్ చేసి గ్రీన్ ట్యాంకర్లను బుక్ చేసుకోవచ్చని సూచించారు. ఈ నీటిని గార్డెనింగ్, ల్యాండ్‌స్కేపింగ్, నిర్మాణ పనులు, అనుమతించబడిన ఇతర అవసరాలకు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుని భవిష్యత్తులో నీటి లభ్యతపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ మంచినీటి వనరులను సంరక్షించాలని కమిషనర్ సూచించారు. తోటల పెంపకం, పచ్చదనం నిర్వహణ, నిర్మాణ పనుల వంటి అవసరాలకు శుద్ధి చేసిన మురుగునీటిని వినియోగిస్తూ, తాగునీటిని అనవసరంగా వృథా చేయకుండా పొదుపు చేయాలని విజ్ఞప్తి చేశారు. మురుగునీటి పునర్వినియోగాన్ని పెంచడం, మంచినీటి వనరులపై ఆధారపడటాన్ని తగ్గించడం, పట్టణ పచ్చదనాన్ని అభివృద్ధి చేయడం ద్వారా స్థిరమైన నీటి నిర్వహణకు గ్రీన్ ట్యాంకర్ సేవలు దోహదపడతాయని అధికారులు పేర్కొన్నారు.

భూగర్భ జలాల సంరక్షణకు ఎస్టీపీ శుద్ధి నీటి పునర్వినియోగం

గ్రీన్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా ప్రారంభించిన జలమండలి

సైబరాబాద్, నవంబర్ 01 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : నగరంలో భూగర్భ జలాల సంరక్షణ, నీటి వనరుల సమర్థ వినియోగం లక్ష్యంగా ఎస్టీపీ (మురుగునీటి శుద్ధి కేంద్రాలు) ద్వారా శుద్ధి చేసిన నీటి పునర్వినియోగానికి జలమండలి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా యూబీడీ పనుల కోసం ముల్లకత్వ ఎస్టీపీ వద్ద గ్రీన్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఎంసి కమిషనర్ సృజన, జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మందల సంతోష్, జనరల్ మేనేజర్ (ఓఅండ్ఎం) హరీష్ శంకర్, ఎస్టీపీ జనరల్ మేనేజర్ తిప్పన్న, యూబీడీ డైరెక్టర్లు, యూబీడీ బృందం పాల్గొన్నారు. తొలిరోజు 10 కిలోలీటర్ల నీటిని గ్రీన్ ట్యాంకర్ల ద్వారా సరఫరా చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్ 1 నుంచి బల్క్ నీటి వినియోగదారులు తోటల పెంపకం, చెట్లకు నీరు పోయడం, నిర్మాణ పనులు, జీహెచ్ఎంసీ నిర్వహణ పనులకు భూగర్భ జలాలకు బదులుగా ఎస్టీపీ శుద్ధి చేసిన నీటినే వినియోగించాలి. ముల్లకత్వ ఎస్టీపీ రోజుకు 20 ఎంఎల్‌డీ శుద్ధి సామర్థ్యం కలిగి ఉండగా, కాజాకుంట, కోకాపేట్ ఎస్టీపీలు ఒక్కొక్కటి 20 ఎంఎల్‌డీ సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. దుర్గం చెరువు వద్ద రెండు యూనిట్ల ద్వారా 12 ఎంఎల్‌డీ నీటిని శుద్ధి చేస్తున్నారు. కాజాగూడ, నల్లగండ్ల, మియాపూర్, లింగంపల్లి, వెన్నెలగడ్డ ప్రాంతాల ఎస్టీపీల నుంచి కూడా శుద్ధి చేసిన నీటిని అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఈ నీటిని నిర్మాణ రంగం, పరిశ్రమలు, మెట్రో రైలు, రైల్వేలు, వాహనాల శుభ్రత, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల నిర్వహణకు వినియోగించుకోవచ్చు. బల్క్ వినియోగదారులు జలమండలి మొబైల్ యాప్ ద్వారా లేదా 15533 నంబర్‌కు ఫోన్ చేసి నీటిని బుక్ చేసుకోవచ్చు. అయితే ఈ నీటిని తాగడానికి, స్నానానికి, ఇతర గృహావసరాలకు వినియోగించరాదని, ప్రత్యేక సంపులు, పైపులైన్లు ఏర్పాటు చేసుకోవాలని అధికారులు సూచించారు. భూగర్భ జలాలపై ఒత్తిడి తగ్గించి భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడేందుకు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, నిర్మాణ సంస్థలు ఈ కార్యక్రమానికి సహకరించాలని జలమండలి విజ్ఞప్తి చేసింది.

కొమురం భీం విగ్రహాన్ని ఆవిష్కరించిన మంచిర్యాల ఎమ్మెల్యే....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : దండేపల్లి మండల కేంద్రంలోని అంగడి బజార్ వద్ద నిజాం నవాబు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో పోరాడి,ఆదివాసీల హక్కుల కోసం తన ప్రాణాలను అర్పించిన ఆదివాసీ వీరుడు,అమరవీరుడు కొమురం భీం విగ్రహాన్ని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఉట్నూర్ ఐటీడీఏ పీఓ మంద మకరందు లతో కలిసి మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఆదివాసీల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని,ఆదివాసీలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అహర్నిషలు కృషి చేస్తుందని అన్నారు.విద్య,వైద్యం,ఉపాధి కల్పన దిశగా పలు పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు.ఆదివాసులు విద్యపై దృష్టి సారించి తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు.ఆదివాసీలతో తనకు 50సంవత్సరాల అనుబంధం ఉందని పేర్కొన్నారు.అనాడు ఆదివాసులకు తాను అండగా నిలిచినప్పుడు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉట్నూర్ పోలీస్ స్టేషన్ లో 38కేసులు పెట్టారని అన్నారు.అయినా కూడా ఆదివాసుల హక్కుల కోసం పోరాడాను అని తెలిపారు.అనంతరం ఆదివాసీ నాయకులు మాట్లాడుతు దండేపల్లి లో కొమురం భీం విగ్రహాన్ని పెట్టాలనుకున్న తమ 20ఏండ్ల కళ్లను నెరవేర్చినందుకు ఎమ్మెల్యేకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా దండేపల్లి మండలంలోని గుడిరేవు గ్రామంలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ పద్మల్ పురి కాకో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ,డిసిపి భాస్కర్,ఆసిఫాబాద్ జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్,టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ,ఆదివాసీ నాయకులు పెంద్రం గోపి,కోవ దౌల్తరావు,పెంద్రం శ్రీనివాస్,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు తూముల నరేష్,గడ్డం త్రిమూర్తి,సింగిల్ విండో చైర్మన్లు నాగభూషణం,ముత్యాల శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ఎడిటర్: చంద్రమౌళి రాంపల్లి బ్విభాషా దినపత్రిక
www.localguidenews.com

ఆరోగ్యకరమైన కణాలకు నష్టం తగ్గేలా.. భారత శాస్త్రవేత్తల అద్భుత ఆవిష్కరణ

భారత శాస్త్రవేత్తలు ఆర్‌కే-251 క్యాన్సర్ ఔషధం

క్యాన్సర్ కణాల్లోనే క్రియాశీలమయ్యేలా రూపకల్పన

ఆరోగ్యకరమైన కణాలపై ప్రభావం తగ్గించే లక్ష్యం

ట్రిపుల్-నెగెటివ్ రొమ్ము క్యాన్సర్‌పై మంచి ఫలితాలు

జీబ్రాఫిష్ పరీక్షల్లో లేని స్పష్టమైన విషపూరిత ప్రభావాలు



క్యాన్సర్ చికిత్సలో మరింత కచ్చితత్వం సాధించే దిశగా భారత శాస్త్రవేత్తలు కీలక ముందడుగు వేశారు. కణితి కణాల్లోనే క్రియాశీలమయ్యేలా రూపొందించిన 'స్మార్ట్' క్యాన్సర్ ఔషధాన్ని అభివృద్ధి చేశారు. ఆరోగ్యకరమైన కణాలపై ప్రభావాన్ని తగ్గించేలా ఈ మందును రూపొందించారు. ఈ పరిశోధనకు 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ' (ఐఏఎస్ఎస్‌టీ) శాస్త్రవేత్త డాక్టర్ అసిస్ బాలా నేతృత్వం వహించారు. ఐఐటీ గువాహటి శాస్త్రవేత్త డాక్టర్ కె.పీ. భబక్ సహకరించారు. కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో ఐఏఎస్ఎస్‌టీ పనిచేస్తోంది. ఆర్‌కే-251గా పిలుస్తున్న ఈ ఔషధం సాధారణ కణజాలంలో పెద్దగా క్రియాశీలంగా ఉండదు. క్యాన్సర్ కణాల్లోకి వెళ్లిన తర్వాత మాత్రం పనిచేయడం మొదలుపెడుతుంది. సాధారణ క్యాన్సర్ చికిత్సల్లో కణితి కణాలతో పాటు ఆరోగ్యకరమైన కణాలు కూడా దెబ్బతినే అవకాశం ఉంటుంది. దీంతో పలు దుష్ప్రభావాలు ఎదురవుతాయి. క్యాన్సర్ కణాల్లో సాధారణ కణాల కంటే రియాక్టివ్ ఆక్సిజన్ స్పీషీస్ (ఆర్ఓఎస్) స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. ఇదే వ్యత్యాసాన్ని ఆర్‌కే-251లో శాస్త్రవేత్తలు ఉపయోగించారు. క్యాన్సర్ కణంలోకి మందు చేరినప్పుడు అధిక ఆర్ఓఎస్ స్థాయిలు ఔషధాన్ని క్రియాశీలం చేస్తాయి. ఆర్‌కే-251 క్రియాశీలమైన తర్వాత ఎన్‌బీడీహెక్సీ అనే శక్తిమంతమైన క్యాన్సర్ నిరోధక పదార్థాన్ని విడుదల చేస్తుంది. ఇది కొన్ని క్యాన్సర్ కణాల మనుగడకు, చికిత్సను తట్టుకునే సామర్థ్యానికి కీలకమైన ప్రొటీన్లను లక్ష్యంగా చేసుకుంటుంది. దీంతో ఆరోగ్యకరమైన కణాలకు నష్టం తగ్గిస్తూ క్యాన్సర్ కణాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రయోగశాల పరీక్షల్లో ట్రిపుల్-నెగెటివ్ రొమ్ము క్యాన్సర్ కణాలపై ఆర్‌కే-251 మంచి ప్రభావం చూపింది. ఆరోగ్యకరమైన కణాలపై మాత్రం ప్రభావం చాలా తక్కువగా కనిపించింది. జీబ్రాఫిష్ పిండాలపై నిర్వహించిన పరీక్షల్లోనూ స్పష్టమైన విషపూరిత ప్రభావాలు కనిపించలేదు. అయితే ఆర్‌కే-251 ఇంకా ప్రయోగశాల దశలోనే ఉంది. ఇది ప్రస్తుతం రోగులకు అందుబాటులో లేదు. మనుషులపై ఉపయోగించే ముందు మరిన్ని భద్రతా పరీక్షలు, ప్రయోగశాల అధ్యయనాలు, క్లినికల్ ట్రయల్స్ అవసరం.

చిన్నారుల మందులపై కేంద్రం కీలక ఆదేశాలు.. నాలుగేళ్లలోపు పిల్లలకు ఆ మెడిసిన్ వాడొద్దు!

నాలుగేళ్ల లోపు చిన్నారులకు కొన్ని మందులపై కేంద్రం ఆంక్షలు

క్లోర్‌ఫెనిరమైన్, ఫినైల్‌ఫ్రైన్ ఉన్న ఎఫ్‌డీసీ మందులకు ఇది వర్తింపు

మందుల లేబుల్‌పై హెచ్చరిక తప్పనిసరిగా ముద్రించాలని ఆదేశం

నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం



ఈ మందుల తయారీ, అమ్మకాలు, పంపిణీపై పరిమితులు

చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నాలుగేళ్ల లోపు చిన్నారులకు క్లోర్‌ఫెనిరమైన్ మలేట్, ఫినైల్‌ఫ్రైన్ హైడ్రోక్లోరైడ్‌తో కూడిన ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ (ఎఫ్‌డీసీ) ఔషధాల వాడకంపై కేంద్రం ఆంక్షలు విధించింది. ఈ ఔషధాల తయారీ, విక్రయాలు, పంపిణీని పరిమితం చేస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది. సాధారణంగా జలుబు, దగ్గు, అలర్జీ వంటి సమస్యల నివారణకు వాడే ఔషధాలలో ఈ కాంబినేషన్‌ను వినియోగిస్తారు. ఇకపై ఈ మందుల లేబుల్స్, ప్యాకేజీలపై "ఈ ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్‌ను నాలుగేళ్ల లోపు పిల్లలకు ఇవ్వరాదు" అనే హెచ్చరికను తప్పనిసరిగా ముద్రించాలని ఔషధ తయారీ సంస్థలను ప్రభుత్వం ఆదేశించింది. నిపుణుల కమిటీ, డ్రగ్స్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డ్ (డీటీఏబీ) చేసిన సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. గతంలో 2025 ఏప్రిల్ 15న ఈ సమ్మేళనాలు కలిగిన కొన్ని ఎఫ్‌డీసీ మందులపై మాత్రమే ప్రభుత్వం ఇలాంటి ఆంక్షలు విధించగా, తాజా ఉత్తర్వుల ద్వారా ఈ నిబంధనను అన్ని రకాల ఫార్ములేషన్లకు వర్తింపజేసింది. నాలుగేళ్ల లోపు చిన్నారులపై ఈ మందులు ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని, వీటికి బదులుగా సురక్షితమైన ప్రత్యామ్నాయ ఔషధాలు అందుబాటులో ఉన్నాయని నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్-1940లోని సెక్షన్ 26ఏ కింద కేంద్ర ప్రభుత్వం ఈ నోటిఫికేషన్‌ను జారీ చేసింది.



ప్లాస్టిక్ స్టూల్ మధ్యలో రంధ్రం ఎందుకు ఉంటుంది?



స్టూల్స్ అతుక్కోకుండా గాలి బయటకు వెళ్లేందుకు రంధ్రం

నీరు నిల్వ కాకుండా ఉపయోగం

తయారీలో ప్లాస్టిక్ సమానంగా చల్లబడేందుకు సహాయం

ప్లాస్టిక్ వినియోగం, తయారీ ఖర్చు తగ్గింపు

స్టూల్ డిజైన్, బరువు పంపిణీలోనూ పాత్ర

దుకాణాల్లో, హోటళ్లలో, ఫంక్షన్లలో ప్లాస్టిక్ స్టూల్స్ కనిపించడం సర్వ సాధారణం. అయితే వాటి మధ్యలో ఉండే చిన్న రంధ్రం ఎందుకు ఉంటుందో ఎప్పుడైనా ఆలోచించారా? అది కేవలం స్టూల్‌ను పట్టుకుని తీసుకెళ్లడానికి లేదా డిజైన్ కోసమే కాదట. దాని వెనుక పలు ప్రయోజనాలు ఉన్నాయి.

ఒకదానిపై ఒకటి పెట్టినప్పుడు

ప్లాస్టిక్ స్టూల్స్‌ను స్థలం ఆదా చేసేందుకు ఒకదానిపై ఒకటి పేర్చుతుంటారు. ఇలా చేసినప్పుడు వాటి మధ్య గాలి చిక్కుకొని సక్షన్ లేదా వాక్యూమ్ ప్రభావం ఏర్పడే అవకాశం ఉంటుంది. దీంతో స్టూల్స్‌ను విడదీయడం కష్టమవుతుంది. మధ్యలోని రంధ్రం ద్వారా గాలి బయటకు వెళ్లి, ఈ సమస్య తగ్గుతుంది.

తయారీ ప్రక్రియలోనూ ఉపయోగమే..

ప్లాస్టిక్ స్టూల్స్‌ను సాధారణంగా ఇంజెక్షన్ మోల్డింగ్ పద్ధతిలో తయారు చేస్తారు. పెద్ద మొత్తంలో ప్లాస్టిక్ ఒకేచోట ఉండటం వల్ల చల్లబడే సమయంలో అసమానతలు ఏర్పడి, వంకరలు లేదా ఇతర లోపాలు రావచ్చు. అందుకే రంధ్రాలు, మందంతో ఉన్న భాగాలు, బలాన్ని పెంచే రిబ్స్‌ను డిజైన్‌లో ఉపయోగిస్తారు.

నీరు నిల్వ కాకుండా డ్రైనేజీ..

బయట, బాత్రూమ్‌లో లేదా శుభ్రం చేసే సమయంలో స్టూల్‌పై నీరు నిలిచిపోవచ్చు. మధ్యలోని రంధ్రం ద్వారా నీరు బయటకు వెళ్లిపోతుంది. దీంతో స్టూల్‌ను కడగడం, ఆరబెట్టడం కూడా సులభమవుతుంది.

ఖర్చు తగ్గింపు

ప్లాస్టిక్ స్టూల్స్‌ను భారీ సంఖ్యలో తయారు చేస్తారు. ఒక్కో స్టూల్‌లో కొద్దిపాటి ప్లాస్టిక్‌ను తగ్గించినా, పెద్ద ఎత్తున ఉత్పత్తి చేసే సమయంలో గణనీయమైన ముడిసరుకు, తయారీ ఖర్చు ఆదా అవుతుంది. అవసరం లేని చోట ప్లాస్టిక్‌ను తొలగిస్తూ, మిగతా డిజైన్ ద్వారా తగిన బలాన్ని అందించేలా తయారు చేస్తారు.

బలానికి కూడా డిజైన్ పాత్ర

మధ్యలో రంధ్రం ఉండటం వల్ల ప్రతి స్టూల్ ఆటోమేటిక్‌గా మరింత బలంగా మారుతుందని చెప్పలేం. స్టూల్ ఆకారం, ప్లాస్టిక్ మందం, సపోర్టింగ్ రిబ్స్ వంటి అంశాలు బరువును ఎలా పంపిణీ చేస్తాయన్నదే ముఖ్యమైన విషయం. అంటే రంధ్రం పరిమాణం, స్టూల్ మొత్తం డిజైన్‌ను బట్టి దాని నిర్మాణపరమైన ప్రయోజనం ఉంటుంది.

తిన్నది వంటపట్టడం లేదా?

రోజూ ఇలా చేయండి!

ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ కోసం నిపుణులు సూచిస్తున్న సాధారణ అలవాట్లు


ఆహారాన్ని నెమ్మదిగా, బాగా నమిలి తినాలి

భోజనానికి, నిద్రకు మధ్య కనీసం రెండు గంటల విరామం అవసరం

తిన్న వెంటనే కాసేపు నెమ్మదిగా నడవడం జీర్ణక్రియకు మేలు

తగినంత నీరు తాగడం, మితంగా తినడం చాలా ముఖ్యం

ఇళ్లలో, ఆఫీసుల్లో, ప్రయాణాల్లో ఎక్కడైనా ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ కోసం నిపుణులు సూచిస్తున్న సాధారణ అలవాట్లు ఇవే. ఇవి పాటిస్తే జీర్ణ సమస్యలు దూరమవుతాయి.



ఇళ్లలో, ఆఫీసుల్లో, ప్రయాణాల్లో ఎక్కడైనా ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ కోసం నిపుణులు సూచిస్తున్న సాధారణ అలవాట్లు ఇవే. ఇవి పాటిస్తే జీర్ణ సమస్యలు దూరమవుతాయి.

1. నెమ్మదిగా నమిలి తినడం


జీర్ణప్రక్రియ కడుపులో కాదు, నోట్లోనే మొదలవుతుంది. ఆహారాన్ని ఎంత బాగా నమిలితే, లాలాజలంలోని ఎంజైమ్‌లతో అంత బాగా కలిసి చిన్న ముక్కలుగా మారుతుంది. దీనివల్ల కడుపుపై భారం తగ్గి, జీర్ణక్రియ సులభమవుతుంది. చాలామంది హడావుడిగా, సరిగ్గా నమలకుండా మింగేస్తుంటారు. దీనివల్ల పెద్ద ఆహార ముక్కలను అరిగించడానికి జీర్ణాశయం తీవ్రంగా శ్రమించాల్సి వస్తుంది. ఫలితంగా అజీర్తి, గ్యాస్ వంటి సమస్యలు తలెత్తుతాయి. అందుకే ప్రతి ముద్దను కనీసం 20 నుంచి 30 సార్లు నమిలి తినడం అలవాటు చేసుకోవాలి. ఇది త్వరగా కడుపు నిండిన భావన కలిగించి, అతిగా తినడాన్ని కూడా నియంత్రిస్తుంది.

2. సమయపాలన పాటించడం

మన శరీరానికి ఒక జీవ గడియారం (బయోలాజికల్ క్లాక్) ఉంటుంది. రోజూ ఒకే సమయానికి భోజనం చేయడం వల్ల, ఆ సమయానికి జీర్ణరసాలు సక్రమంగా విడుదలై జీర్ణవ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. సమయం కాని సమయాల్లో తినడం, భోజనం మానేయడం జీర్ణవ్యవస్థను గందరగోళానికి గురిచేస్తుంది. ముఖ్యంగా, తిన్న వెంటనే నిద్రపోవడం లేదా వ్యాయామం చేయడం వంటివి అస్సలు మంచిది కాదు. భోజనం తర్వాత కనీసం 10-15 నిమిషాల పాటు నెమ్మదిగా నడవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రాత్రిపూట వీలైనంత త్వరగా భోజనం చేయడం అత్యంత ముఖ్యమైన అలవాటు. దీనివల్ల జీర్ణవ్యవస్థకు రాత్రంతా దాదాపు 10 నుంచి 12 గంటల పాటు పూర్తి విశ్రాంతి లభిస్తుంది.

3. సరైన మోతాదులో ఆహారం, నీరు

శరీరానికి నీరు చాలా అవసరం. కానీ భోజనం చేసేటప్పుడు ఎక్కువగా నీరు తాగితే, జీర్ణరసాలు పలుచబడి జీర్ణక్రియ మందగిస్తుంది. అందుకే భోజనానికి అరగంట ముందు, తిన్న అరగంట తర్వాత నీళ్లు తాగడం ఉత్తమమైన పద్ధతి. అలాగే, కడుపు బిగిసేలా తినకుండా, కాస్త ఖాళీ ఉంచుకొని మితంగా తినాలి. ఒకేసారి ఎక్కువ ఆహారం తీసుకోవడం జీర్ణాశయంపై తీవ్ర ఒత్తిడిని పెంచి, అజీర్ణానికి దారితీస్తుంది.



ఈ మూడు సాధారణ అలవాట్లను మన దైనందిన జీవితంలో భాగం చేసుకుంటే, ఎలాంటి మందులు లేకుండానే జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేసుకోవచ్చు. తద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు.

తాతయ్య, నాన్నమ్మ కథలు చెబితే పిల్లలకు

ఇన్ని ప్రయోజనాలా? సైన్స్ చెబుతున్న 3 విషయాలు



తాతయ్య, నాన్నమ్మల దగ్గర కూర్చొని వాళ్ల చిన్ననాటి కథలు వినడం పిల్లలకు ఓ మధురమైన జ్ఞాపకం. కుటుంబంలో జరిగిన సంఘటనలు, తల్లిదండ్రుల చిన్ననాటి అనుభవాలు, కష్టాలను ఎలా ఎదుర్కొన్నారనే విషయాలు పిల్లల ఆలోచనా విధానంపై కూడా ప్రభావం చూపుతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా కుటుంబ కథలు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడం, భాషా నైపుణ్యాలను మెరుగుపరచడం, ఇతరులతో అనుబంధాన్ని బలోపేతం చేయడంలో ఉపయోగపడతాయి.

1. 'నేను ఎవరు?' అనే భావన బలపడుతుంది

పిల్లలు తమ గురించి తెలుసుకునే క్రమంలో కుటుంబ కథలకు కూడా ప్రాధాన్యం ఉంటుంది. కుటుంబంలో జరిగిన విషయాలను పిల్లలకు పెద్దలు చెప్పినప్పుడు తమ కుటుంబ నేపథ్యం, తమ తల్లిదండ్రుల అనుభవాలు, ఎదుర్కొన్న కష్టాల గురించి పిల్లలకు తెలుస్తుంది. ఉదాహరణకు.. 'మీ అమ్మ కూడా చిన్నప్పుడు స్కూల్‌కి వెళ్లడానికి భయపడేది' అని అమ్మమ్మ చెబితే.. తనకే ఎదురవుతున్న సమస్య కాదని పిల్లలకు అర్థమవుతుంది. ఇలాంటి కథలు కష్టాలను ఎదుర్కొనే ధైర్యాన్ని, నేను అనే ఆత్మవిశ్వాసాన్ని పెంచే అవకాశం ఉంటుంది.

2. భాషా నైపుణ్యాలు

కథలు వినేటప్పుడు పిల్లలు కొత్త పదాలు, వాక్య నిర్మాణాలు, వివరణలు, సంభాషణలు వింటారు. ఒక సంఘటన మొదలై.. దాని తర్వాత ఏం జరిగిందో అర్థం చేసుకోవడానికి వారు శ్రద్ధగా వినాలి. ముఖ్యంగా చిన్న పిల్లల్లో కథలను అర్థం చేసుకునే సామర్థ్యానికి పదజాలం, వ్యాకరణ పరిజ్ఞానం కీలకమని పరిశోధనలు సూచిస్తున్నాయి. తాతయ్య, నాన్నమ్మలు చెప్పే భిన్నమైన కథలు పిల్లలకు కొత్త పదాలు, కొత్త అనుభవాలను పరిచయం చేయగలవు.

3. భావోద్వేగాలను అర్థం చేసుకోవడం

తాతయ్య లేదా నాన్నమ్మ ఒకప్పుడు తాము ఎదుర్కొన్న భయం, నిరాశ, సంతోషం లేదా వైఫల్యం గురించి చెప్పినప్పుడు పిల్లలు కేవలం కథ వినడం మాత్రమే చేయరు. 'అప్పుడు మీకు ఎలా అనిపించింది?', 'తర్వాత ఏం చేశారు?' అంటూ ప్రశ్నలు అడుగుతారు. దీంతో ఇతరుల భావాలను అర్థం చేసుకోవడం, తమ అనుభవాలతో పోల్చుకోవడం వంటి సామాజిక, భావోద్వేగ నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి. తాతయ్య, నాన్నమ్మలతో ఏర్పడే ఆప్యాయమైన అనుబంధం కూడా పిల్లల సామాజిక నైపుణ్యాలకు మేలు చేస్తుందని పరిశోధనలు సూచిస్తున్నాయి.

అసలు కథలో ఉన్న మ్యాజిక్ ఇదే..

తాతయ్య, నాన్నమ్మ కథలు పిల్లలకు పెద్ద జీవిత పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదు. వాళ్లు చిన్నప్పుడు చేసిన అల్లరి, ఎదుర్కొన్న కష్టం, మొదటి ఉద్యోగం, స్కూల్ అనుభవం.. ఇలా ఏ చిన్న జ్ఞాపకమైనా పిల్లలకు విలువైనదే. అందుకే వాళ్లు కథ చెబుతున్నప్పుడు ఫోన్ పక్కన పెట్టి పిల్లలను కాసేపు వినవివ్వండి. ఏళ్ల తర్వాత పిల్లల మనసులో నిలిచిపోయేది పెద్దలు చెప్పిన ఉపదేశం కాకపోవచ్చు.. తమ పక్కనే కూర్చొని తాతయ్య, నాన్నమ్మ చెప్పిన ఆ చిన్న కథే కావచ్చు.

యూపీలో జడ్జి సంచలనం.. 4 నెలల్లో 22 మందికి మరణశిక్ష!

యూపీలో ఓ జడ్జి నాలుగు నెలల్లో 22 మందికి ఉరిశిక్ష విధించిన జడ్జి

ముజఫర్‌నగర్ అదనపు సెషన్స్ జడ్జి రవికుమార్ దివాకర్ తీర్పులు

న్యాయవాది హత్య, దోపిడీ వంటి 10 తీవ్రమైన కేసుల్లో ఈ శిక్షలు ఖరారు



ఢిల్లీ: ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌కు చెందిన అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి కేవలం నాలుగు నెలల కాలంలోనే 10 వేర్వేరు కేసుల్లో 22 మందికి మరణశిక్ష విధించి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించారు. ఈ వరుస తీర్పుల నేపథ్యంలో దేశంలో మరణశిక్షల అమలుపై మరోసారి విస్తృత చర్చ ప్రారంభమైంది. ప్రభుత్వ న్యాయవాది వెల్లడించిన వివరాల ప్రకారం, జడ్జి రవికుమార్ దివాకర్ ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు మధ్య కాలంలో ఈ కీలక తీర్పులను వెలువరించారు. న్యాయవాది సమీర్ సఫీ హత్య కేసు, హోంగార్డు హత్య, హైవే దోపిడీ, ఆర్థిక లాభం కోసం కిడ్నాప్ చేసి హత్య చేయడం వంటి అత్యంత క్రూరమైన నేరాల్లో నిందితులకు ఈ కఠిన శిక్షలు ఖరారు చేశారు. ఇందులో భాగంగా ఏప్రిల్‌లో ఏడుగురికి, మే నెలలో ఒకరికి, జూన్‌లో ఇద్దరికి, జూలైలో ఏడుగురికి, ఆగస్టు 13 నాటికి మరో ఐదుగురికి మరణశిక్ష విధించారు. ఇటీవల ఆగస్టు 12న, 1999 నాటి కిడ్నాప్, హత్య కేసులో షానవాజ్‌కు, ఆగస్టు 13న షామ్లీ జిల్లాలో జరిగిన పవన్ కుమార్ హత్య కేసులో నలుగురికి ఉరిశిక్ష విధిస్తూ ఆయన తీర్పునిచ్చారు. జడ్జి దివాకర్ గతంలో బరేలీలో పనిచేస్తున్న సమయంలోనూ 13 మందికి మరణశిక్ష విధించిన చరిత్ర ఉంది. దీంతో ఆయన ఇప్పటివరకు తన పదవీ కాలంలో మొత్తం 35 మందికి మరణశిక్ష విధించినట్లయింది. 2022లో వారణాసిలోని జ్ఞానవాపి మసీదులో వీడియోగ్రాఫిక్ సర్వేకు ఆదేశాలు జారీ చేసి జడ్జి రవికుమార్ దివాకర్ దేశవ్యాప్త గుర్తింపు పొందారు. అయితే, సెషన్స్ కోర్టు విధించిన మరణశిక్షలు అమలు కావాలంటే నిబంధనల ప్రకారం హైకోర్టు వాటిని ధ్రువీకరించాల్సి ఉంటుంది. అలాగే, ఈ తీర్పులను సవాలు చేస్తూ నిందితులకు సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునే చట్టపరమైన అవకాశం కూడా ఉంటుంది.

ఇల్లు, పిల్లల చదువుకే రూ.7 లక్షలు.. చైనాలో భారతీయ కుటుంబం ఖర్చు వైరల్!

షాంఘైలో నెలకు రూ.9.81 లక్షల ఖర్చు

ఇంటి అద్దెకే నెలకు రూ.3.5 లక్షలు

పిల్లల స్కూల్ ఫీజు రూ.3.5 లక్షలు

కిరాణాకు నెలకు రూ.70,750 ఖర్చు

చైనాలో జీవితం అంటే తక్కువ ఖర్చుతోనే సాగిపోతుందని చాలామంది అనుకుంటారు. కానీ షాంఘైలో ఉంటున్న ఓ భారతీయ కుటుంబం నెలవారీ ఖర్చులు మాత్రం అందుకు భిన్నమైన చిత్రాన్ని చూపిస్తున్నాయి. నలుగురు సభ్యులున్న ఆ కుటుంబం నెలకు దాదాపు రూ.9.81 లక్షలు ఖర్చు చేస్తోంది. అద్దె, పిల్లల చదువు, కిరాణా, ఇంటి పనివాళ్లు, వినోదం ఇలా పలు ఖర్చులను ఆ కుటుంబానికి చెందిన అదితి శర్మ సోషల్ మీడియాలో వివరించారు. అదితి శర్మ కుటుంబం షాంఘైలోని ఇంటి అద్దెకు నెలకు 25,000 యువాన్లు చెల్లిస్తోంది. మన కరెన్సీలో ఇది దాదాపు రూ.3.5 లక్షలు. పిల్లలు అంతర్జాతీయ పాఠశాలలో చదువుతున్నారు. వారి చదువుకు కూడా నెలకు మరో 25,000 యువాన్లు, అంటే సుమారు రూ.3.5 లక్షలు ఖర్చవుతున్నాయి. కుటుంబం నెలవారీ బడ్జెట్‌లో ఎక్కువ భాగం ఈ రెండు ఖర్చులకే వెళ్తోంది. కిరాణా సరుకులకు నెలకు దాదాపు 5,000 యువాన్లు ఖర్చవుతున్నాయి. అంటే సుమారు రూ.70,750. ఇంటి పనుల కోసం పెట్టుకున్న సిబ్బందికి నెలకు రూ.లక్షకుపైగా చెల్లిస్తున్నారు. విద్యుత్, నీరు, ఇతర యుటిలిటీ ఖర్చులకు సుమారు రూ.21,230 వెచ్చిస్తున్నారు. ప్రజా రవాణాకు మరో రూ.10 వేల వరకు ఖర్చవుతోంది. పిల్లల వినోదం, అదనపు కార్యక్రమాల కోసం నెలకు మరో 1,500 యువాన్లు ఖర్చు చేస్తున్నారు. బయట తినడం, షాపింగ్‌కు సుమారు 4,000 యువాన్లు, అంటే రూ.56,650 వరకు వెచ్చిస్తున్నారు. ఇలా అన్ని ఖర్చులు కలిపితే నెలకు దాదాపు రూ.9,81,860 అవుతున్నాయని అదితి తెలిపారు. అయితే ఈ మొత్తాన్ని షాంఘైలో ప్రతి కుటుంబానికి వర్తించే ఖర్చుగా చూడొద్దని ఆమె స్పష్టం చేశారు. తమ జీవనశైలి, పిల్లలు చదివే స్కూల్, ఉండే ప్రాంతం, ఇంటి అద్దె ఆధారంగా ఖర్చులు మారుతాయని చెప్పారు. తమకు ఎలాంటి ప్రవాస భత్యం రావడం లేదని, వైద్య బీమా మాత్రం 100 శాతం వైద్య ఖర్చులను కవర్ చేస్తుందని తెలిపారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పలువురు స్పందించారు. షాంఘై, బీజింగ్ వంటి పెద్ద నగరాల్లో అద్దెలు, అంతర్జాతీయ పాఠశాలల ఫీజులు భారీగా ఉంటాయని కొందరు పేర్కొన్నారు. చైనాలోని చిన్న నగరాలతో పోలిస్తే ఈ నగరాల్లో జీవన వ్యయం చాలా ఎక్కువగా ఉంటుందని మరికొందరు తెలిపారు.

ఏపీలో సుజ్లాన్ భారీ విస్తరణ.. రూ.10 వేల కోట్ల పెట్టుబడులు

రాయదుర్గంలో సుజ్లాన్ కొత్త బ్లేడ్ ఉత్పత్తి లైన్‌కు రేపు శ్రీకారం

రూ.10 వేల కోట్లతో 1325 మెగావాట్ల విండ్ ప్రాజెక్టుల ఏర్పాటు

కొత్త ప్రాజెక్టుల ద్వారా 4 వేల మందికి ఉపాధి అవకాశాలు

2030 నాటికి ఏపీలో 5 వేల మెగావాట్ల ప్రాజెక్టుల స్థాపన లక్ష్యం



పవన విద్యుత్ రంగంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సుజ్లాన్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో తన కార్యకలాపాలను భారీగా విస్తరిస్తోంది. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలో రూ.10,000 కోట్ల పెట్టుబడితో కొత్త విండ్ ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతోంది. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన 144 కొత్త బ్లేడ్ ఉత్పత్తి లైన్‌ను రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ మంగళవారం ప్రారంభించనున్నారు. రాయదుర్గం నియోజకవర్గం, కణేకల్లు మండలం హులికెర గ్రామంలో ఈ కొత్త యూనిట్‌ను ఏర్పాటు చేశారు. సుజ్లాన్ చేపట్టనున్న 1325 మెగావాట్ల సామర్థ్యం గల ఈ విండ్ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 4,000 మందికి ఉపాధి లభించనుంది. రేపు (ఆగస్టు 25) మంత్రి లోకేశ్ చేతుల మీదుగా ఈ బ్లేడ్ ఉత్పత్తి లైన్ అధికారికంగా ప్రారంభం కానుంది. ఆంధ్రప్రదేశ్‌లో సుజ్లాన్ సంస్థకు ఇప్పటికే బలమైన పునాదులు ఉన్నాయి. 2004లో రాష్ట్రంలో కార్యకలాపాలు మొదలుపెట్టిన ఈ సంస్థ, ప్రస్తుతం 1700 మెగావాట్లకు పైగా స్థాపిత సామర్థ్యంతో ఏపీలో అతిపెద్ద విండ్ భాగస్వామిగా కొనసాగుతోంది. అనంతపురం జిల్లాలోనే ఇప్పటివరకు రూ.12 వేల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టి, 2,200 మందికి ఉద్యోగాలు కల్పించింది. ఉరవకొండ నియోజకవర్గంలోని ఇప్పూరులో రోటర్ బ్లేడ్ తయారీ యూనిట్‌ను కూడా నిర్వహిస్తోంది. భవిష్యత్ ప్రణాళికల్లో భాగంగా, 2030 నాటికి రాష్ట్రంలో అదనంగా 5,000 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను స్థాపించాలని సుజ్లాన్ లక్ష్యంగా పెట్టుకుంది. కేవలం పరిశ్రమలకే పరిమితం కాకుండా, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి గ్రీన్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తోంది. ఉరవకొండ, విజయవాడలలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాల ద్వారా 12,000 మంది యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తోంది. వీరిలో 25 శాతం మహిళలు ఉండటం గమనార్హం. దేశీయ పవన విద్యుత్ మార్కెట్‌లో సుజ్లాన్ దాదాపు 33 శాతం వాటాను కలిగి ఉంది. దేశంలో స్థాపితమైన ప్రతి మూడు విండ్ టర్బైన్లలో ఒకటి సుజ్లాన్ తయారీ కావడం విశేషం. ప్రపంచవ్యాప్తంగా 20 గిగావాట్ల పవన విద్యుత్ స్థాపన మైలురాయిని దాటిన తొలి భారతీయ కంపెనీగా కూడా సుజ్లాన్ రికార్డు సృష్టించింది. ఈ తాజా ప్రాజెక్టులతో ఆంధ్రప్రదేశ్ పవన విద్యుత్ రంగంలో సుజ్లాన్ తన స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకోనుంది.

2026లో సోషల్ మీడియా ఇలా మారిపోతోంది.. మీరు చూస్తున్నదంతా మునుపటిలా ఉండదు!


పర్ఫెక్ట్ కంటే సహజమైన కంటెంట్‌కు ఆదరణ

చిన్న క్రియేటర్లకూ వైరల్ అయ్యే అవకాశం

సోషల్ మీడియాలోనే సమాచారం వెతుకుతున్న యూజర్లు

ఏఐ కంటే హ్యూమన్ టచ్‌కు పెరుగుతున్న విలువ

షాపింగ్ నిర్ణయాలపై సోషల్ మీడియా ప్రభావం



సోషల్ మీడియా ప్రతి ఏడాది కొత్తగా మారుతోంది. ఒకప్పుడు అందమైన ఫొటోలు, ట్రెండింగ్ పాటలు, భారీ ఫాలోయింగ్ ఉన్న సెలబ్రిటీలే ఎక్కువగా కనిపించేవారు. ఇప్పుడు పరిస్థితి క్రమంగా మారుతోంది. సాధారణంగా తీసిన వీడియోలు కూడా వైరల్ అవుతున్నాయి. లక్షలాది మంది ఫాలోవర్లు లేకపోయినా చిన్న క్రియేటర్లు పెద్ద ఆడియన్స్‌ను సంపాదించుకుంటున్నారు. అంతేకాదు.. సోషల్ మీడియా ఇప్పుడు కేవలం టైమ్‌పాస్ కోసం చూసే వేదికగా కాకుండా సమాచారం వెతకడానికి, వస్తువులు కొనడానికి, కొత్త ప్రదేశాలు తెలుసుకోవడానికి కూడా ఉపయోగపడుతోంది. 2026లో సోషల్ మీడియాను మార్చుతున్న ఐదు ముఖ్యమైన ట్రెండ్స్ ఇవే.

రియల్ లైఫ్‌కు ప్రాధాన్యం

ప్రతి ఫొటోను పర్ఫెక్ట్‌గా చూపించాలనే ఆలోచన క్రమంగా తగ్గుతోంది. కొంచెం బ్లర్‌గా ఉన్న ఫొటో, ఒక్క టేక్‌లో తీసిన వీడియో, సహజంగా మాట్లాడిన మాటలు కూడా ఇప్పుడు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. మరీ ఎక్కువగా ప్లాన్ చేసిన కంటెంట్ కంటే నిజ జీవితానికి దగ్గరగా కనిపించే పోస్టులకు ఆదరణ పెరుగుతోంది. క్రియేటర్లు తమ జీవితంలోని చిన్న చిన్న లోపాలను కూడా చూపిస్తున్నారు. అంటే సోషల్ మీడియాలో 'పర్ఫెక్ట్ లైఫ్' కంటే 'రియల్ లైఫ్'కు ప్రాధాన్యం పెరుగుతోంది.

లక్షల ఫాలోవర్లు లేకపోయినా..

గతంలో సోషల్ మీడియాలో గుర్తింపు రావాలంటే భారీ ఫాలోయింగ్ ఉండాలి. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. రికమెండేషన్ ఆధారిత ఫీడ్స్ వల్ల చిన్న క్రియేటర్లు కూడా ఒక్క పోస్టుతో వేలాది మందికి చేరుతున్నారు. ఇప్పటికే ఫేమస్ అయిన వ్యక్తుల కంటే కొత్తగా వచ్చినవారికీ వైరల్ అయ్యే అవకాశం పెరిగింది. కొన్నిసార్లు రోజుల తరబడి కష్టపడి తయారు చేసిన వీడియో కంటే సరదాగా తీసిన చిన్న క్లిప్ ఎక్కువగా వైరల్ అవుతోంది.

సోషల్ మీడియాలోనే సమాధానాలు!

రెస్టారెంట్ ఎలా ఉంది? ఏ హోటల్ బాగుంటుంది? ఏ స్కిన్‌కేర్ ప్రొడక్ట్ కొనాలి? జైపూర్‌లో రెండు రోజుల్లో ఏం చూడాలి? ఇలాంటి ప్రశ్నలకు ఇప్పుడు చాలామంది సోషల్ మీడియాలోనే సమాధానాలు వెతుకుతున్నారు. ముఖ్యంగా వీడియోల ద్వారా నిజమైన అనుభవాలు తెలుసుకోవడం ప్రజలకు ఆసక్తిగా మారింది. ఒక రెస్టారెంట్ పేరు తెలుసుకోవడం మాత్రమే కాదు.. అక్కడి వాతావరణం, ఫుడ్, ధరలు ఎలా ఉన్నాయో కూడా వీడియోల్లో చూసి నిర్ణయం తీసుకుంటున్నారు. దీంతో సోషల్ మీడియా క్రమంగా సెర్చ్ ఇంజిన్‌లా మారుతోంది.

ఏఐ కంటెంట్ పెరిగే కొద్దీ..

ఏఐతో ఫొటోలు, వీడియోలు, క్యాప్షన్లు, స్క్రిప్టులు క్షణాల్లో తయారవుతున్నాయి. దీంతో కంటెంట్ తయారు చేయడం చాలా సులభమైంది. కానీ అందరూ ఒకే రకమైన ఏఐ టూల్స్ ఉపయోగిస్తుండటంతో కేవలం అందంగా కనిపించే కంటెంట్ ప్రేక్షకులను ఎక్కువగా ఆకట్టుకోకపోవచ్చు. వ్యక్తిగత అనుభవం, ప్రత్యేకమైన హాస్యం, సహజమైన మాటతీరు, చిన్న చిన్న పొరపాట్లు కంటెంట్‌కు ప్రత్యేకతను ఇస్తున్నాయి. ఏఐ పోస్టును తయారు చేయగలదు.. కానీ దానిపై ఆసక్తి కలిగించే వ్యక్తిత్వాన్ని మాత్రం ఇవ్వలేదు.

సోషల్ మీడియా నుంచి షాపింగ్ వరకు..

సోషల్ మీడియాలో చూసిన వస్తువును కొనడం ఇప్పుడు చాలా సాధారణంగా మారుతోంది. ఒకరు వేసుకున్న షూస్ నచ్చితే అవి ఎక్కడ దొరుకుతాయో తెలుసుకుంటున్నారు. ఒక మేకప్ ప్రొడక్ట్ లేదా గ్యాడ్జెట్ ఎలా పనిచేస్తుందో క్రియేటర్ వీడియోలో చూసి కొనుగోలు చేస్తున్నారు. అందుకే క్రియేటర్లు ఇప్పుడు వినోదం అందించడంతో పాటు కొనుగోలు నిర్ణయాలపై కూడా ప్రభావం చూపుతున్నారు. అయితే ప్రతి సిఫార్సు నిజాయతీగా ఉంటుందని భావించకూడదు. వినోదం, ప్రచారం, షాపింగ్.. ఈ మూడింటి మధ్య ఉన్న గీతలు మరింత చెరిగిపోతున్నాయి.

మోదీ-ట్రంప్ భేటీలో ప్రశ్నలొద్దని కోరిన భారత్

మోదీ పక్కనే ఉండగా.. ట్రంప్ చేసిన ఆ ఒక్క పని.. అమెరికా రాయబారి ఆసక్తికర వ్యాఖ్యలు

తొలుత భారత అభ్యర్థనకు అంగీకరించిన ట్రంప్

భేటీ తర్వాత ఆ విషయం మర్చిపోయిన అమెరికా అధ్యక్షుడు

భేటీ తర్వాత మీడియా నుంచి ప్రశ్నలు ఆహ్వానించిన ట్రంప్

ఈ విషయాన్ని వెల్లడించిన అమెరికా రాయబారి సెర్జియో గోర్



పారిస్ సమీపంలో జరిగిన మోదీ-ట్రంప్ భేటీ ప్రశ్నల పర్వంగా మారడం వెనుక ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మీడియా ఉండొచ్చు కానీ ప్రశ్నలు అడగకూడదని భారత్ కోరిందట. దీనికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తొలుత అంగీకరించారట. అయితే సమావేశం ప్రారంభమైన తర్వాత ఆ విషయం మర్చిపోయి స్వయంగా మీడియాను ప్రశ్నలకు ఆహ్వానించారని అమెరికా రాయబారి సెర్జియో గోర్ వెల్లడించారు.

భారత్ పెట్టిన ఒక్క అభ్యర్థన

ఫ్రాన్స్‌లో జూన్ 17న జీ7 సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, ట్రంప్ సమావేశమయ్యారు. భేటీకి ముందు అమెరికా విదేశాంగ ప్రతినిధితో భారత విదేశాంగ శాఖ ఓ అభ్యర్థన చేసిందని గోర్ తెలిపారు. మీడియాను అనుమతించవచ్చు కానీ పూర్తి స్థాయి ప్రెస్ కాన్ఫరెన్స్ వద్దన్నదే ఆ అభ్యర్థన అని చెప్పారు. ఈ విషయాన్ని ట్రంప్‌నకు చెప్పగా.. ఎలాంటి ఇబ్బంది లేదని ఆయన అంగీకరించారని గోర్ తెలిపారు.

'ఏనీ క్వశ్చన్స్?'తో మారిన సీన్

సమావేశం ప్రారంభమైంది. దాదాపు 50 కెమెరాల మధ్య మోదీ, ట్రంప్ తమ ప్రారంభ ప్రసంగాలు చేశారు. ఆ తర్వాత ట్రంప్ ఒక్కసారిగా మీడియా వైపు తిరిగి.. "ఏమైనా ప్రశ్నలు ఉన్నాయా?" అని అడిగారని గోర్ చెప్పారు.

అంతే.. అనుకున్న పరిమిత మీడియా కార్యక్రమం పూర్తి స్థాయి ప్రెస్ కాన్ఫరెన్స్‌గా మారిపోయింది. దాదాపు 45 నిమిషాల పాటు ప్రశ్నల పరంపర సాగిందని తెలిపారు. సమావేశంలోని పలు అంశాలు చర్చకు వచ్చాయని చెప్పారు.

సముద్ర భద్రతపై మోదీ ప్రస్తావన

ఈ భేటీకి ముందు హర్మూజ్ జలసంధిలో అమెరికా నౌకాదళ దాడిలో ముగ్గురు భారత నావికులు మరణించారు. దీంతో అక్కడ పనిచేస్తున్న భారతీయ నావికుల భద్రత అంశాన్ని ట్రంప్ దృష్టికి మోదీ తీసుకెళ్లారు. హర్మూజ్ ప్రాంత పరిస్థితులు, భారత్-అమెరికా వాణిజ్య సంబంధాలపైనా ఇద్దరు నేతలు చర్చించారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు సాగుతున్న సమయంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. రెండు దేశాలు ఒప్పందానికి చాలా దగ్గరగా వచ్చాయని ట్రంప్ వ్యాఖ్యానించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

13 ఏళ్ల కెరీర్ పై రాశీ ఖన్నా ఏమన్నారంటే...!



సినీ రంగంలో 13 ఏళ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న నటి రాశీ ఖన్నా


'మద్రాస్ కేఫ్' చిత్రంతో తన కెరీర్ ప్రారంభమైందని వెల్లడి

పనిని అదృష్టంగా భావించడం వల్లే సమయం తెలియలేదన్న రాశీ

ప్రస్తుతం 'ఫర్జీ 2' వెబ్ సిరీస్ చిత్రీకరణలో బిజీగా ఉన్న నటి

రజనీకాంత్, అక్షయ్ కుమార్ సరసన రాబోయే చిత్రాల్లో నటించనున్న వైనం

ప్రముఖ నటి రాశీ ఖన్నా భారత చిత్ర పరిశ్రమలో తన 13 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. 2013లో 'మద్రాస్ కేఫ్' చిత్రంతో నటిగా అరంగేట్రం చేసిన ఆమె, అప్పటి నుంచి సమయం చాలా వేగంగా గడిచిపోయిందని అన్నారు. పనిని ఎల్లప్పుడూ ఒక అదృష్టంగా భావించడం వల్లే తనకు అలా అనిపించిందని పేర్కొన్నారు. ఇటీవల '120 బహదూర్' చిత్రంలో ప్రత్యేక పాత్రలో కనిపించిన రాశీ, తన కెరీర్‌ను గుర్తుచేసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ ప్రయాణం గురించి రాశీ ఖన్నా మాట్లాడుతూ, "పదమూడేళ్ల సుదీర్ఘ సమయం. కానీ, పనిని ఎప్పుడూ ఒక అదృష్టంగానే భావించాను కాబట్టి సమయం తెలియలేదు. 'మద్రాస్ కేఫ్' రోజుల్ని గుర్తుచేసుకుంటే, నా ప్రయాణం ఎందుకు మొదలైందో తెలుస్తుంది. నేను చెప్పాలనుకున్న కథలకు ఆ సినిమా అవకాశం ఇచ్చింది. ఈ ప్రయాణంలో నాకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు" అని తెలిపారు. 'మద్రాస్ కేఫ్' తర్వాత ఆమె కెరీర్ వేగం పుంజుకుంది. తొలి సినిమా నుంచే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రాశీ ఖన్నా, హిందీ, తెలుగు, తమిళం, మలయాళం భాషల్లో విజయవంతంగా రాణిస్తున్నారు. విభిన్న భాషల్లో నటించడం కేవలం యాదృచ్ఛికం కాదని, స్పష్టమైన ప్రణాళికతోనే బహుభాషా నటిగా పాన్-ఇండియా స్థాయిలో గుర్తింపు పొందారని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం రాశీ ఖన్నా పలు భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో రూపొందుతున్న 'ఫర్జీ' వెబ్ సిరీస్ రెండవ సీజన్‌లో ఆమె నటిస్తున్నారు. షాహిద్ కపూర్, విజయ్ సేతుపతి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ క్రైమ్ థ్రిల్లర్‌లో ఆమె ఆర్‌బీఐ అధికారిణి మేఘా వ్యాస్ పాత్రను మరోసారి పోషించనున్నారు. దీనితో పాటు, సూపర్‌స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా రాబోతున్న తమిళ యాక్షన్ థ్రిల్లర్ 'ధర్మన్'లోనూ, బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ హీరోగా అనీస్ బాజ్మీ తెరకెక్కిస్తున్న కామెడీ డ్రామాలోనూ ఆమె హీరోయిన్‌గా కనిపించనున్నారు.



'శు ప్రశాంత్ వర్మ

'శుక్రాచార్యుడి యుద్ధరావం'..



'మహాకాళి' నుంచి అక్షయ్ ఖన్నా ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్

హనుమాన్ తర్వాత ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న 'మహాకాళి' అసుర గురువు శుక్రాచార్యుడి పాత్రలో నటిస్తున్న బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా

'నేడు ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసిన చిత్రబృందం

2027 జనవరి 8న పాన్-ఇండియా స్థాయిలో సినిమా విడుదల

ప్రశాంత్ వర్మ క్రియేటర్‌గా, పూజ కొల్లూరు దర్శకత్వంలో నిర్మాణం

బ్లాక్‌బస్టర్ చిత్రం 'హనుమాన్'తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, తన సినిమాటిక్ యూనివర్స్ (ఎంసియు) నుంచి మరో భారీ చిత్రాన్ని అందిస్తున్నారు. 'మహాకాళి' అనే టైటిల్‌తో రానున్న ఈ చిత్రం నుంచి 'శుక్రాచార్యుడి యుద్ధరావం' పేరుతో ఫస్ట్ గ్లింప్స్‌ను సోమవారం విడుదల చేశారు. ఇందులో రాక్షసుల గురువు శుక్రాచార్యుడి పాత్రలో ప్రముఖ బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా నటిస్తున్నారు.

తాజాగా విడుదల చేసిన ఈ గ్లింప్స్, సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. 'THE END BEGINS' (అంతం మొదలవుతుంది) అనే ట్యాగ్‌లైన్‌తో, గంభీరమైన వాతావరణంలో అక్షయ్ ఖన్నా లుక్, డైలాగ్ డెలివరీ ఆకట్టుకుంటున్నాయి. హనుమాన్ ప్రపంచానికి కొనసాగింపుగా వస్తున్న ఈ చిత్రంలో అసుర గురువు శుక్రాచార్యుడి పాత్ర ఎంత కీలకంగా ఉండబోతోందో ఈ గ్లింప్స్ స్పష్టం చేస్తోంది. ప్రశాంత్ వర్మ మార్క్ విజువల్స్, సౌండ్ డిజైన్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ చిత్రానికి ప్రశాంత్ వర్మ కథ, కాన్సెప్ట్ అందిస్తూ క్రియేటర్‌గా వ్యవహరించగా, పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వ బాధ్యతలు చేపట్టారు. ఆర్‌కేడీ స్టూడియోస్ పతాకంపై రివాజ్ రమేష్ దుగ్గల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భూమి శెట్టి లీడ్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో అక్షయ్ ఖన్నాతో పాటు శ్రియా రెడ్డి, రోహిత్ సరాఫ్, సముద్రఖని, నాజర్, మురళీ శర్మ, రజత్ కపూర్ వంటి భారీ తారాగణం నటిస్తోంది. స్మరణ్ సాయి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2027 జనవరి 8న సంక్రాంతి కానుకగా తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పాన్-ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నట్లు నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. 'హనుమాన్' విజయం తర్వాత పీవీసీయూ నుంచి వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



ప్రళయ్.. ధురంధర్ తర్వాత రణ్‌వీర్ సింగ్ కొత్త ప్రాజెక్టు ఇదే..



'ప్రళయ్' అనే కొత్త సినిమా షూటింగ్‌ను ప్రారంభించిన రణ్‌వీర్ సింగ్

ముంబై నేపథ్యంలో భారీ స్థాయిలో పోస్ట్-అపోకలిప్టిక్ సర్వైవల్ థ్రిల్లర్

'స్కామ్ 1992' ఫేమ్ జై మెహతా దర్శకత్వం, కీలక పాత్రలో కళ్యాణి ప్రియదర్శన్

సుమారు రూ.300 కోట్ల బడ్జెట్‌తో బిర్లా, హన్సల్ మెహతా, రణ్‌వీర్ సంయుక్త నిర్మాణం

'ధురంధర్' సిరీస్ బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత రణ్‌వీర్ నటిస్తున్న చిత్రం

భారత సినీ చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన 'ధురంధర్: ది రివెంజ్' తర్వాత బాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రణ్‌వీర్ సింగ్ తన తదుపరి భారీ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించారు. 'ప్రళయ్' పేరుతో తెరకెక్కుతున్న ఈ ప్రతిష్ఠాత్మక చిత్రం షూటింగ్ ఆదివారం ముంబైలో ప్రారంభమైంది. పోస్ట్-అపోకలిప్టిక్ సర్వైవల్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ సినిమా చిత్రీకరణను ముంబై పరిసర ప్రాంతాల్లోని లైవ్ లొకేషన్లలో నిర్వహిస్తున్నారు. 'స్కామ్ 1992: ది హర్షద్ మెహతా స్టోరీ', 'లూటేరే' వంటి విమర్శకుల ప్రశంసలు పొందిన సిరీస్‌లకు దర్శకత్వం వహించిన జై మెహతా ఈ చిత్రానికి దర్శకుడు. ప్రముఖ దర్శకుడు హన్సల్ మెహతా కుమారుడైన జై, చాలాకాలంగా ఈ కథపై పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్‌కు జోడీగా కాకుండా, ఓ కీలక పాత్రలో 'లోకా' ఫేమ్, మలయాళ నటి కల్యాణి ప్రియదర్శన్ నటిస్తున్నారు. కుప్పకూలుతున్న ప్రపంచంలో మనుగడ, ధైర్యం, విలువైన వాటి కోసం సాగే పోరాటమే ఈ చిత్ర కథాంశం. సుమారు రూ.300 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు సమాచారం. భారతదేశంలో ఇంత భారీ స్థాయిలో ఇలాంటి కథాంశంతో సినిమా రావడం ఇదే తొలిసారని దర్శకుడు హన్సల్ మెహతా పేర్కొన్నారు. రణ్‌వీర్ సింగ్ ఈ ప్రాజెక్ట్‌పై చూపిన ఆసక్తి, నిబద్ధత వల్లే ఇది సాధ్యమైందని ఆయన తెలిపారు. ఈ చిత్రాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త అనన్య బిర్లాకు చెందిన బిర్లా స్టూడియోస్, హన్సల్ మెహతా-సాహిల్ సైగల్‌కు చెందిన ట్రూ స్టోరీ ఫిలింస్, రణ్‌వీర్ సింగ్ సొంత నిర్మాణ సంస్థ మా కసమ్ ఫిలింస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. జై మెహతా, విశాల్ కపూర్ కలిసి రాసిన ఈ ఒరిజినల్ కథపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం చిత్రీకరణ ప్రారంభమైన ఈ సినిమా విడుదల తేదీని మేకర్స్ ఇంకా ప్రకటించలేదు.

'స్పిరిట్' లో ప్రభాస్ ఇంట్రోపై భారీ హైప్.. వంగా కొత్త ప్లాన్ ఇదేనా?



: టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న 'స్పిరిట్' సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. పాన్-ఇండియా స్థాయిలో హైప్ వున్నా మూవీస్ స్పిరిట్ కూడా ఒకటి. ఇందులో ప్రభాస్ ఒక శక్తివంతమైన పోలీస్ ఆఫీసర్‌గా కనిపిస్తున్నారు. ముఖ్యంగా ఇందులో ఆయన పాత్రను ఎలా పరిచయం చేయబోతున్నారనే దానిపై రోజుకో ఆసక్తికరమైన వార్త బయటకు వస్తూ, అభిమానుల్లో క్యూరియాసిటీని రెట్టింపు చేస్తోంది. సెంట్రల్ జైల్లో అసలైన విధ్వంసం: తాజా సమాచారం ప్రకారం, 'స్పిరిట్' సినిమా ఒక సెంట్రల్ జైలు వాతావరణంలో ప్రారంభమవుతుందట. జైల్లో ఉన్నట్టుండి పెద్ద గందరగోళం చెలరేగడం, నేరస్థులు నియంత్రణ కోల్పోవడం, అక్కడున్న పోలీసులు కూడా ఆ పరిస్థితిని అదుపు చేయలేక చేతులెత్తేయడం వంటి సన్నివేశంతో కథ మొదలవుతుంది. ఇక ఈ రచ్చ జరుగుతున్న సమయంలోనే ప్రభాస్ క్యారెక్టర్ ఎంట్రీకి వేదిక సిద్ధమవుతుందని తెలుస్తోంది. భయంతో వణికించే పేరు: అయితే ఈ సీన్‌లో ప్రభాస్‌ను వెంటనే చూపించకుండా, అక్కడి నేరస్థుల భయం ద్వారా ఆయన పవర్‌ను చూపిస్తారట. ఆ పోలీస్ ఆఫీసర్ పేరు వినగానే ఖైదీల ముఖాల్లో స్పష్టమైన భయం కనిపిస్తుందట. ఇక ఎటువంటి డిజైర్డ్ ఫైట్స్ లేదా భారీ డైలాగులు లేకుండా, కేవలం ఆయన పేరుతోనే ఆ పాత్ర ఎంత ప్రమాదకరమైనదో దర్శకుడు సందీప్ వంగా చాలా పవర్‌ఫుల్‌గా ఎస్టాబ్లిష్ చేయబోతున్నారట. పాత హిందీ పాటతో వినూత్నంగా ఇంట్రో: ప్రభాస్ ఎంట్రీ ఎంతో సైలెంట్‌గా, సైకోటిక్ రేంజ్‌లో ఉండబోతోందని టాక్. ఖాకీ యూనిఫామ్‌లో ఉన్న ప్రభాస్ చాలా ప్రశాంతంగా, పాత హిందీ పాటలు వింటూ కేజువల్‌గా జైల్లోకి అడుగుపెడతారట. ఇక చుట్టూ ఉన్న నేరస్థులు భయంతో వణుకుతుంటే, ప్రభాస్ మాత్రం క్లాసిక్ సాంగ్ వింటూ కూల్‌గా కనిపించే ఈ కాంట్రాస్ట్ షాట్ సినిమాలోనే అతిపెద్ద హైలైట్‌గా నిలుస్తుందని అంటున్నారు.



అందానికి అదృష్టం తోడైతే ఇలాగే ఉంటుంది మరి!

'మిరాయ్'తో మెప్పించిన రితికా

బలమైన కథ కోసమే తీసుకున్న గ్యాప్

'కొరియన్ కనకరాజు'తో భారీ హిట్

మరిన్ని అవకాశాలతో దూసుకుపోయే ఛాన్స్





ఒకప్పుడు మీనా .. రంభ .. నగ్మా వంటి బొద్దుగా ఉన్న బ్యూటీలు తెలుగు తెరను ఒక ఊపు ఊపేశారు. స్టార్ హీరోలతో కలిసి వరుస విజయాలను అందుకుంటూ, తమ కెరియర్ ను పరుగులు తీయించారు. అలా కాస్త బొద్దుగా కనిపిస్తూ .. క్యూట్ ఎక్స్ ప్రెషన్స్ తో ఈ మధ్య కాలంలో యూత్ ను ఆకట్టుకున్న బ్యూటీగా రితికా నాయక్ కనిపిస్తుంది. 'మిరాయ్' సినిమాలో ఈ సుందరిని చూసిన కుర్రాళ్లు, థియేటర్స్ దగ్గరే మనసులు పోగొట్టుకున్నారు. ఈ ముద్దుగుమ్మ నెలకో సినిమా చేస్తే బాగుండునే అనుకున్నారు. కానీ 'మిరాయ్' మాదిరిగానే తనకి బాగా నచ్చే కంటెంట్ కోసం రితికా ఎదురుచూస్తూ వచ్చిందనే విషయం, 'కొరియన్ కనకరాజు' రిలీజ్ తరువాతనే అర్థమవుతోంది. రీసెంటుగా విడుదలైన ఈ సినిమా, అనూహ్యమైన రెస్పాన్స్ ను అందుకుంది. కొంత కాలంగా అసంతృప్తిగా ఉన్న వరుణ్ తేజ్ కి ఈ సినిమా ఫలితం ఊరటను ఇచ్చింది .. కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. ఈ సినిమాలోను నటన పరంగా .. గ్లామర్ పరంగా రితికా మంచి మార్కులు కొట్టేసింది. అందానికి అదృష్టం తోడైతే ఇలాగే ఉంటుందని అనిపించింది. కొంత కాలంగా టాలీవుడ్ లో హీరోయిన్స్ వైపు నుంచి సందడి తగ్గిందనే చెప్పాలి. ఒకటి రెండు సినిమాలు చేసుకుపోతున్నారే తప్ప, నిలకడగా ఎవరూ సక్సెస్ లు సాధించలేకపోతున్నారు. టాప్ త్రీ .. టాప్ 5 అంటూ గతంలో మాదిరిగా ఒక జాబితా చూసుకుంటే, ఎవరూ కనిపించని ఒక గందరగోళం ఉంది. అలాంటి పరిస్థితుల్లో మరో భారీ హిట్ ను అందుకున్న రితికా, మరిన్ని అవకాశాలతో బిజీ అవుతుందేమో చూడాలి.



నాకు అండగా ఆ ఇద్దరు హీరోలు


తన కష్టకాలంలో ఇద్దరు హీరోలు అండగా నిలుస్తారన్న అనుపమ

బాధలో ఉన్నప్పుడు దుల్కర్ సల్మాన్ నుంచి మెసేజ్ వస్తుందని వెల్లడి

దుల్కర్ తర్వాత రామ్ పోతినేనిని ఎక్కువగా విశ్వసిస్తానని స్పష్టం

మాజీ ప్రియుడి నుంచి ఎదుర్కొన్న మానసిక వేధింపుల గురించి ప్రస్తావన

దుల్కర్‌తో కలిసి గతంలో మలయాళ చిత్రంలో నటించిన అనుపమ



ప్రముఖ నటి అనుపమ పరమేశ్వరన్ తన సినీ జీవితంలో తనకు అండగా నిలిచే ఇద్దరు హీరోల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె, తాను మనసు బాగోలేనప్పుడు, కష్టకాలంలో ఉన్నప్పుడు తనను ఓదార్చే స్నేహితులు ఇండస్ట్రీలో ఉన్నారని తెలిపారు. వారిలో మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, టాలీవుడ్ హీరో రామ్ పోతినేని ఉన్నారని వెల్లడించారు. తాను బాధలో ఉన్నప్పుడు గుర్తుకొచ్చే మొదటి పేరు దుల్కర్ సల్మాన్‌దేనని అనుపమ అన్నారు. "నేను ఎప్పుడు డల్‌గా ఉన్నా, దుల్కర్ నుంచి నాకు ఒక మెసేజ్ వస్తుంది. నేను బాధలో ఉన్న విషయం ఆయనకు ఎలా తెలుస్తుందో అని ఆశ్చర్యపోతాను. ఆయనతో కాసేపు మాట్లాడితే నా బాధ అంతా మాయమైపోతుంది" అని ఆమె వివరించారు. దుల్కర్ తర్వాత, తాను ఎక్కువగా విశ్వసించే మరో వ్యక్తి టాలీవుడ్ హీరో రామ్ అని అనుపమ తెలిపారు. వీరిద్దరితో ఉన్న స్నేహబంధం తనకెంతో విలువైందని ఆమె పేర్కొన్నారు. గతంలో అనుపమ, దుల్కర్ కలిసి మలయాళ చిత్రం 'జోమోంటే సువిశేషంగళ్'లో నటించిన విషయం తెలిసిందే. ఇదే సందర్భంగా, తన గత ప్రేమ సంబంధంలో ఎదుర్కొన్న మానసిక వేధింపుల (నార్సిసిస్టిక్ అబ్యూజ్) గురించి కూడా ఆమె ప్రస్తావించారు. అలాంటి వ్యక్తులు ఇతరులను ఎప్పుడూ తమ నియంత్రణలో ఉంచుకోవాలని ప్రయత్నిస్తారని, ఇది చాలా నిశ్శబ్దంగా జరిగే వేధింపు అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకపల్లి రెండెడ్డి

కొమురం భీం విగ్రహాన్ని ఆవిష్కరించిన మంచిర్యాల ఎమ్మెల్యే....





మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : దండేపల్లి మండల కేంద్రంలోని అంగడి బజార్ వద్ద నిజాం నవాబు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో పోరాడి,ఆదివాసీల హక్కుల కోసం తన ప్రాణాలను అర్పించిన ఆదివాసీ వీరుడు,అమరవీరుడు కొమురం భీం విగ్రహాన్ని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఉట్నూర్ ఐటీడీఏ పీఓ మంద మకరందు లతో కలిసి మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఆదివాసీల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని,ఆదివాసీలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అహర్నిషలు కృషి చేస్తుందని అన్నారు.విద్య,వైద్యం,ఉపాధి కల్పన దిశగా పలు పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు.ఆదివాసులు విద్యపై దృష్టి సారించి తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు.ఆదివాసీలతో తనకు 50సంవత్సరాల అనుబంధం ఉందని పేర్కొన్నారు.అనాడు ఆదివాసులకు తాను అండగా నిలిచినప్పుడు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉట్నూర్ పోలీస్ స్టేషన్ లో 38కేసులు పెట్టారని అన్నారు.అయినా కూడా ఆదివాసుల హక్కుల కోసం పోరాడాను అని తెలిపారు.అనంతరం ఆదివాసీ నాయకులు మాట్లాడుతు దండేపల్లి లో కొమురం భీం విగ్రహాన్ని పెట్టాలనుకున్న తమ 20ఏండ్ల కళ్లను నెరవేర్చినందుకు ఎమ్మెల్యేకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా దండేపల్లి మండలంలోని గుడిరేవు గ్రామంలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ పద్మల్ పురి కాకో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ,డిసిపి భాస్కర్,ఆసిఫాబాద్ జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్,టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ,ఆదివాసీ నాయకులు పెంద్రం గోపి,కోవ దౌల్తరావు,పెంద్రం శ్రీనివాస్,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు తూముల నరేష్,గడ్డం త్రిమూర్తి,సింగిల్ విండో చైర్మన్లు నాగభూషణం,ముత్యాల శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బిఎల్ఎఫ్ రౌండ్ టేబుల్ సమావేశం...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జనగణన కులగణనలో బీసీ కాలాన్ని పెట్టకుండా బీసీల జనాభా,ఆర్థిక,సామాజిక,రాజకీయ లెక్కలు తియ్యడం లేదని దీనివలన బీసీలు భవిష్యత్తులో తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొందని బిఎల్ఎఫ్ ప్రజాసంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రం లోని పూలే భవన్ లో బహుజన లెఫ్ట్ ప్రంట్ ఆధ్వర్యంలో పసులేటి వెంకటేష్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ సంకె రవి,పసులేటి వెంకటేష్ లు మాట్లాడుతు బీసీ కాలాన్ని పెట్టాకుండా లేవలం జనాభా లెక్కలు తియ్యడం మూలంగా బీసీలకు వచ్చే ప్రయోజనం ఏమి లేదని,బీసీ కాలాన్ని పెట్టి పూర్తి స్థాయి వివరాలు చెయ్యాలని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిదంగా తెలంగాణలో కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతు,బీసీ,ఎస్సీ,ఎస్టీ,డిక్లరేషన్లు చేసి అధికారంలోకి వచ్చి 3డిక్లరేషన్లను అమలు చెయ్యకుండా గత 3సం రాలుగా అధికారంలో ఉండి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.బీసీ కాలాన్ని చేర్చాలని,మూడు డిక్లరేషన్లు అమలు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తిసుకురావడం కోసం ఆందోళన,పోరాటలకు ప్రజలను చైతన్యం చెయ్యడం కోసం ఈ రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో నాయకులు కన్నారి సమ్మయ్య,దూలం శ్రీనివాస్,జైపాల్ సింగ్,కె జయరావు,నుందిల్ల మల్లేష్,సరిత,రమాదేవి,మహేందర్,తాడూరి పోచన్న,ధర్మన్న,శ్రీనివాస్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

బాయిజమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం...



బెల్లంపల్లి (లోకల్ గైడ్) : తెలంగాణ కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి బాల భాస్కర్ పుట్టినరోజు సందర్భంగా బెల్లంపల్లిలో బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ పి బాల భాస్కర్ కుటుంబీకులు ఇచ్చిన ఆర్థిక సహకారంతో ఆదివారం మధ్యాహ్నం సాయి భోజన్ అన్నదానం,పండ్లు పంచినట్లు సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్,రాజేశ్వరి తెలిపారు.ఈ సందర్భంగా పట్టణంలోని పలు చోట్ల యాచకులకు,మానసిక వికలాంగులకు, వృద్ధులకు, అనాథలకు, రోగులకు, పేదవారికి, అన్నార్తులకు అన్నదానం,పండ్లు పంచిపెట్టారు. తెలంగాణ కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్గా ప్రస్తుతం సేవలు అందిస్తున్నారు.ఆయన ఉన్నత విద్యావేత్తగాను,ఉన్నతాధికారి హోదాలోను అన్ని వర్గాల వారికి అండగా ఉంటున్నారని,ముఖ్యంగా పేద విద్యార్థులకు ఎంతో సహాయకారిగా సేవలు అందిస్తున్నారని తెలిపారు.కళాశాల విద్యాశాఖ పరిధిలో పనిచేసే అన్ని రకాల అధ్యాపకులకు అన్ని రకాలుగా సహాయ,సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు.సేవే లక్ష్యం సేవే మార్గంగా మానవసేవే మాధవసేవ అనే ఉద్దేశంతో ట్రస్ట్ కొనసాగుతుందని త్రవిద్య,త్రవిద్య,త్రయాక్షర్ లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవా ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్,సేవకులు ఇగురపు భాస్కర్,జంగం రశ్వీత,సింగతి అక్షర,పెద్దపల్లి లహస్య,రూపం కుమారి,దేవరకొండ వర్షిని,బొద్దున మహర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

ఓట్ బచావో -- దేశ్ బచావో కార్యక్రమానికి షబ్బీర్ అలీ నేతృత్వంలో ఢిల్లీకి భారీగా తరలిన కామారెడ్డి కాంగ్రెస్ శ్రేణులు





లోకల్ గైడ్ (1నవంబర్ కామారెడ్డి టౌన్) : ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ పిలుపుతో రామ్‌లీలా మైదానానికి బయలుదేరిన నాయకులు, కార్యకర్తలు ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ గారి పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహిస్తున్న "ఓట్ బచావో -- దేశ్ బచావో" కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు.ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ గారి పిలుపు, నేతృత్వంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ శ్రేణులు ఢిల్లీకి చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో జిల్లా నుంచి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి మహమ్మద్ అలీ షబ్బీర్ గారు రామ్‌లీలా మైదానంలో జరిగే కార్యక్రమానికి బయలుదేరారు.ఓటు హక్కుల పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం, రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటర్ల హక్కుల పట్ల తమ సంఘీభావాన్ని తెలియజేస్తూ కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా భాగస్వాములయ్యాయి.

రోడ్డుపై దాన్యం పోయడం వల్ల వాహనాలు అదుపుతప్పి తీవ్ర రోడ్డు ప్రమాదాలు ప్రాణ ఆస్తి నష్టం వాటిల్లే అవకాశం ఉందిఎస్ఐ పుష్పరాజు



లోకల్ గైడ్ (1నవంబర్ కామారెడ్డి టౌన్) : రైతులు పోలీసులకు సహకరించాలని. రైతుల భద్రతతో పాటు ప్రయాణికుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని. ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సదాశివ నగర్ ఎస్సై పుష్పరాజ్ సూచించారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కేంద్రంలో కొన్ని గ్రామాలో వరి కోతలు జోరుగా సాగుతున్న వేళ రైతులు ధాన్యాన్ని ఎండబెట్టే పనుల్లో మునిగిపోయారు అయితే కొన్ని గ్రామాలలో కొందరు రైతులు తమకు కేటాయించిన కల్లాల్లో కాకుండా రోడ్డుపైనే వారి ధాన్యాన్ని ఎండబెడుతున్నారని తుది అటువైపు వెళ్లే వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని సదాశివ నగర్ మండలంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలోని రోడ్డుపై దాన్యం కుప్పలు కనిపిస్తున్నాయి తుది ఎప్పుడు ఏ ప్రమాదం ఏ ప్రమాదం జరుగుతుందొనని వాన దారులు ఆందోళన చెందుతున్నారు. రాత్రి వేళల్లో మరింత ప్రమాదం. పగటిపూట రోడ్డుపై ఉన్న ధాన్యం కుప్పలు కనిపించిన రాత్రివేళ వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదని చెప్పవచ్చు ముఖ్యంగా సింగిల్ రోడ్డుపై ఎదురుగా మరో వారం వస్తున్నప్పుడు దాని లైట్ వెలుతురు ఎదురుగా వెళ్తున్న మరొక్క వాహనం నడిపే వ్యక్తి కళ్ళల్లోకి నేరుగా పడటం వల్ల రోడ్డుపై ఉన్న దాన్యం కుప్పలు సరిగ్గా కనిపించడం లేదు వాహనాలు ధాన్యం కుప్పల పైకి వెళ్లడం లేదా రోడ్డు కనిపించక రోడ్డు కిందికి వెళ్లి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది ద్విచక్ర వాహనదారులకు కూడా ఇలాంటి పరిస్థితుల్లో ప్రమాదం జరిగే ముప్పు ఉంది. రాళ్లు కట్టెలు పెడితే ప్రమాదమే రోడ్డుపై దాన్యం పోసిన కొందరు రైతులు వాహనదారులకు కనిపించేలా హెచ్చరికలు పెట్టకుండా రాళ్లు కట్టెలు పెట్టుకున్నారు. చీకట్లో అవి కనిపించకపోతే వాహనాలు వాటిని ఢీకొని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. దాన్యం కుప్పలపై దూరం నుంచి కనిపించేలా హెచ్చరిక గుర్తులు ఏర్పాటు చేయాలి వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. వాహనదారులు కూడా జాగ్రత్త పడాలి. కొన్ని గ్రామాల్లో రైతులు అత్యవసర పరిస్థితిల్లో వరి ధాన్యం ఎండబెడితే వాహనదారులు కూడా అప్రమత్తంగా ఉండాలి. వాన దారులు రోడ్డుపై దాన్యం కుప్పలు ఉన్నచోట వేగం తగ్గించి జాగ్రత్తగా ప్రయాణించాలి ముఖ్యంగా రాత్రి సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలి రైతులు సొసైటీలు ఐకెపి కేంద్రాల నిర్వాహకులు. సమన్యాయంతో వ్యవహరిస్తే ధాన్యం ఆరబెట్టే సమయంతో పాటు రోడ్డు భద్రతలను కూడా నివారించవచ్చు. రైతులు వీలైనంత వరకు తమకు కేటాయించిన కల్లాల్లోనే ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలి. ఇటీవల కొంతమంది రహదారిపై వడ్లు మొక్కలు ఇతర ధాన్యాన్ని ఆరబెడుతున్నట్టు మా దృష్టికి వచ్చిందని ఇది చట్టరీత్యా నేరమని ప్రమాదకరమని అన్నారు. దీనివల్ల ప్రాణనష్టం జరిగితే దానికి పూర్తి బాధితులు ధాన్యం ఆరబెట్టిన వారేనన్నారు ఇకపై ఎవరు ప్రధాన రహదారిపై గ్రామ రహదారులపై ధాన్యం మారబెట్టరాదని నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసు నమోదు చేసి జరిమానా చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని దీనివల్ల జరిగే ఏ ప్రమాదానికైనా రోడ్డుపై పోసిన ధాన్యం యజమానిదే బాధ్యత వహించాలా ఉంటుందని సదాశివ నగర్ ఎస్సై పుష్పరాజ్ తెలిపారు.

గ్రాడ్యుయేట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వండి.

ఆకునూరు లక్ష్మయ్య పదవి విరమణ సభలో దేవి ప్రసాద్,కంచర్ల పిలుపు ...



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : భూగర్భ జనవరుల శాఖ లో సూపరిండెంట్ గా పని చేస్తూ.. నేడు పదవి విరమణ చేసిన ఆకునూరు లక్ష్మయ్య సన్మాన సభలో నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టీఎన్జీవో మాజీ అధ్యక్షులుగుండవరపు దేవి ప్రసాద్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవి ప్రసాద్ మాట్లాడుతూప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం టీఎన్జీవోలు విశేషమైన పోరాటాలు చేసిన విషయాన్ని సందర్భంగా గుర్తు చేస్తున్నానని.. కెసిఆర్ ప్రభుత్వంలో టీఎన్జీవోలకు 43% ఫిట్మెంట్ ఇచ్చారని.. బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో.. ఉద్యోగులంతా ఎటువంటి ఇబ్బంది లేకుండా తమ విధులు నిర్వర్తించారని. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం టీఎన్జీవోలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారని.. ఇప్పటివరకు 180 మంది ఉద్యోగులను సస్పెండ్ చేసి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో ఉద్యోగులకు ఎటువంటి బెనిఫిట్స్ అందటం లేదని తమ ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే పట్టభద్రుల ఎన్నికల్లో.. టీఎన్జీవోలంతా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని. కోరారు. లక్ష్మయ్య తమ శాఖలో విశేష సేవలు అందించారని.. భవిష్యత్తులో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని పనులు చేయాలని ఆయురారోగ్యాలతో వారి జీవితం సాగాలని ఆకాంక్షించి పదవి విరమణ శుభాభినందనలు తెలియజేశారు.కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆకునూరు లక్ష్మయ్య భూగర్భ జల వనరుల శాఖలో అనేక బాధ్యతలు విజయవంతంగా నిర్వహించారని శుభాకాంక్షలు తెలియచేశారు.వాస్తవానికి లక్ష్మయ్య పదవి విరమణ సభ టీఎన్జీవో హాల్లో నిర్వహించవలసి ఉన్నప్పటికీ.. రాజకీయ కారణాలతో.. కేవలం తాను ఈ సభలో పాల్గొంటున్నానని.. అక్కడ సభ నిర్వహించడకుండా.. కొంతమంది టీఎన్జీవో నాయకులు అడ్డుకుని.. లక్ష్మయ్య ని అవమానపరిచారని ఇది శోచనీయమని.. అన్నారు.లక్ష్మయ్య భవిష్యత్తులో మరింత ప్రజాసేవ చేయటం కొరకు బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని.. బిఆర్ఎస్ పార్టీలో చేరి పానగల్లును.. పూర్వవైభవ స్థితికి తీసుకురావాలని కోరారు. పార్టీలో వారికి సముచిత స్థానం కల్పించి.. గౌరవిస్తామని తెలియజేశారు. ఏది ఏమైనా ప్రభుత్వ ఉద్యోగులు కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సంతోషంగా ఉన్నారని.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల పట్ల నిరంకుశంగా ప్రవర్తిస్తుందని, ఉద్యోగుల అనేక సమస్యల పట్ల నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నదని.. ఇప్పటికైనా ఉద్యోగస్తులు వాస్తవ పరిస్థితిని బేరీజు వేసుకొని.. ఉద్యోగులకు కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన మంచిని గుర్తుచేసుకొని బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వవలసిందిగా కోరుతున్నామని తెలియ చేశారు.ఈ సభలోనల్లగొండ నగర బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, కంచనపల్లి రవీందర్రావు కొండూరు సత్యనారాయణ కార్పొరేటర్లు కొండూరు దీపికా ప్రవీణ్ రెడ్డి,బాణావత్ దీప్లా, రావుల శ్రీనివాస్ రెడ్డి, జమాల్ భాద్రి, పెరిక కరణ్ జయరాజ్ యాట జయప్రద రెడ్డి, జిల్లా టీఎన్జీవో మాజీ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ తో పాటు పలువురు టీఎన్జీవో నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ తల్లుల కొలుపు ఉత్సవాలు.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్ సీతారాంపల్లి గ్రామంలో నిర్వహించిన భూలక్ష్మి,మహాలక్ష్మి,పోచమ్మ దేవతల కొలుపు ఉత్సవాల్లో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ దంపతులు పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు భూలక్ష్మి,మహాలక్ష్మి,పోచమ్మ తల్లుల ఆశీస్సులతో సీతారాంపల్లి గ్రామ ప్రజలందరు సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని,గ్రామంపై అమ్మవార్ల ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను,భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు మన పూర్వీకుల సంప్రదాయాలను,సంస్కృతిని భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,స్థానిక కార్పొరేటర్ సురిమిల్ల సౌమ్య,గ్రామ పెద్దలు,ప్రజలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మయ్య దశదినకర్మకు హాజరైన రేషన్ డీలర్లు

పేరుపల్లి రేషన్ డీలర్ ధనసరి వీరభద్రం తండ్రికి నివాళులు అర్పించిన నాయకులు, డీలర్లు



కారేపల్లి, నవంబర్ 1 (లోకల్ గైడ్ న్యూస్) : పేరుపల్లి పంచాయతీ రేషన్ డీలర్ ధనసరి వీరభద్రం, ధనసరి రామ్మూర్తి తండ్రి ధనసరి లక్ష్మయ్య దశదినకర్మలు ఆదివారం మల్లన్నగూడెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, రేషన్ డీలర్లు హాజరై లక్ష్మయ్యకు నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి బద్రు నాయక్, రావుజీ తండా సర్పంచ్ బాలు నాయక్, రేషన్ డీలర్లు దల్‌సింగ్, హలావత్ రమేష్, వంకుడోత్ చంటి, కె. సత్యనారాయణ, వీసం కృష్ణ, వై. వెంకన్న, ఈసం మంగతాయారు, దారావత్ రాందాస్, మీ సేవ సక్రు తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణ పథకం ఆధ్వర్యంలో భోజనం.

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కన్నాలబస్తి1వ వార్డు నివాసి నరాల రాజు శనివారం మృతి చెందారు.ఆయన కుటుంబ సభ్యులు బంధువులకు అన్నపూర్ణ పథకం ద్వారా తిలక్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి అన్నపూర్ణ పథకం చైర్మన్ మోటూరి కుమారస్వామి,వైస్ చైర్మన్ రంగ రామన్న నేతృత్వంలో ఆదివారం భోజన వసతులు ఏర్పాటు చేసినట్లు సభ్యులు తెలిపారు.కుటుంబ సభ్యుని కోల్పోయి ఉన్న వారికి అన్నపూర్ణ పథకం ద్వారా ఒక పూట భోజనం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉన్నదని దాతలకు పలువురు ధన్యవాదాలు తెలియజేశారు .

చూపు అనేది ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యంకోమటిరెడ్డి లక్ష్మీ.

మీ బాధ్యత నాదే ధైర్యంగా వెళ్లి కండ్లు చూయించుకుని రండి.

కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.

మునుగోడులో ముసలోళ్ల సూపు బాగుకోసం నిర్విరామంగా ఉచిత కంటి వైద్య శిబిరాల నిర్వహణ.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : మునుగోడులో 18వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దంపతులు తన మాత్రుమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద మునుగోడు నియోజకవర్గంలో ఏ ఒక్కరు కూడా కంటి సమస్యలతో బాదపడొద్దనే సదుద్దేశంతో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలకు నియోజకవర్గ వ్యాప్తంగా మంచి స్పందన వస్తోంది..ఇప్పటి వరకు 17 ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 13430 మందికి కంటి పరీక్షలు చేయించి 2859 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి చేసి, 6075 మందికి కండ్ల జోళ్లు పంపిణీ చేశారు.ఆదివారం 18 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మునుగోడు కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో నిర్వహించారు .ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్నిగౌరవ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆయన సతీమణి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ సర్స్ కోమటిరెడ్డి లక్ష్మీ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు...అనంతరం తన మాత్రుమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానిక పూలమాలలు వేసి నివాళులర్పించారు.మొత్తం 4 కౌంటర్లలో కండ్లను పరీక్షించుకుంటున్న వృద్దులను , మహిళలను కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దంపతులు ఆత్మీయంగా పలకరిస్తూ వైద్య శిబిరం జరుగుతున్నతీరును పరిశీలించారు.ఆపరేషన్లకు ఎంపికైన వృద్దులను వృద్ద మహిళలను ఆత్మీయంగా పలకరిస్తూ నేనున్నానని భరోసా ఇచ్చారు.కంటి చూపు అనేది ప్రతిఒక్కరికి చాలా ముఖ్యమని నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాదపడకుండా వారికి మెరుగైన కంటి వైద్యం అందించడమే తమ ఫౌండేషన్ లక్షమని అన్నారు కోమటిరెడ్డి లక్ష్మీ వైద్య శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన సదుపాయం కల్పించి ప్రతి ఒక్కరు తిన్నారా లేదా అని దగ్గరుండి చూసుకున్నారు. ఆదివారం జరిగిన 18 వవిడత కంటి వైద్య శిబిరంలో 623 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 228 మంది కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారు..వీరిలో 109 మందిని వెంటనే హైదరాబాద్ లోని శంకరా కంటి ఆసుపత్రికి పంపించారు..ఫీనిక్స్ ఫౌండేషన్ , శంకరా కంటి ఆసుపత్రి వారి సహకారంతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.local-guidenews.com,contact:8977761499\\\